www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
ప్రజల గొంతుక... దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 14 సంచిక : 346 మంగళవారం, ఆగస్టు 26, 2025, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## మోదీ డిగ్రీ వివరాలు వెల్లడించనక్కర్లేదు

- సీఐసీ ఉత్తర్వుపై ఢిల్లీ హైకోర్టు తీర్పు


2లో

## దివ్యాంగులపై అనుచిత వ్యాఖ్యలు

- యూ ట్యూబర్‌పై సుప్రీం ఆగ్రహం


2లో

## బిఆర్ఎస్ అదృశ్యం ఖాయం

రాజకీయ ముఖచిత్రంలో ఇక మాయం

పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ వ్యాఖ్యలు



కరీంనగర్,ఆగస్ట్25:రాజకీయ ముఖచిత్రంలో బీఆర్ఎస్ అనే పార్టీ ఉండదని టీ- పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. కరీంనగర్ కార్యకర్తల మీటింగ్ లో మాట్లాడిన ఆయన.. పది మంది ఎమ్మెల్యే సంగతి తర్వాత ముందు మీ కుటుంబ ఆస్తుల పంచాయితీ తేల్చుకోవాలని కేటీఆర్ పై సెటైర్ వేశారు. లక్షా 20 వేల కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిందన్నారు. మిగతా2లో...

## ఉస్మానియాను స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్‌లా
# అభివృద్ధి చేద్దాం

తెలంగాణ, ఉస్మానియా రెండూ అవిభక్త కవలలు

తెలంగాణ పదానికి ప్రత్యామ్నాయం ఉస్మానియా

మహామహులంతా ఇక్కడి నుంచి ఉద్భవించిన వారే

ఓయూకు పూర్వ వైభం తీసుకొచ్చేలా ప్రతిపాదనలు

నిధులు ఇచ్చి అభివృద్ధి చేసేందుకు వెనకాడం

నిరసించే వారికి సమాధానం చెప్పేందుకు సిద్ధం

యూనివర్సిటీ అభివృద్ధి అధ్యయనానికి ఇంజనీర్స్ కమిటీ



హైదరాబాద్, ఆగస్టు 25: తెలంగాణ పదానికి ప్రత్యామ్నాయం ఉస్మానియా యూనివర్సిటీ అని, తెలంగాణ, ఉస్మానియా రెండూ అవిభక్త కవలల్లాంటివని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. చదువుతోపాటు పోరాటాన్ని నేర్పించే గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ అన్నారు.. రాజకీయ నాయకులు తమ ప్రయోజనాల కోసం చేతులెత్తేసినప్పుడు.. తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లింది కూడా ఉస్మానియా యూనివర్సిటీ అన్నారు. ఉస్మానియా వర్సిటీలో రూ. 90 కోట్లతో నిర్మించిన భవనాలను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. దుందుభి, భీమా వసతి భవనాలను ప్రారంభించిన అనంతరం.. డిజిటల్ లైబ్రరీ, రీడింగ్ రూమ్‌లకు శంకుస్థాపన చేశారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్, వేం నరేందర్‌రెడ్డి, కోదండ రామ్, ఓయూ వీసీ కుమార్ తదితరులు పాల్గొన్నారు. సోమ వారం ఉస్మానియా యూనివర్సిటీని సందర్శించిన సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. మిగతా2లో...

## జగదీప్ ధన్‌ఖడ్ హౌజ్
# అరెస్ట్ ఆరోపణలు

విపక్షాల తీరును తప్పు పట్టిన అమిత్ షా

ఆయన అనరోగ్య కారణాలతో రాజీనామా చేశారు

దీనిపై రాద్ధాంతం చేయడం తగదని షా హితవు



న్యూఢిల్లీ, ఆగస్టు 25: ఉప రాష్ట్రపతి పదవికి అనూహ్యంగా రాజీనామా చేసి న జగదీప్ ధన్‌ఖడ్ హోమ అరెస్ట్ అంటూ విప క్షాలు చేస్తున్న విమర్శలను కేంద్రహోంమంత్రి అమి త్ షా ఖండించారు. ఓవార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన దీనిపై స్పందించారు. అనారోగ్య కారణాలతో ధన్‌ఖడ్ తన పదవికి రాజీనామా చేశారు. అయితే, ధన్‌ఖడ్ రాజీనామాపై ప్రతిపక్షాలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. మరోవైపు రాజీనామా తర్వాత నుంచి ఆయన ఎక్కడా కనిపించడం లేదు. ఆయన్ని కలిసేందుకు పలువురు రాజ్యసభ సభ్యు లు ప్రయత్నించినా ఎలాంటి మిగతా2లో...



## అనుమతి లేని కేబుళ్లను
# తొలగించవచ్చు

మరోమారు స్పష్టం చేసిన హైకోర్టు

హైదరాబాద్,ఆగస్ట్25: అనుమతి లేకుండా విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుళ్లు తొలగించవచ్చని హైకోర్టు మరోసారి స్పష్టం చేసింది. కేబుల్ వైర్ల తొలగింపుపై ఎయిర్టెల్ సంస్థ దాఖలు చేసిన పిటిషన్ హైకోర్టులో సోమవారం విచారణ జరిగింది. రామంతాపూర్ ఘటన తరువాత విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుళ్ల వల్లనే ప్రమదం చోటు- చేసుకున్నట్లు- పోలీసులు ప్రాథమికంగా మిగతా2లో...

## రాముడిని ఎగతాళి చేసిన
# చరిత్ర కాంగ్రెస్‌ది

కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శలు



కరీంనగర్,ఆగస్ట్25: కాంగ్రెస్ పార్టీ ఎప్పటినుంచో శ్రీరాముడి పేరును ఎగతాళి చేస్తూ వస్తోందని, రాముడి పట్ల వారికి గౌరవం లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర విమర్శలు చేశారు. సోమవారం బండి సంజయ్ మాట్లాడుతూ - రామ సేతు కేసులో సుప్రీం కోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిన పార్టీ కాంగ్రెస్‌నే. దశాబ్దాల పాటు- రామ మందిర తలుపులు మూసి వేసింది కూడా కాంగ్రెస్‌నే అన్నారు. రాహుల్ గాంధీ ఒకప్పుడు 'రామ్ మందిర ఉద్యమం ఓడిపోయింది' అని వ్యాఖ్యానించలేదా? హిందువులను 'హింసాత్మకులు' అని అన్నది కాంగ్రెస్‌నే అని గుర్తుచేశారు. రామ్ మందిర ప్రాణ ప్రతిష్ఠకి కూడా హాజరుకావడానికి నిరాకరించింది అదే పార్టీ అని ఆరోపించారు.ఇక ఇప్పుడు రాముని పేరు ప్రస్తావిస్తున్న బీజేపీని కాంగ్రెస్ ఎగతాళి చేస్తోందని, ఇది వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనమని బండి సంజయ్ పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు రాముని అవమానించడం అలవాటే. కానీ బీజేపీకి రాముడు అంటే ప్రాణం, మిగతా2లో...

## యూరియా సరఫరాలో
# కేంద్రం విఫలం

కేంద్ర అసమర్థత కారణంగానే ఇబ్బందులు

రైతులకు బహిరంగ లేఖరాసిన మంత్రి తుమ్మల

హైదరాబాద్,ఆగస్ట్25 :తెలంగాణ రైతాంగానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బహిరంగ లేఖ రాశారు. కేంద్ర ప్రభుత్వ అసమర్థత కారణంగానే రాష్ట్రంలో యురియా కొరత ఏర్పడిందంటూ లేఖలో తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్రానికి రావాల్సిన యూరియా సరఫరాలో కేంద్రం ఘోరంగా విఫలమైందని లేఖలో ఆరోపించారాయన. కేంద్ర ప్రభుత్వ అసమర్థతతో దిగుమతి యూరియా రాలేదు. రాష్ట్రానికి రావాల్సిన యూరియా సరఫరాలో ఘోర వైఫల్యం చెందింది. రైతులకు ఇప్పటివరకు 7.32 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేశాం. ఆగస్టు వరకు రాష్ట్రానికి 3.94 లక్షల మెట్రిక్ టన్నుల దిగుమతి యూరియా మిగతా2లో...



## మోసం చేయండలో
# ఇద్దరూ ఇద్దదే...

ఉద్యోగాల పేరుతో టోపీ పెట్టిన మోడీ,రేవంత్

హామీలు నెరవేర్చకుండా మభ్యపెడుతున్న సిఎం

తెలంగాణ భవన్‌లో కెటిఆర్ విమర్శలు



హైదరాబాద్,ఆగస్ట్25: దేశంలో ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ప్రధాని మోదీ, తెలంగాణలో రెండు లక్షల ఉద్యోగాలని సీఎం రేవంత్‌రెడ్డి నిరుద్యోగులను మోసం చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ధ్వజమెత్తారు. పేదల ఖాతాల్లో రూ.15లక్షలు వేస్తామని మోదీ.. రైతు భరోసా కింద రూ.15 వేలు ఇస్తామని రేవంత్ చెప్పి మాట తప్పారని విమర్శించారు. ఇద్దరూ కలిసి ఒక్క హామీని కూడా ఎందుకు అమలు చేయలేదని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు. తెలంగాణ భవన్‌లో ఆర్మూర్ నేలను ఉద్దేశించి కెటిఆర్ మాట్లాడారు.బడే భాయ్, చోటే భాయ్ ఇద్దరూ కలిసి పనిచేస్తున్నారని , ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ , సీఎం రేవంత్‌రెడ్డి కలిసి ఏఐసీసీ అగ్రనేత మిగతా2లో...

# మోదీ డిగ్రీ వివరాలు వెల్లడించనక్కర్లేదు

**● సీఐసీ ఉత్తర్వుపై ఢిల్లీ హైకోర్టు తీర్పు**

**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** ప్రధాని నరేంద్ర మోదీ డిగ్రీకి సంబంధించిన వివరాలు బయటపెట్టాలని ఆదేశిస్తూ కేంద్ర సమాచార కమిషనర్ (సీఐసీ) గతంలో ఇచ్చిన ఆదేశాలను ఢిల్లీ హైకోర్టు సోమవారం పక్కనపెట్టింది. ప్రధాని మోదీ గ్రాడ్యుయేషన్ డిగ్రీ వివరాలను ఢిల్లీ యూనివర్సిటీ వెల్లడించాల్సిన అవసరం లేదని కోర్టు స్పష్టం చేసింది. తాను డిగ్రీ పాసైనట్లు ప్రధాని మోదీ ప్రకటించిన దరిమిలా 1978లో డిగ్రీ పాసైన విద్యార్థులందరి రికార్డులను తనిఖీ చేయడానికి అనుమతినిస్తూ 2016లో సీఐసీ ఉత్తర్వు జారీ చేసింది. ఈ ఉత్తర్వులను ఢిల్లీ యూనివర్సిటీ సవాలు చేస్తూ పిటిషన్ దాఖలు చేయగా 2017 జనవరిలో కేసు విచారణ మొదటిరోజునే ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వులపై స్టే ఇచ్చింది. తెలుసుకోవాలనే హక్కు కన్నా గోప్యతా హక్కు బలమైనదని ఢిల్లీ యూనివర్సిటీ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించారు.

# దివ్యాంగులపై అనుచిత వ్యాఖ్యలు

**● యూ ట్యూబర్‌పై సుప్రీం ఆగ్రహం**

**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** మానసిక, శారీరక దివ్యాంగులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన యూట్యూబర్ సమే రైనాతో పాటు– ఇతర యూట్యూబర్లకు సుప్రీంకోర్టు గటట్ఇ హెచ్చరిక చేసింది. దివ్యాంగుల మనోభావాలను కించపరిచిన ఘటనలో క్షమాపణలు చెప్పాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. వాణిజ్యపరమైన భావస్వేచ్ఛా ప్రకటనలతో ఓ కమ్యూనిటీ– మనోభావాలను దెబ్బతీయడం సరికాదు అని కోర్టు చెప్పింది. సోషల్ మీడియా ఛానళ్లలో దివ్యాంగులకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని సమే రైనాతో పాటు– ఇతర యూట్యూబర్లకు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. జస్టిస్ సూర్యకాంత్, జోయ్‌మాల్యా బాగ్చిలతో కూడిన ధర్మాసనం ఈ తీర్పు ఇచ్చింది. దివ్యాంగులు ఎదుర్కొంటు–న్న సమస్యల గురించి ప్రజల్లో అవగాహన కల్పించే రీతిలో కార్యక్రమాలు నిర్వహించాలని కోర్టు తన ఆదేశాల్లో పేర్కొన్నది. సమే రైనాతో పాటు– విపున్ గోయల్, బల్‌రాజ్ పరంజీత్ సింగ్ ఘాయ్, సొనాలీ థక్కర్, నిశాంత్ జగదీశ్ తన్వర్‌కు కూడా కోర్టు తన ఆదేశాల్లో స్పష్టం చేసింది. ఇండియాస్ గాట్ లాటెంట్ యూట్యూబ్ షోలో.. స్పైనల్ మస్క్యులార్ అట్రోఫీ దివ్యాంగుల గురించి అనుచిత రీతిలో రైనా జోక్ చేశాడు. ఆ వ్యాఖ్యలను ఖండిస్తూ క్యూర్ ఎస్ఎంఏ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా కోర్టులో పిటీ–షన్ వేసింది. ఇవాళ దివ్యాంగుల గురించి, రేపు మరొకరి గురించి మాట్లాడుతారని, దీని వల్ల సమాజం ఎక్కడికి వెళ్తుందని, ఇది ఎలా ముగుస్తుందని జస్టిస్ కాంత్ ప్రశ్నించారు.

# అనుమతి లేని కేబుళ్లను తొలగించవచ్చు

(మొదటి పేజీ తరువాయి)

నిర్ధారించారు. ఈ క్రమంలోజిహెచ్ఎంసి వ్యాప్తంగా విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుళ్లను సిబ్బంది తొలగిస్తున్నారు. దీంతో హైకోర్టులో ఎయిర్‌టెల్ సంస్థ పిటిషన్ దాఖలు చేసింది. అనుమతి తీసుకున్న కేబుళ్లను సైతం తొలగిస్తున్నారని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు వివరించారు. దీంతో ఏయే స్తంభాలకు అనుమతి తీసుకున్నారో చూపించాలని టిజిఎస్పిడిసిఎల్ తరపు న్యాయవాది కోరారు.

# మోసం చేయండలో ఇద్దరూ ఇద్దదే...

(మొదటి పేజీ తరువాయి)

రాహుల్‌గాంధీని ఆటలో అరటిపండుగా మార్చారని ఎద్దేవా చేశారు. పెద్ద మోదీ, చిన్న మోదీ ఒకే రకంగా ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఇద్దరూ కలిసి రాహుల్‌కు పెద్ద షాక్ ఇవ్వటం ఖాయమని జోస్యం చెప్పారు. ఉస్మానియాలో రేవంత్ రెడ్డి, కేసీఆర్ ప్రభుత్వం పునాది వేసిన భవనాలను ప్రారంభించారు. రేవంత్ రెడ్డి వికృత మాటలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు. గత ముఖ్యమంత్రులతో పోల్చి చూస్తూ ప్రజలు రేవంత్ రెడ్డిని బండ బూతులు తిడుతున్నారు. రేవంత్ రెడ్డి జేబులో కత్తెర పెట్టుకొని తిరుగుతున్నారు. మా ప్రభుత్వం నిర్మించిన భవనాలకు రిబ్బన్ కట్ చేయడానికి తాపత్రయ పడుతున్నారు. తెలంగాణ రాష్ట్రానికి ద్రోహం చేసిన పార్టీలు కాంగ్రెస్, బీజేపీ. రెండూ దొందూ దొందే. పెట్టు–బడులు, పరిశ్రమలు, విభజన హామీలు – అన్నింటిలోనూ బీజేపీ తెలంగాణకు మోసం చేసింది' అని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత, ఎన్నికల హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తోంది. 20 నెలల కాంగ్రెస్ పాలన నచ్చకుంటే, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేయాలి. కాళేశ్వరం ప్రాజెక్టుకు అవసరమైన మరమ్మతులు ఈ ప్రభుత్వం చేయించడం లేదు. మోదీ, చంద్రబాబు ఆదేశాల మేరకు గోదావరి నీళ్లను దిగువకు పంపించేందుకు రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారు. గోదావరి నీళ్లు బకనకచెర్ల ప్రాజెక్టుకు, అక్కడి నుంచి తమిళనాడుకు వెళ్లాలని బీజేపీ ప్రభుత్వం రేవంత్‌కు ఆదేశాలిచ్చింది. అందుకే రేవంత్ కాళేశ్వరం ప్రాజెక్టుపై పగ పట్టారు. మోదీకి, రేవంత్‌కి అనేక పోలికలు ఉన్నాయి. కాంగ్రెస్ పాలన వల్లే తెలంగాణలో యూరియా సంక్షోభం వచ్చింది. ఒకవైపు యూరియా సంక్షోభం ఉంటే, రేవంత్ రెడ్డి సినిమా వాళ్లతో మీటింగ్ పెట్టు–కున్నారు. రేవంత్‌పై మాట పడకుండా బీజేపీ కాపాడుతోందని మాజీ మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

# యూరియా సరఫరాలో కేంద్రం విఫలం

(మొదటి పేజీ తరువాయి)

కేటాయించారు. అందులో కేవలం 2.10 లక్షల మెట్రిక్ టన్నులే సరఫరా చేయడం జరిగింది. ఎఈర లో 78 రోజులు ఉత్పత్తి నిలిచిపోవడంతో యూరియా రాలేదు. రాష్ట్రానికి 1.69 లక్షల మెట్రిక్ టన్నుల కేటాయింపులో 1.07 లక్షలే సరఫరా చేశారు. మొత్తం 2.58 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా లోటు– ఏర్పడింది. కేంద్ర వైఫల్యాన్ని రాష్ట్రంపై నెట్టాలని చూస్తున్నారు. దేశవ్యాప్తంగా యూరియా కొరత ఉంది. కానీ, తెలంగాణలో మాత్రమే యూరియా కొరత ఉన్నట్లు– బీజేపీ నేతలు అబద్ధాలు చెబుతున్నారు.' అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన లేఖలో ఆరోపించారు. రైతుల ముసుగులో బీఆర్ఎస్ ప్రేరేపిత ఆందోళనలు చేస్తున్నారు. యూరియా క్యూలైన్లపై సోషల్ మీడియాలో అసత్య ప్రచారం జరుగుతోంది. నానో యూరియా వినియోగం పెంచితే రైతులకు మేలు జరుగుతుంది. కాంప్లెక్స్ ఎరువుల ధరలు తగ్గించాలని కేంద్రానికి డిమాండ్ చేస్తున్నాం. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతులకు భరోసా కల్పిస్తాం. పోరాడతాం.' అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన లేఖలో పేర్కొన్నారు.

# రాముడిని ఎగతాళి చేసిన చరిత్ర కాంగ్రెస్‌ది

(మొదటి పేజీ తరువాయి)

విశ్వాసం. రాముడు రాజకీయాల కోసం కాదు... ఈ దేశపు గుండె చప్పుడు అని ఆయన స్పష్టం చేశారు. రామ మందిర నిర్మాణం, ప్రాణ ప్రతిష్ఠ వంటి సందర్భాల్లో కాంగ్రెస్ వైఖరి ప్రజలు మర్చిపోలేరని, రాముని పట్ల ఉన్న ఆప్యాయతను బీజేపీ ఎప్పటికీ రాజకీయం చేయదని బండి సంజయ్ పునరుద్ఘాటించారు.

# ఉస్మానియాను స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్‌లా అభివృద్ధి చేద్దాం

(మొదటి పేజీ తరువాయి)

కొందరు వ్యక్తులు.. ఉస్మానియా యూనివర్సిటీని కాలగర్భంలో కలపాలని చూశారని మండిపడ్డారు. కానీ ఓయూకు పూర్వ వైభవం తీసుకురావాలని తాము నిర్ణయం తీసుకున్నామని వివరించారు. ఆ క్రమంలో 108 ఏళ్ల చరిత్ర కలిగిన వర్సిటీకి దళితుడిని వీసీ చేసి చూపించామన్నారు. దేశానికి యువ నాయకత్వం అవసరమని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమానికి పురిటి గడ్డ ఉస్మానియా వర్సిటీనేనని గుర్తు చేశారు. యూనివర్సిటీలు సమస్యలపై చర్చలకే కాదు..సైద్ధాంతిక అంశాలకు వేదిక సైతం కావాలని ఆయన ఆకాంక్షించారు. సామాజిక, సాంకేతిక అంశాలపై చర్చలు జరపాల్సి ఉందని అభిప్రాయ పడ్డారు. 1938 సాయుధ రైతాంగ పోరాటానికి ఊపిరిలూదిన గడ్డ ఇది.. దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన శివరాజ్ పాటిల్, పీవీ నర్సింహారావు ఈ యూనివర్సిటీ విద్యార్థులే.. ఉత్తమ పార్లమెంటేరియన్‌గా గుర్తింపు పొందిన జైపాల్ రెడ్డి ఈ యూనివర్సిటీ విద్యార్థినే.. తెలంగాణ నలుమూలలా ఏ సమస్య వచ్చినా మొదట చర్చ జరిగేది యూనివర్సిటీలోనే..అని అన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంతాచారిది ఉస్మానియా యూనివర్సిటీనే.. యాదయ్య, ఇషాన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి రాష్ట్ర సాధనలో సమిధలయ్యారు.. ఎంతో మంది మేధావులను అందించిన ఘనత ఉస్మానియా యూనివర్సిటీది.. గత పదేళ్ల పాలనలో ఉస్మానియా యూనివర్సిటీని నిర్వీర్యం చేసే కుట్ర జరిగింది.. ఉస్మానియా యూనివర్సిటీకి పూర్వ వైభవం తీసుకురావాలని మేం ఆలోచన చేశాం.. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని యూనివర్సిటీలకు వీసీలను నియమించాం.. చదువుకుని చైతన్యం ఉన్న వారిని వీసీలుగా నియమించాం.. తెలంగాణ సమాజాన్ని చైతన్యపరిచే మేధా సంపత్తిని ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఆశిస్తున్నాం.. అన్నారు. దేశానికి యువ నాయకత్వం అవసరం.. దేశంలో 60 శాతం జనాభా 35 ఏళ్ల లోపు వారే.. ఇది మన దేశ సంపద.. 21 ఏళ్ల వయసులో దేశానికి సేవలందిస్తున్నప్పుడు.. 21 ఏళ్ల యువకులు శాసన సభలో ఎందుకు అడుగుపెట్టకూడదు?.. తెలంగాణలో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే ఆవేదన కలుగుతోంది.. యువతను గంజాయి, డ్రగ్స్ వ్యసనాలు పట్టి పీడిస్తున్నాయి.. గంజాయి, డ్రగ్స్ యువతను నిర్వీర్యం చేస్తున్నాయి.. ఆ వ్యసనాల నుంచి యువతను బయటపడేలా చేయాలి.. చదువు, చైతన్యం ఉంటేనే సమాజంలో రాణిస్తారు.. నా దగ్గర పంచడానికి భూములు లేవు, ఖజానా లేదు మీకు నేను ఇవ్వగలిగింది విద్య ఒక్కటే.. అన్నారు. మీ తలరాతలు మార్చేది చదువొక్కటే.. చదువు ఒక్కటే మిమ్మల్ని ధనవంతుల్ని చేస్తుంది, గుణవంతులను చేస్తుంది.. పేదరికం మాకు కొత్త కాదు.. ఆ పేదరికాన్ని చూసి వచ్చినవాళ్ళం.. పేదరికాన్ని పారద్రోలడం మాకంటే ఎక్కువ ఎవరికీ తెలియదు.. యూనివర్సిటీ అభివృద్ధి అధ్యయనానికి ఇంజనీర్స్ కమిటీ వేయాలని అధికారులను ఆదేశిస్తున్నా.. ఉస్మానియా యూనివర్సిటీని స్టాన్ ఫర్డ్, ఆక్స్ ఫర్డ్ స్థాయిలో తీర్చిదిద్దుతాం.. ఉస్మానియా యూనివర్సిటీ చరిత్రకు నిలువెత్తు సాక్షిగా నిలవాలి.. ఉస్మానియా యూనివర్సిటీ– లేకపోతే తెలంగాణ రాష్ట్రమే లేదు.. యూనివర్సిటీ– అభివృద్ధికి ఏం కావాలో అడగండి.. అంచనాలు తయారు చేసి ఇవ్వండి..అని అన్నారు. మళ్లీ యూనివర్సిటీకి వస్తా.. ఆర్ట్స్ కాలేజీ వద్ద మీటింగ్ పెట్టి నిధులు మంజూరు చేస్తా..పోలీసులకు నేను ఆదేశిస్తున్నా.. ఆ రోజు యూనివర్సిటీ లో ఒక్క పోలీస్ కనిపించొద్దు.. నిరసన తెలిపే వారిని నిరసన తెలపనివ్వండి.. నేను రావొద్దని అడ్డుకునే వారికి సమాధానం చెప్పే చిత్తశుద్ధి నాకుంది.. కొంతమంది రాజకీయ నాయకులకు పదవులు పోయాయన్న ఆవేదన ఉంటుంది.. వాళ్ల కొడుకులను ఏదో చేద్దామనుకుంటే ఏదో అవుతున్నారని బాధ ఉంటది.. వారి ఉచ్చులో మీరు పడొద్దు.. సమస్య ఉంటే మాకు చెప్పండి.. మా మంత్రులు మీకు అందుబాటులో ఉంటారు.. కోదండరామ్ సార్ పై కుట్ర చేసి సుప్రీం కోర్టుకు వెళ్లి పదవి తొలగించారు.. ఇదేం పైశాచిక ఆనందం.. మళ్లీ కోదండరాం సార్ కు ఎమ్మెల్సీ ఇస్తాం..అని ప్రకటించారు. అపోహలకు లోను కాకం డి.. అబద్ధాల సంఘం చెప్పే మాటలు నమ్మొద్దు.. వాట్సాప్, సోషల్ మీడియాలో ప్రభుత్వంపై దుష్ప్ర్రచారం చేస్తున్నారు.. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ తో సెంట్రల్ యూనివర్సిటీలో సింహాలు, ఏనుగులు ఉన్నా యని ప్రచారం చేసి అడ్డుకున్నారు.. తెలంగాణలో సింహాలు, ఏనుగులు లేనేలేవు.. మానవ రూపంలో ఉన్న మృగాలు ఉన్నాయి.. వాళ్లు తెలంగాణ సమాజా నికి పట్టిన చెదలు లాంటివారు.. వాళ్లు తెలంగాణ సమాజం బాగు కోరుకోరు.. వాళ్లు మళ్లీ వస్తే ఉస్మాని యా యూనివర్సిటీని ఉండనివ్వరు.. మీ చదువుకు ఏం కావాలో అడగండి.. ఉస్మానియా యూనివర్సిటీని అభివృద్ధి చేసే బాధ్యత నాది అని సీఎం రేవంత్ తెలిపారు.

# జగదీప్ ధన్‌ఖడ్ హౌజ్ అరెస్ట్ ఆరోపణలు

(మొదటి పేజీ తరువాయి)

ఫలితం లేదు. ఆయన్ని సంప్రదించలేకపోతున్నారు. దీంతో 'జగదీప్ ధన్‌ఖడ్ ఎక్కడ..?' అంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ధన్‌ఖడ్ గృహనిర్బంధంలో (ఐ÷ఎష। ఆసస।ష)లో ఉన్నారంటూ ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ధన్‌ఖడ్ రాజీనామాపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా తాజాగా స్పందించారు. ఈ మేరకు 'హౌస్ అరెస్ట్' వార్తలను తీవ్రంగా ఖండించారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అమిత్ షా మాట్లాడుతూ.. ఆరోగ్య సమస్యల కారణంగా ధన్‌ఖడ్ రాజీనామా చేసినట్లు– చెప్పారు. 'రాజీనామాకు గల కారణాలను ధన్‌ఖడ్ సాబ్ లేఖలో స్పష్టంగా చెప్పారు. ఆరోగ్య కారణాల రీత్యా ఆయన రాజీనామా చేశారు. ఆయన రాజ్యాంగ బద్ధ పదవిలో ఉన్న వ్యక్తి.. పదవిలో ఉన్నప్పుడు రాజ్యాంగాన్ని అనుసరిస్తూ చక్కగా పని చేశారు. ఆయన రాజీనామా గురించి ఎక్కువగా ఊహించుకోవాల్సిన అవసరం లేదు. ఈ విషయాన్ని మరీ ఎక్కువగా లాగొద్దు. కేవలం ప్రతిపక్షాల ఆరోపణల ఆధారంగా దీనిపై ఓ అంచనాకు రావడం సరికాదని అమిత్ షా స్పష్టం చేశారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల వేళ ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ అనూహ్యంగా తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు జూలై 21న రాజీనామా లేఖను రాష్ట్రపతికి పంపారు. ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వడం, వైద్యుల సలహాను పాటించడం కోసమే తాను ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నానని ధన్‌ఖడ్ తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. రాజ్యాంగంలోని 67(ఏ) అధికరణ కింద ఇది తక్షణమే అమలులోకి వస్తుందని తెలిపారు. ఈ మేరకు ఉపరాష్ట్రపతి కార్యాలయం ఈ లేఖను విడుదల చేసింది. తన బాధ్యతలను నిర్వర్తించడంలో పూర్తి సహకారాన్ని అందచేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు, ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మరో రెండేండ్లు పదవీకాలం ఉండగానే ధన్‌ఖడ్ రాజీనామా చేయడం చర్చనీయాంశంగా మారింది. మరోవైపు ధన్‌ఖడ్ రాజీనామాతో తదుపరి వీపీగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను బీజేపీ ప్రభుత్వం బరిలోకి దింపిన విషయం తెలిసిందే. ఇక విపక్ష ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయ మూర్తి జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డి ఎంపిక చేశారు. వచ్చే నెల 9వ తేదీన ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనుంది. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ ఉంది. రాధాకృష్ణన్ విజయం లాంఛనప్రాయమేనని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. సంఖ్యా బలం దృష్ట్యా చూస్తే ఆయన ఎన్నిక ఏకపక్షంగా జరిగే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి.

# బిఆర్ఎస్ అదృశ్యం ఖాయం

(మొదటి పేజీ తరువాయి)

జస్టిస్ ఘోష్ కమిషన్ వాళ్లను దోషులుగా తేలిస్తే సుప్రీం కోర్టును ఆశ్రయించారు కానీ ప్రజా క్షేత్రంలో బీఆర్ఎస్ కు శిక్ష తప్పదని హెచ్చరించారు. గత పదేళ్లలో తెలంగాణలో శాంపిల్ సర్కార్ నడిపించారని ఫైర్ అయ్యారు. సమావేశంలో మాట్లాడిన మహేశ్ కుమార్ గౌడ్.. జనహిత పాదయాత్ర వల్ల బీజేపీ, భారాస కు కడుపు నొప్పి వస్తుంది. కార్యకర్త త్యాగ ఫలితంగానే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ప్రజల్లో జరుగుతున్న వాస్తవాలను తెలుసుకునేందుకే జనహిత పాదయాత్ర చేపట్టాం. ఎప్పటి నుంచో పార్టీలో ఉన్న కార్యకర్తలను వదిలిపెట్టుకోబోమన్నారు. పేదవారి జీవిత కాల స్వప్నమైన ఇందిరమ్మ ఇండ్లను అందిస్తున్నాం. పథకాలు రాని 10 శాతం వారే ఇబ్బంది పెడుతున్నారు .దీనిపై కార్యకర్తలు దృష్టి పెట్టాలి. బండి సంజయ్ వ్యాఖ్యల వల్లే బీసీ బిల్లు పెండింగ్ లో ఉంది. దేవుడి పేరు చెప్పకుండా బండి సంజయ్ మళ్ళీ గెలుస్తారా అని ప్రశ్నించారు. .అంబానీ, అదానీలకు కేంద్ర ప్రభుత్వం దోచి పెడుతుంది. క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినా పెట్రోల్, డీజిల్ ధరలు ఎందుకు తగ్గలేదు. 12 ఏళ్లలో రాష్ట్రానికి బీజేపీ ఏం చేసింది.? రాష్ట్రంలో జరిగిందంతా కాంగ్రెస్ హయంలోనే జరిగింది. 42 బీసీ రిజర్వేషన్స్ లో ముస్లింలకు 5.8 శాతం మాత్రమే వర్తిస్తుంది. ఇప్పటికే 4 శాతం ఉంది. అయినా బీజేపీ 10 శాతం అని తప్పుడు ప్రచారం చేస్తోంది. బీజేపీ ఎంపీల వల్ల బీసీ ప్రజలకు అన్యాయం జరుగుతుందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు .కరీంనగర్ బిజెపి ఎంపిలు దొంగ ఓట్లతో గెలిచారని టిపిసిసి ఛీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. దొంగ ఓట్లతో గెలిచినట్టు– తమ దగ్గర ఆధారాలున్నాయని అన్నారు. మహేష్ మీడియాతో మాట్లాడుతూ..బిజెపి కేంద్రమంత్రి బండి సంజయ్ కి మెజారిటీ– ఎలా వస్తుంది? అని ఒకే డబుల్ బెడ్ రూమ్ ఇంట్లో 69 ఓట్లు– ఎలా ఉంటాయని ప్రశ్నించారు. బండి సంజయ్ అసలు బిసినే కాదని ఆయన దేశ్ ముఖ్ అని తెలియజేశారు. తెలంగాణలో ఓట్ల చోరిపై ఇసిని కలుస్తామని అన్నారు. ఎన్నికల సంఘం ఇలా ఉండటం మన దౌర్భాగ్యం అని ఆవేదనను వ్యక్తం చేశారు. నిజామాబాద్ ఎంపి అర్వింద్ గెలుపుపై కూడా అనుమానం ఉందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కొత్తగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వాళ్లు 10 నెలలు ఖచ్చితంగా పార్టీ కోసం పనిచేయాలని తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్ ఛార్జ్ మీనాక్షి నటరాజన్ అన్నారు. కొత్తగా పార్టీలోకి వచ్చే వారికి అవకాశాలు ఉంటాయి కానీ పాత వారికి ముందు అవకాశం వస్తుందన్నారు. కరీంనగర్ లో కార్యకర్తల మీటింగ్లో మాట్లాడిన మీనాక్షి నటరాజన్.. ఓట్ చోరీ నీ ఆపాలంటే ఓటర్ లిస్ట్ పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్నికల సంఘం బీజేపీకి ఫ్రంటల్ ఆర్గనైజేషన్ గా పని చేస్తోందని ఆరోపించారు మీనాక్షి నటరాజన్. కార్యకర్తల మనోభావాలు తెలుసుకునేందుకే అందరితో మాట్లాడామని చెప్పారు.

# దర్యాప్తునకు సహకరించండి

**● ప్రభాకర్ రావుకు సుప్రీం ఆదేశం**

**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ఐపీఎస్ అధికారి ప్రభాకర్ రావు బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో మరోసారి విచారణ జరిగింది. వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. దర్యాప్తునకు సహకరించాలని ప్రభాకర్‌రావును ఆదేశించింది. ప్రభాకర్ రావు దర్యాప్తునకు ఏమాత్రం సహకరించడం లేదని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. కేసు దర్యాప్తునకు సంబంధించిన స్టేటస్ రిపోర్ట్ దాఖలు చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా, సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. ఎలక్ట్రానిక్ పరికరాలు, సాక్ష్యాధారాలు టాంపరింగ్ చేశారని సిద్ధార్థ లూథ్రా అన్నారు. డేటా రికవరీ చేయడానికి కూడా సహకరించడం లేదని చెప్పారు. తాను స్వయంగా వచ్చి కేసు వివరాలు అన్నీ చెప్తానని ఆయన కోర్టుకు విజ్ఞప్తి చేశారు. అప్పటివరకు పాస్ ఓవర్ ఇవ్వాలని కోరారు. ప్రభాకర్ రావు ఇచ్చిన ఎలక్ట్రానిక్ పరికరాలు అన్ని ఫార్మాట్ చేసి ఇచ్చారని సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ల్యాప్‌ట్యాప్ కూడా అదే స్థితిలో ఉందని, దానిలో కూడా ఎలాంటి డేటా లేకుండా చేశారని తుషార్ మెహతా అన్నారు. ప్రభాకర్‌రావు దర్యాప్తునకు సహకరించడం లేదని తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది.





# ఏసిబి వలలో వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్



**హైదరాబాద్, ఆగస్టు 25, (పీపుల్స్ న్యూస్ ) :**
కొత్తగూడెం వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నర్సింహారావు ఓ ఫర్టిలైజర్ షాప్ యజమాని నుండి రూ 25 వేలు తీసుకుంటూ ఏసీబీ కి పట్టుబడ్డాడు. యూరియా అమ్మకాల కోసం షో కాజ్ నోటీసు ఇచ్చి దాన్ని ఉపసంహరిం చుకునేందుకు రూ 25 వేలు తన కార్యాలయం విద్యానగర్ లో తీసుకుంటు ఉండగా ఏసీబీ డి ఎస్పీ వై. రమేష్ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఎఓ దగ్గర నుండి లంచంగా తీసుకున్న రూ. 25,000 లంచం మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నారు. అందువల్ల, ఎఒ తన విధులను సక్రమంగా , నిజాయితీ లేకుండా నిర్వర్తించి, అనవసరమైన ప్రయోజనాన్ని పొందాడు ఎఓ ని అరెస్టు చేసి, వరంగల్‌లోని ఎస్పీఈ౹ ఎసీబీ కేసుల ప్రత్యేక న్యాయమూర్తి ముందు హాజరు పరుస్తున్నాము. కేసు దర్యాప్తులో ఉంది. భద్రతా కారణాల దృష్ట్యా ఫిర్యాదుదారుడి వివరాలను గోప్యంగా ఉంచాము. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం అడిగిన సందర్భంలో, చట్ట ప్రకారం చర్య తీసుకోవడానికి ప్రజలు ఎసీబీ యొక్క టోల్ ఫ్రీ నంబర్1064ను సంప్రదించాలని అభ్యర్థించారు.ఎసీబీ తెలంగాణను సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు వాట్సాప్ (9440446106), ఫేస్బుక్ (Telangana ACB) ద్వారా కూడా సంప్రదించవచ్చు. X/గతంలో ట్విట్టర్ (@Telangana ACB). బాధితుడు/ ఫిర్యాదుదారుడి పేరు , వివరాలు గోప్యంగా ఉంచబడతాయి.

## కవిత నాయకత్వంలో జాగృతి బలోపేతానికి కృషి చేయాలి

**మరిపెడ :**కల్వకుంట్ల కవిత నాయకత్వంలో తెలంగాణ జాగృతి సంస్థ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలంగాణ జాగృతి యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు అధ్యక్షుడు కంచర్ల శివారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు,ఆల్వల జితేందర్, రవి రాథోడ్ మహబుబాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా మహబాద్ జిల్లా జాగృతి యువజన అధ్యక్షుడు గందసిరి వేణు ఆధ్వర్యంలో మహబుబాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాలకు ఇచ్చిన హామీలు అమలు చేసేంతవరకు ప్రజల తరుపున పోరాటం చేయాలని పిలుపునిచ్చారు రాబోయే రోజుల్లో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో జిల్లా కమిటీలు ఏర్పాటు చేసి కార్యక్రమాలు ప్రజాల పక్షాన నిరంతరం పోరాటం ఉంటుందని తెలిపారు తోలిసారి. మహబూబాద్ విచ్చేసిన సందర్భంగా శాలువాలతో చిరు సన్మానం చేయాడం జరిగింది ఈ కార్యక్రమంలో , గిరగని శ్యామ్, సత్యనారాయణ, వెంకట్, వీరెందర్, వేణు ,గణేష్, హర్షిత్ ,తదితరులు పాల్గొన్నారుం

## గణపతిగా తమలపాకు

**పెద్దవంగర :**మండలం లోని ఉప్ప రగూడెం గ్రామానికి చెందిన బొమ్మెర సాత్విక వచ్చే వినా యక చవితిని పురస్కరించుకొని సంప్రదాయాన్ని కొత్త కోణంలో ఆవిష్కరిస్తూ, తమల పాకులను వినియోగించి వినాయకుడి ప్రతిమను సృజనాత్మకంగా రూపొం దించింది. ఈ అద్భుత ప్రతిభ చూపరు లను సైతం ఆకట్టుకుంది. సాత్వికను పలువురు అభినందించారు.

## కోరుట్లలో నూతనంగా ఫ్రెండ్లి ప్రెస్ క్లబ్ ఏర్పాటు

**జగిత్యాల జిల్లా:** కోరుట్లలో వున్న మన ప్రెస్ క్లబ్, మా ప్రెస్ క్లబ్ లు రెండు ఎకమై నూతన సభ్యులతో కలిసి నూతనంగా ఫ్రెండ్లి ప్రెస్ క్లబ్ కోరుట్ల గా ఏర్పాటు చేయ డం జరిగింది.సోమవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో నూతన కమిటీ గౌరవ అధ్యక్షుడిగా చిలువేరి లక్ష్మీ రాజం, అధ్యక్షుడిగా ఉరమండ్ల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శిగా పెడిమల్ల రాజు,కోశాధికారిగా తీగల శోభన్ రావు ఉపాధ్యక్షులుగా ఎం డి ముఖిమ్, వనతడుపుల నాగరాజు , సహయ కార్యదర్శులుగా షేక్ రహీం, సైదు గంగాధర్, ప్రచార కార్యదర్శి కత్తిరాజ్ శంకర్ లను ఎన్నిక చేయడం జరిగింది. ప్రజాప్రయో జనలతో పాటు పాత్రికేయుల సమస్యలు పరిష్కారానికై ఈ రెండు సంఘాలను ఎకం చేసినట్లు అ అంశాలే ప్రధాన లక్ష్యంగా ఈ నూతన కమిటీ పని చేయాలని సీనియర్ పాత్రికేయులు రాదారపు నర్సయ్య, అలీ నవాబ్, పేట భాస్కర్, అల్లే రాములు అశాభావం వ్యక్తం చేశారు.

## నిద్రిస్తుండగా తల పై కాలు పెట్టి గొడ్డలితో మెడను నరికి అతి కిరాతకంగా భార్యను చంపిన భర్త

**మిడ్జిల్ :** మిడ్జిల్ మండల పరిధిలో సోమవారం అతి కిరాతకంగా భార్యను చంపిన భర్త బైరంపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే బాధితుల ప్రకారం గ్రామానికి చెందిన బండారి బాలమణి (45) భర్త బచ్చయ్య సోమవారం మధ్యాహ్నం సమయంలో భార్య బాలమని నిద్రిస్తుండగా గొడ్డలితో తల పై కాలు పెట్టి మెడను నరికి చంపినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గత కొంతకాలంగా తాగుడుకు బానిసైన బచ్చయను మద్యం మాన్పించేందుకు కుటుంబ సభ్యులు నాటువైద్యం చేయించారు. భార్య, భర్తలు ఇద్దరూ గొడవ పడినట్లు సమాచారం బాలమని సోమవారం మధ్యాహ్నం సమయంలో నిద్రిస్తుండగా ఒకసారిగా గొడ్డలితో కొట్టి చంపినట్లు పేర్కొన్నారు. ఈ దారుణమైన ఘటన సంబంధించిన సమాచారాన్ని గ్రామస్తులు వెంటనే పోలీసులకు అందించారు.

## పోడు వ్యవసాయం చేసుకుంటున్న కోత్తి కోయ గిరిజనులకు పోడు పట్టాల ఇవ్వలి

**యం సి పి ఐ పార్టి**
**కోత్తి కోయ గిరిజనుల పై ఆటవి శాఖ అదికారుల దాడులను నివారించాలి**
**ప్రభుత్వం గిరిజనులకు పోడు పట్టాలు ఇస్తామని చేప్పిన హామిని నేరవేర్చాలి**
**పోడు వ్యవసాయం చేకున్న 40 కుంటుంబాలకు పట్టాలిచ్చి ప్రభుత్వం ఆదుకోవాలి**




**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 25(పీపుల్స్ న్యూస్):**ములుగు జిల్లా కేంద్రంలో యం.సి.పి.ఐ పార్టీ ఆధ్వర్యంలో గుత్తి కోయ గిరిజనులకు పోడు భూమి పట్టాలు ఇవ్వాలంటూ జిల్లా కలెక్టర్ కార్యలయం ముందు ఆందోళన చేపట్టారు. సోమవారం రోజున మంగపేట మండలం బాలన్న గూడెం గ్రామపంచాయతీ పరిధి లోని ఓంకార్ నగర్ లో నివాసముంటున్న గుత్తి కోయ గుంపు కుటుంబాలతో యం.సి.పి.ఐ పార్టీ కేంద్ర కమిటీ నాయకులు సింగతి సాంబయ్య ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యం.సి.పి.ఐ పార్టీ కేంద్ర కమిటీ నాయకులు సాంబయ్య మాట్లాడుతూ బాలన్న గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని 40 మంది గుత్తి కోయ తెగకు చెందిన గిరిజన కుటుంబాలు పది సంవత్సరాలకు పైబడి నివాసం ఏర్పాటు చేసుకుని జీవిస్తున్నారు అని అన్నారు. వారి జీవనోపాధి కోసం 40 కుటుంబాల గిరిజనులు 20 ఎకరాలలో పోడు చేసుకుని వ్యవసాయం చేస్తున్న క్రమంలో ఆటవిశాఖ అధికారులు దాడులు చేయడం హేయమైన చర్య అని అన్నారు. పదేళ్లుగా నివాసం ఏర్పాటు చేసుకున్న గిరిజనుల పై నానా రకాలుగా ఆటవిశాఖ అధికారులు ఇబ్బందులకు గురి చేస్తూ, జీవనోపాధి కోసం వ్యవసాయం చేసుకుంటున్న పోడు వ్యవసాయ పంటలపై దాడులు చేయడం సరైంది కాదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పోడు వ్యవసాయం చేసుకున్న గిరిజనులకు పట్టా పాస్ పుస్తకాలు ఇస్తామని హామీలను గాలికి వదిలేసారని గుర్తు చేశారు. బాలన్నగూడెం సమీపంలోని ఓంకార్ నగర్ కాలనీలో నివాసం ఉంటున్న గుత్తి కోయ గిరిజనులకు జిల్లా కలెక్టర్ స్పందించి అటవీ శాఖ అధికారుల దాడులను నివారించాలని కోరారు. 40 కుటుంబాలు వ్యవసాయం కోసం పోడు చేసుకున్న 20 ఎకరాల భూమికి పోడు పట్టాలు ఇప్పించి గుత్తి కొయ గిరిజలను ఆదుకోవాలని కోరారు. బాలన్న గూడెం గ్రామ గిరిజనులకు న్యాయం జరిగే వరకూ యం.సి.పి.ఐ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కన్వీనర్ దాసరి ముత్తయ్య మరియు గుత్తి కోయ గిరిజనులు కోర్స లక్ష్మణ్ , వట్టం జగన్, తెల్లం లక్ష్మినర్సయ్య తదితరులు పాల్గొన్నారు

## నిరుపేదలను విస్మరించిన ప్రభుత్వం


**నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి**
**సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జయశంకర్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ డిమాండ్**
**యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు అక్కల బాబు యాదవ్**



**భూపాల పల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 25 (పీపుల్స్ న్యూస్):** జయశంకర్ జిల్లా మలహలరావు మండలం లోని కొయ్యూరు గ్రామంలోని ఆదివాసి గిరిజన కాలనీని ఈరోజు సందర్శించడం జరిగింది 60 కుటుంబాలు ఉన్న నిరుపేద ఆదివాసులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపిస్తున్నాం నిరుపేదలైన ఆదివాసులకు ఇంద్రమ్మ ఇల్లు ఇవ్వడంలో నిర్లక్ష్యం వాయిస్తున్నారని బడుగు బలహీన వర్గాలు అయినటువంటి కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని అర్హులైన నిరుపేదలకు అండగా నిలవాలని డిమాండ్ చేస్తా ఉన్నాం . ఆ కాలనీవాసులను మందలించగా మాకు ఇప్పటి వరకు ఒక ఇల్లు కూడా రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు జిల్లా ఉన్నత అధికారులు నిర్లక్ష్యం మూలంగానే ఈ కాలనీ వెనుకబడిపోతుందని తక్షణమే సర్వే నిర్వహించి నిరుపేదలకు ఇల్లు వచ్చే విధంగా చర్యలుచేపట్టాలని ఈ నియోజకవర్గంలో మంత్రిగా ఉన్నటువంటి శ్రీధర్ బాబు గారు తక్షణమే స్పందించి నిరుపేదలకు ఇల్లు వచ్చే విధంగా అధికారులకు ఆదేశించాలని లేనియెడల నిరుపేదలను సమీకరించి ఆందోళనలో పోరాటాలకు సిద్ధం చేస్తామని అన్నారు ఈ నియోజకవర్గంలో అనేక గ్రామాలలో ఎస్సీ ఎస్టీ దళితులకు బీసీలకు అన్యాయం జరుగుతుంది ఎవరికి కూడా ఇల్లు అచ్చిన దాకాలు కానరావడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇందిరమ్మ కమిటీలను రద్దు చేయాలని తక్షణమే సమగ్ర సర్వే నిర్వహించాలని కోరుతున్నాం ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ భూపాలపల్లి మండల కార్యదర్శి బుర్రి కుమారస్వామి ఆదివాసి నాయకులు గొట్టం ఎల్లన్న సేద మల్లేష్ గొట్టం సమ్మక్క అరవండి లక్ష్మి సమ్మయ్య నాయక్ పాల్గొన్నారు

## ప్రజల సమస్యలు పరిష్కరించాలి


**చందుపట్ల కీర్తి రెడ్డి,భూపాలపల్లి నియోజకవర్గ బీజేపీ ఇన్చార్జ్.**





**టేకుమట్ల ప్రతినిధి ఆగస్టు 25 (పీపుల్స్ న్యూస్):**టేకుమట్ల మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని పలు ప్రజా సమస్యలపై మండల కేంద్రంలో ర్యాలీగా వెళ్లి స్థానిక తహశీల్దార్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.అనంతరం బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి చందుపట్ల కీర్తిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు 420 హామీల పేరుతో ప్రజలకు మాయమాటలు చెప్పి గద్దె నెక్కిందని వాటన్నిటిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేసారు మండలంలో ఏ గ్రామం చూసినా సమస్యలే కనపడుతున్నా యన్నారు.రణమాఫీ జరగని రైతులందరికీ వెంటనే రుణమాఫీ చేయాలి.రైతులకు యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి.నూతన రేషన్ కార్డుల మంజూరులో జాప్యం జరుగుతుందని, జాప్యం వల్ల ప్రజలు ఇతర ప్రభుత్వ పథకాలు పొందడంలో ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని, వెంటనే అర్హులందరికీ నూతన రేషన్ కార్డులు జారీ చేయాలి.ప్రతి గ్రామంలో సైడ్ డ్రైనేజీల నిర్మాణం పారిశుధ్యం పై వెంటనే దృష్టి సారించాలి వర్షాకాలం లో వైరల్ జ్వరాలు సోకే అవకాశం ఉంది కాబట్టి మండలంలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లు తప్పకుండా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి.టేకుమట్ల, గర్మిళ్లపల్లి ఉన్నత పాఠశాలల్లో టాయిలెట్స్ వాడకానికి వీలుగా లేక పిల్లలు రోడ్ల పైకి వస్తున్నారని, వెంటనే ఆ పాఠశాలల్లో టాయిలెట్ల మరమ్మతులు చేసి పునరుద్ధరించాలిటేకుమట్ల మండల కేంద్రంలో పల్లె దవాఖాన నిధుల లేమితో ప్రారంభానికి నోచుకోవట్లేదని, వెంటనే నిధులు విడుదల చేసి పల్లె దవాఖాన ను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకరావాలి.కలికొటపల్లి డబల్ బెడ్రూం ఇండ్లలో నివసిస్తున్న కుటుంబాలు సమస్యలతో సహవాసం చేస్తున్నారు, మంచి నీరు, టాయిలెట్లు, సీసీ రోడ్డు డ్రైనేజీ లాంటి కనీస వసతులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే వారి సమస్యలు పరిష్కరించాలి.మండల కేంద్రం నుండి అంకుషాపూర్, సుబ్బక్కపల్లి, నవాబు పేట, మొగుళ్లపల్లి మీదుగా పరకాలకి బస్సు సర్వీసు పునరుద్ధరించాలి.మండలంలో చాలా రోడ్లు దెబ్బతిన్నాయని, వాటి మరమ్మతు లేదా పునర్నిర్మాణం చేపట్టాలి.మండల కేంద్రంలో జూనియర్ కాలేజీ ఏర్పాటుకై చర్యలు తీసుకోవాలి.మండలంలో ఇసుక రవాణా నిరంతరంగా జరుగుతుందని, అక్రమ రవాణాను అరికట్టాలి అని కీర్తి రెడ్డి డిమాండ్ చేసారు. అనంతరం కలికోటపల్లి గ్రామం సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని మీ సమస్యలు తీరే వరకు భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని కీర్తి రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నిషిధర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య, లింగంపల్లి ప్రసాద్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు రవికిరణ్ , పెండ్యాల రాజు, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ దుగ్యాల రాంచందర్ రావు, మాజీ మండల అధ్యక్షుడు దేశెట్టి గోపాల్, మండల ప్రధాన కార్యదర్శులు బండారి సమ్మయ్య, గాజుల అజయ్,జిల్లా కౌన్సిల్ మెంబెర్ నాంసాని రమేష్, మహిళా మోర్చా నాయకురాలు నల్ల సునీత రెడ్డి, సీనియర్ నాయకులు బట్టల మొగిలి, శ్రీపతి రవి, చాటకొల్ల తిరుపతి, గుండబోయిన తిరుపతి, కల్లాల సాయిలు, దేశిని రాజమల్లు , వర్మాని వెంకటేశ్వర్లు,మూడెత్తుల కొమురయ్య, పంజాల కుమార్, పలు గ్రామాల బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజాస్వాస్తులు కబ్జా అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకొని కమిషనర్ పై ఫిర్యాదు చేస్తాం.. ఆకుల సతీష్



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 25, (పీపుల్స్ న్యూస్ ) :** ప్రజాస్వాస్తులు కబ్జా అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకొని కమిషనర్ పై ఫిర్యాదు చేస్తామని బీజేపీ నేత ఆకుల సతీష్ అన్నారు. నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి లో వివిధ కాలనీలో ప్రజల పార్కులు సమస్యలపై కమిషనర్ ను నిలదీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి లో పది ప్రాంతాలో రోడ్లు , పార్కులు, ప్రభుత్వ భూములు , చెరువు నందు అక్రమ అనుమతులు ముఖ్యంగా బంధన్ కుంటలో విజన్ కన్స్ట్రక్షన్, శ్రీనివాస్ నగర్ కాలనీలో జానకి రామయ్య కన్స్ట్రక్షన్, సాయి లక్ష్మీ లేఔట్ లో పార్క్ నందు నిర్మాణం, రేణుక ఎల్లమ్మ కాలనీలో రోడ్ ఆక్రమించి రెండు నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. సర్వేనెంబర్ 141 యు ఎల్ సి లో నిర్మాణం, బ్లాక్ డైమండ్ కాలనీ పార్కులు, ఫ్రీడమ్ పార్క్ లో అక్రమ నిర్మాణాలు, సర్వే నెంబర్ 274లో వెళ్లాల నిర్మాణం, ఆకృతి కన్స్ట్రక్షన్ కి అనుకూలంగా రిపోర్టుపై , నిర్మాణాలపై పలుమార్లు ఫిర్యాదు చేసిన నోటీసులతోనే సరిపెడుతూ, అక్రమదారులకు చర్యలు తీసుకోకుండా నిర్మాణాలు పూర్తి కావడానికి సహకరిస్తున్న మున్సిపల్ కమిషనర్ , టౌన్ ప్లానింగ్ అధికారులను నిలదీయడమే కాకుండా, ఒకవేళ చర్యలు తీసుకోకుంటే మున్సిపల్ కమిషనర్ పై కలెక్టర్ కి ఫిర్యాదు చేయడమే కాకుండా హైకోర్టులో కేసు వేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, ఈశ్వర్ రెడ్డి, అరుణ్ రావు, కవితా రెడ్డి, తిలోక్, చంద్రశేఖర్, ఇతర కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## హెూంగార్డ్ ల కు ప్రతిష్టాత్మక మెరిటోరియస్ సర్వీస్ మెడల్స్ అందజేత

**హైదరాబాద్, క్రైమ్ బ్యూరో, ఆగస్టు 25, (పీపుల్స్ న్యూస్ ) :** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖకు చెందిన ఇద్దరు హెూంగార్డ్ ల కు ప్రతిష్టాత్మక మెరిటోరియస్ సర్వీస్ మెడల్స్ (ఎం ఎస్ ఎం) ను ప్రధానం చేసింది. రాజా బహదూర్ వెంకట రామిరెడ్డి( ఆర్ బివిఆర్ఆర్) తెలంగాణ పోలీసు అకాడమీలో హెూంగార్డ్ విధులు నిర్వహిస్తున్న జొన్నాడ రాజు(హెచ్ జి నెంబర్బి02), తెలంగాణ రాష్ట్ర గ్రేహౌండ్స్ లో హెూంగార్డ్ పనిచేస్తున్న పిసారి సంగం (హెచ్ జి-06) లకు కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ ఎంఎస్ఎం పథకాలను ప్రకటించింది.ఆర్గనైజేషన్ ,హెూంగార్డుల అడిషనల్ డిజిపి స్వాతి లక్రా డిజిపి కార్యాలయంలో సోమవారం వీరికి ప్రశంసా పత్రాలను అందజేశారు ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలను ఉద్దేశించి అడిషనల్ డిజిపి మాట్లాడుతూ ఈ అవార్డులు వారి అంకితభావం,క్రమశిక్షణ,విశిష్ట సేవలకు లభించిన గుర్తింపుగా కొనియాడారు.అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలియజేశారు.ఈ ప్రతిష్టాత్మకమైన సేవా పతకాలు వారి లో మరింత ఉత్సాహాన్ని పెంచుతాయని వారు మరింత సమర్థవంతంగా పని చేసేందుకు దోహద పడతాయని పేర్కొన్నారు. ఇతర పోలీసు సిబ్బంది వారి విధులను సక్రమంగా నిర్వర్తిస్తూ పోలీసు వ్యవస్థకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. ఇలాంటి వారికి పోలీసుశాఖ తరపున ఉన్నతాధికారుల సహాయ సహకారాలు ఉంటాయని, భవిష్యత్తులో పోలీసు సిబ్బంది మరిన్ని అవార్డులు సాధించాలని ఆశిస్తున్నానన్నారు.



# విద్యార్థిపై లాఠీ పడితే తెలంగాణ సమాజం ఊరుకోదు

హైదరాబాద్, ఆగస్టు 25: ఉస్మానియా యూనివర్సిటీకి సీఎం రేవంత్ రెడ్డి విచ్చేస్తున్న నేపథ్యంలో విద్యార్థుల ముందస్తు అరెస్టులను బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు ఖండించారు. ఇది అప్రజాస్వామికమని. పిరికిపంద చర్య అని ఆయన అభివర్ణించారు. అరెస్ట్ చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒక్క విద్యార్థిపై పోలీసులు లాఠీ పడినా తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదని ప్రభుత్వాన్నిహెచ్చరించారు. అందుకేనా.. విద్య, హోమ్ శాఖలను మీ వద్ద పెట్టుకున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిని హరీష్ రావు సూటిగా ప్రశ్నించారు. ఒక్క విద్యార్థులే కాదు.. యావత్ తెలంగాణ సైతం మీరు ఇచ్చిన మోసపూరిత హామీల గురించి నిలదీస్తుందని గుర్తు చేశారు. మొత్తం తెలంగాణ సమాజం మీద నిషేధాజ్ఞలు విధిస్తారా? అంటూ సీఎం రేవంత్ రెడ్డిని నిలదీశారు. ఏడో గ్యారంటీగా ప్రజాస్వామ్య పాలన అని చెప్పి, ఎమర్జెన్సీ రోజులను తిరిగి సీఎం రేవంత్ రెడ్డి తీసుకు వచ్చారని విమర్శించారు.గత ప్రభుత్వ హయాంలో కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు ఇప్పుడు నియామక పత్రాలు ఇవ్వడం.. అలాగే కేసీఆర్ హయాంలో ఉస్మానియా యూనివర్సిటీలో శంకుస్థాపన చేసిన నిర్మాణాలను ప్రారంభించడం తప్ప గత 22 నెలలుగా నువ్వు చేసింది ఏముందంటూ సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు నిప్పులు చెరిగారు. జాబ్ క్యాలెండర్‌ను.. జాబ్ లెస్ క్యాలెండర్‌గా చేశారంటూ వ్యంగ్యంగా



అన్నారు. మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలని చెప్పి మోసం చేశారని.. నిరుద్యోగ భృతి పేరిట నయవంచన చేశారని.. అలాగే 22 నెలల్లో 10 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వకుండా 60 వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై హరీష్ రావు నిప్పులు చెరిగారు.నీ తప్పుడు ప్రచారంపై కడుపు మండిన విద్యార్థులు, నిరుద్యోగులు ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నావంటూ సీఎం రేవంత్ రెడ్డిపై విరుచుకు పడ్డారు. నెలల తరబడి విద్యార్థులు, నిరుద్యోగులు నోటిఫికేషన్ల కోసం ఎదురు చూస్తుంటే నువ్వు ఢిల్లీకి చక్కర్లు కొడుతూ కాలం వెళ్ల దీస్తున్నావన్నారు. గ్రంథాలయాల్లో పోలీసు లాఠీ చార్జీలు జరిపించిన అరాచక చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. విద్యార్థులు, నిరుద్యోగుల వీపులు పగుల గొట్టిన అమానుష పాలన కాంగ్రెస్ ప్రభుత్వానిదని పేర్కొన్నారు. ఆంక్షలతో, నిషేధాలతో నిరుద్యోగుల హృదయాల్లో రగులుతున్న నిరసన జ్వాలలను చల్లార్చలేరన్నారు. ఇనుప కంచెలు, బ్యారికెడ్లతో ప్రజా తిరుగుబాటును ఆపలేరని స్పష్టం చేశారు. పోలీసు బలం, బలగంతో విద్యార్థుల నిరసన జ్వాలలను చల్లార్చలేరని చెప్పారు.ఉస్మానియా విద్యార్థిలు, నిరుద్యోగులు సింహాలై గర్జిస్తారన్నారు. ఉద్యోగాల పేరిట మీరు చేసిన మోసాన్ని ఎక్కడిక్కడ నిలదీస్తారని స్పష్టం చేశారు. మోసం చేసినందుకు ఉస్మానియా సాక్షిగా విద్యార్థులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు హరీష్ రావు తెలిపారు.అయితే సోమవారం ఉస్మానియా యూనివర్సిటీలో పలు భవనాలను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. అలాగే యూనివర్సిటీలోని ఠాగూర్ ఆడిటోరియంలో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు ఆందోళనకు దిగే అవకాశముందని పోలీసులకు ముందస్తు సమాచారం అందింది. దీంతో యూనవర్సిటీలో భారీగా విద్యార్థులు, నిరుద్యోగులకు పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు తన ఎక్స్ ఖాతా వేదికగా పై విధంగా స్పందించారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు ప్రభాకర్‌రావు బెయిల్ పిటిషన్‌పై మరోసారి విచారణ



హైదరాబాద్ : ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు మాజీ ఐపీఎస్ అధికారి ప్రభాకరరావు ఏమాత్రం సహకరించడం లేదని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు కు తెలిపింది. కేసు దర్యాప్తునకు సంబంధించిన స్టేటస్ రిపోర్ట్ దాఖలు చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాది సిద్దార్థ లూత్ర, సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు చెప్పారు.అయితే ఎన్నిసార్లు పిలిచినా తన క్లయింట్ దర్యాప్తునకు హాజరైనట్లు ప్రభాకరరావు తరపు న్యాయవాది శేషాద్రి నాయుడు కోర్టుకు వెల్లడించారు. ఇదిలావుంటే ప్రభాకర్‌రావు ఎలక్ట్రానిక్ పరికరాలు, సాక్ష్యాధారాలు టాంపరింగ్ చేశారని ప్రభుత్వ తరపు న్యాయవాది లూత్ర చెప్పారు. డేటా రికవరీ చేయడానికి కూడా సహకరించడం లేదని తెలిపారు. తాను స్వయంగా వచ్చి కేసు వివరాలు అన్ని చెప్తానని విజ్ఞప్తి చేశారు. అప్పటివరకు పాస్ ఓవర్ ఇవ్వాలని కోరారు.మరోవైపు ప్రభాకరరావు ఇచ్చిన ఎలక్ట్రానిక్ పరికరాలన్ని ఫార్మాట్ చేసి ఇచ్చారని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ల్యాప్టాప్ కూడా అదే స్థితిలో ఉందని, అందులో ఎలాంటి డేటా లేకుండా చేశారని చెప్పారు. వాదనలు విన్న జస్టిస్ బీవీ నాగరత్న ధర్మాసనం కేసు విచారణను నాలుగు వారాలపాటు వాయిదా వేసింది. ప్రభుత్వం మారిన తర్వాత ఇవన్నీ బయటకు వచ్చాయి కదా అని జస్టిస్ నాగరత్న అన్నారు.ప్రభాకరరావు దర్యాప్తునకు పూర్తిగా సహకరించాలని మరోసారి ఆదేశించారు. దర్యాప్తు పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి మరో నాలుగు వారాల సమయం ఇచ్చారు.

# 15 రోజుల్లో కోదండరామ్‌కు మళ్లీ ఎమ్మెల్సీ సీఎం రేవంత్ సంచలన ప్రకటన

హైదరాబాద్, ఆగస్టు 25: ప్రొఫెసర్ కోదండరామ్‌ను మరో 15 రోజుల్లో మళ్లీ ఎమ్మెల్సీని చేసి శాసన మండలికి పంపిస్తానని సీఎం రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. తమ ప్రభుత్వం ప్రొఫెసర్ కోదండరామ్‌ను ఎమ్మెల్సీ చేసిందని గుర్తు చేశారు. కానీ బీఆర్ఎస్ నేతలు.. సుప్రీంకోర్టు వరకు వెళ్లి ఆయన పదవిని తీయించేశారని విమర్శించారు. ప్రొ. కోదండరామ్ ఎమ్మెల్సీ పదవిని ఊడకొట్టేందుకు రూ.కోట్లు ఖర్చు చేశారంటూ బీఆర్ఎస్ నేతలపై నిప్పులు చెరిగారు రేవంత్ రెడ్డి. అయినా.. మీకు ఎందుకంత శునకానందం అంటూ.. బీఆర్ఎస్ పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకా ఆయన మాట్లాడుతూ 1938 సాయుధ రైతాంగ పోరాటానికి ఊపిరిలూదిన గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ అని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు.దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన శివరాజ్ పాటిల్, పీవీ నరసింహారావు ఈ యూనివర్సిటీ విద్యార్థులేనన్నారు. ఉత్తమ పార్లమెంటేరియన్‌గా గుర్తింపు పొందిన జైపాల్ రెడ్డి సైతం ఈ యూనివర్సిటీ విద్యార్థేనని పేర్కొన్నారు. తెలంగాణ నలుమూలల్లో ఏ సమస్య వచ్చినా మొదట చర్చ జరిగేది యూనివర్సిటీలోనే అని తెలిపారు. చదువుతోపాటు పోరాటాన్ని సైతం నేర్పించే గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ అని అభివర్ణించారు. రాజకీయ నాయకులు తమ ప్రయోజనాల కోసం చేతులెత్తేసినప్పుడు.. తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లింది ఈ యూనివర్సిటీనే అని వివరించారు. మలి దశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంతాచారిది ఉస్మానియా యూనివర్సిటీనే అని తెలిపారు రేవంత్. అలాగే యాదయ్య, ఇషాన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి తదితరులు రాష్ట్ర సాధనలో భాగంగా సమిధలయ్యారని పేర్కొన్నారు. ఎంతో మంది మేధావులను అందించిన ఘనత ఉస్మానియా యూనివర్సిటీదన్నారు. గత పదేళ్ల పాలనలో ఉస్మానియా యూనివర్సిటీని నిర్వీర్యం చేసే కుట్ర జరిగిందంటూ మండిపడ్డారు. ఉస్మానియా యూనివర్సిటీకి పూర్వ వైభవం తీసుకురావాలని తాము ఆలోచన చేశామని చెప్పారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని



యూనివర్సిటీలకు వీసీలను నియమించామని గుర్తు చేశారు. చదువుకుని చైతన్యం ఉన్న వారిని వీసీలుగా నియమించామని వివరించారు. సోమవారం సీఎం రేవంత్ రెడ్డి.. హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీకి విచ్చేశారు. ఈ సందర్భంగా యూనివర్శిటీకి సంబంధించిన పలు నూతన భవనాలను ప్రారంభించారు. అలాగే వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం క్యాంపస్‌లోని ఠాగూర్ ఆడిటోరియంలో విద్యార్థులను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.వారి ఎమ్మెల్సీలు రద్దు చేసిన సుప్రీంకోర్టు..ఎమ్మెల్సీలు ప్రొ.కోదండ రామ్, అమీర్ అలీఖాన్ సభ్యత్వాన్ని సుప్రీంకోర్టు ఇటీవల రద్దు చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరిన తర్వాత.. వీరిద్దరినీ గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నియమించారు. అయితే వీరి నియామకాలపై బీఆర్ఎస్ నేత దాసోజ్ శ్రవణ్, సత్యనారాయణలు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీలుగా వీరిద్దరి నియామకాన్ని సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఈ నేపథ్యంలో మరో 15 రోజుల్లో ప్రొ.కోదండరామ్‌ను ఎమ్మెల్సీని చేసి శాసన మండలికి పంపుతానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# సీఎం రేవంత్ రెడ్డి కుటుంబ దోపిడీపై ఏఐసీసీ ఎందుకు మౌనంగా ఉంటుంది : మన్నె క్రిశాంక్

హైదరాబాద్ : కడుపు కట్టుకుని హామీలు అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డిచెప్పారు. ఇప్పుడు నన్ను కోసుకుతిన్నా పైసలు లేవని సీఎం అంటున్నారు . సీఎం సకుటుంబ సపరివారాన్ని కోస్తే పైసలు బయటకు వస్తాయని బీఆర్ఎస్ నేత డాక్టర్ మన్నె క్రిశాంక్ అన్నారు. సోమవారం తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో సీఎం రేవంత్ పై నిప్పులు



చెరిగారు. షాడో సీఎంగా రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి వ్యవహరిస్తున్నారు. కొండల్ రెడ్డి ఫోర్త్ సిటీలో బిజీగా ఉన్నారు. అమెరికా వరకు సీఎం వెళ్లి సొంత తమ్ముడు జగదీశ్వర్ రెడ్డి కంపెనీతో ఒప్పందం చేసుకున్నారు.ఇప్పటివరకు ఒక్క పైసా అయినా పెట్టుబడులు పెట్టారా లేదా అని క్లారిటీ లేదన్నారు. రెండు సంవత్సరాల నుంచి రాష్ట్రంలో ప్రతి ప్రభుత్వ యాడ్స్ అన్ని రేవంత్ రెడ్డి మరో సోదరుడు కృష్ణారెడ్డి కనుసన్నల్లో నడుస్తున్నాయని ఆరోపించారు. యాడ్స్ రూపంలో పోతున్న డబ్బులన్నీ రేవంత్ రెడ్డి సోదరుడి ఖాతాలోకి వెళ్తున్నాయి. రేవంత్ రెడ్డి అల్లుడు సత్యనారాయణ రెడ్డి కోసం లగచర్లలో గిరిజన రైతులపై లాఠీఛార్జ్ చేశారని మండిపడ్డారు.నేషనల్ హెరాల్డ్ పత్రికకు యాడ్స్..రేవంత్ రెడ్డి బామ్మర్ది సృజన్ రెడ్డికి అమృత్ టెండర్లు కట్టబెట్టారు. సృజన్ రెడ్డికి చెందిన యశోదా కంపెనీకి సింగరేణి కాంట్రాక్టులు అప్పగించారు. కాంగ్రెస్ కు అనుబందంగా ఉన్న నేషనల్ హెరాల్డ్ పత్రికకు తెలంగాణ నుండి యాడ్స్ ఇస్తున్నారని పేర్కొన్నారు. 1,137 కోట్ల కాంట్రాక్టు యశోదా కంపెనీకి ఇచ్చారు.రేవంత్ రెడ్డి ఎంపీగా, పీసీసీ అధ్యక్షుడుగా ఉన్నప్పుడు తిరిగిన ల్యాండ్ క్రూయిజర్ కారు కె.ఎల్.ఎస్.ఆర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ పేరు మీద ఉంది.

# అందుకే కడియం అప్రూవర్‌గా మారారు: రాజయ్య


హైదరాబాద్, ఆగస్టు25: స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై మాజీ మంత్రి తాటికొండ రాజయ్య మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. కడియం శ్రీహరి సచ్చిన పాము అని.. అయినా తోక ఆడిస్తూనే ఉన్నారని ఎద్దేవా చేశారు. రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై ఉందని ఉద్ఘాటించారు.స్టేషన్ ఘన్‌పూర్ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు కడియం శ్రీహరి స్వయంగా చెప్పారని గుర్తుచేశారు. సోమవారం తెలంగాణ భవన్‌లో రాజయ్య మీడియాతో మాట్లాడారుకడియం మాటలను సాక్ష్యంగా తీసుకుని ఆయనను అనర్హుడిగా ప్రకటించాలని సూచించారు. ప్రజల నుంచి వ్యతిరేకత తట్టుకోలేకనే.. కడియం అప్రూవర్‌గా మారారని సెటైర్లు గుప్పించారు. కడియంకు ఘన్‌పూర్ అభివృద్ధి ఇప్పుడు గుర్తొచ్చిందా? అని ప్రశ్నించారు. కడియంకు తన అభివృద్ధి తప్పా.. ఘన్‌పూర్ అభివృద్ధితో



పనిలేదని విమర్శించారు. ఘన్‌పూర్‌లో కడియం మార్క్ ఎక్కడా కన్పించదని ఆరోపించారు. కడియం తనకు తాను రాజకీయ సమాధి కట్టుకున్నారని ఎద్దేవా చేశారు.బిడ్డను రాజకీయ వారసురాలని చేసుకోవటమే కడియం మార్క్ అని విమర్శించారు. కడియం శ్రీహరి అవినీతి తిమింగలమని.. బినామీల పేరుపై కోట్లు వెనకేసుకున్నారని షాకింగ్ కామెంట్స్ చేశారు. ఫిరాయింపుల బరిలో కడియం ముందు వరుసలో ఉన్నారని ఆక్షేపించారు. రాజ్యాంగాన్ని రక్షించాల్సిన బాధ్యత స్పీకర్‌పై ఉందని.. లేకపోతే కోర్టు ధిక్కారణ కింద కోర్టుకు పోవాల్సి ఉంటుందని తాటికొండ రాజయ్య పేర్కొన్నారు.

# నీటిలో విషం కలిపిన టీచర్‌పై హత్యాయత్నం కేసు

భూపాలపల్లిటౌన్, ఆగస్టు 25: తాగునీటిలో విషం కలిపి విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడిన భూపాలపల్లి అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల ఉపాధ్యాయుడు పెండ్యాల రాజేందర్‌పై హత్యాయత్నం కేసు నమోదైంది. అతడిని పోలీసులు ఆదివారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాలనుసారం ఈ చర్యలు తీసుకున్నట్టు




డీఎస్పీ సంపత్‌రావు తెలిపారు. మరోవైపు రాజేందర్‌ను ఉద్యోగం నుంచి తొలగిస్తున్నట్టు కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఈ నెల 21 రాత్రి తాగునీటి ట్యాంకులో ఉపాధ్యాయుడు రాజేందర్ గడ్డి మందు కలిపినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది.హాస్టల్ ప్రత్యేక అధికారిపై నెపాన్ని నెట్టేందుకు కుట్ర చేసినట్లు తేలింది.ఈ ఘటనలో 11 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. దీన్ని తీవ్రంగా పరిగణించిన ఉన్నతాధికారులు ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకున్నారు. విద్యార్థులపై విష ప్రయోగానికి పాల్పడిన రాజేందర్‌ను కఠినంగా శిక్షించాలని మానవ హక్కుల వేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా అ?ధ్యక్షుడు దిలీప్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఓయూలో సీఎం రేవంత్ రెడ్డి సొల్లు పురాణం మాట్లాడారు

హైదరాబాద్ : ఉస్మానియా యూనివర్సిటీలో సీఎం రేవంత్ రెడ్డి సొల్లు పురాణం మాట్లాడారని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్ విమర్శించారు. సోమవారం బీఆర్ఎస్ భవన్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అంటే అందరికి ఆత్మీయత ఎక్కువ. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌సావాస దోషాలతో రేవంత్ రెడ్డి లైన్‌లో నడుస్తున్నారన్నారు. అప్పులపై స్పీకర్ అబద్దాలు చెప్పారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన రూ.3 లక్షల 50 వేల 520 కోట్లు అని పార్లమెంటులో కేంద్రమంత్రి అన్నారు. రేవంత్ రెడ్డిని సీఎం పదవి నుంచి దింపి స్పీకర్ ప్రసాద్ కుమార్ సీఎం కావాలన్నారు.పార్లమెంట్‌లో రఘునందన్ రావు అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి అప్పులపై సమాధానం ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ కోసం యాదయ్య, శ్రీకాంతాచారి ఆత్మబలిదానాలు చేసుకుంటే రేవంత్ మాత్రం చంద్రబాబు



నాయుడు సంకలో ఉన్నారని ఎద్దేవా చేశారు. నేను కుమార్‌ను ఓయూ వైస్ ఛాన్సలర్ ను చేశామని రేవంత్ రెడ్డి అన్నారు. దీంతో రేవంత్ రెడ్డి ఫ్యూడలిజం, భూస్వామ్య మనస్తత్వం బయటప డిందన్నారు. ఓయూలో కాళేశ్వరం గురించి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారు . జీవో 29 పేరు మీద రేవంత్ రెడ్డి విధ్వంసానికి పాల్పడ్డారని ఆరోపించారు.కోర్టు తీర్పులను సీఎం అవమానిస్తున్నారుకోర్టుల్లో ఉన్న అంశాల గురించి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారు. కోర్టులను, కోర్టు తీర్పులను రేవంత్ రెడ్డి అవమానిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డిని సీఎం చేసేందుకు నిరుద్యోగులు బస్సులు వేసుకుని రాష్ట్రం మొత్తం తిరిగారు. 60వేల ఉద్యోగాలు రేవంత్ రెడ్డి గుర్తించిన ఉద్యోగాలా? సృష్టించిన ఉద్యోగాలా? అని ప్రశ్నించారు. హెచ్‌సీయూలో రేవంత్ రెడ్డి చంపింది ఏనుగులు, సింహాలను కాదు జింకలు, నెమళ్లను చంపారన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని రేవంత్ రెడ్డికి భయం మొదలైంది.

# ఆదివాసి బాలికపై అత్యాచారం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి



కొత్తగూడెం అర్బన్, ఆగస్టు 25 : ఆదివాసీ బాలికకు మద్యం తాగించి అత్యాచారం చేసిన ఆటో డ్రైవర్, ఇతర వ్యక్తులను అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని ప్రగతిశీల మహిళా సంఘం పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు పెద్దగ్రోని ఆదిలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కొత్తగూడెం ఎస్పీ రోహిత్ రాజుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం కొత్తగూడెం ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో జరిగిన ప్రగతి శీల మహిళా సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆదివాసి బాలిక బంధువుల ఇంటికి వెళ్లి వస్తూ తన రక్త సంబంధీకుల దగ్గరికి పోదామని కుంట బస్ కోసం ఎదురుచూస్తున్న తరుణంలో కొంతమంది ఆటోలో వచ్చి మాయమాటలతో ఆటోలో ఎక్కించుకుని మద్యం తాగించి బాలికపై అత్యాచారం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.మహిళలు ఒంటరిగా పనులకు, బయటకు వెళ్లాలన్నా భయభ్రాంతులకు గురయ్యే పరిస్థితి ఉందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఆరు నెలల పాప నుండి 60 ఏళ్ల వృద్ధుల వరకు అత్యాచారాలు, వేధింపులు, హత్యలు పెరిగిపోతున్నాయని, ఎంతోమంది మహిళలు వేధింపులకు గురై బయటకు చెప్పుకోలేకపోతున్నారని అవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతి శీల మహిళా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కల్తీ కోటమ్మ, వెంకటమ్మ, సంధ్య, రాధ, రమ్య, జానకి, మంగమ్మ, వనజ పాల్గొన్నారు.


# ఈగల్ టీం, పోలీసులు సంయుక్త ఆపరేషన్ రేవ్ పార్టీ ముఠా గుట్టు రట్టు

హైదరాబాద్, ఆగస్టు 25 : ఈగల్ టీం.. గచ్చిబౌలి పోలీసులు సంయుక్త ఆపరేషన్ నిర్వహించి రేవ్ పార్టీ భగ్నం చేశారు. మాదాపూర్ డీసీపీ వినీత్ దీనికి సంబంధించి మీడియా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. ఈ రైడ్ కు సంబంధించి డీసీపీ ఏమన్నారంటే, 'రాజేశ్వరి నిలయం అనే సర్వీస్ అపార్ట్మెంట్‌లో రైడ్ నిర్వహించి ఆరుగురిని అదుపులోకి తీసుకున్నాము. అరెస్ట్ అయిన వారిలో డ్రగ్ ఫెడ్లర్లు తేజ, విక్రమ్ తోపాటు, ముగ్గురు వినియోగదారులు నీలిమ, పురుషోత్తం, భార్గవ్ ఉన్నారు. ట్రాన్స్‌పోర్టర్ చందన్ కూడా వీరిలో ఉన్నారు. అని డీసీపీ చెప్పారు.నిందితుల నుండి డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నామని, 20 గ్రాముల కొకైన్, 08 ఎక్స్టసీ పిల్స్, మూడు గ్రాముల ఎండిఎంఏ సీజ్ చేశామని డీసీపీ తెలిపారు. ఈ కేసులో బెంగళూరుకు చెందిన రాహుల్, మణిదీప్ ఇద్దరు పరారీలో ఉన్నారని డీసీపీ అన్నారు.'విక్రమ్, తేజ, నీలిమ డ్రగ్స్ ప్రొక్యూర్ చేసి గోవా, రాజమండ్రిలలో రేవ్ పార్టీలు నిర్వహించేవారు. తేజ



న్యూ ఇయర్ సందర్భంగా గోవాలో ఒక రేవ్ పార్టీ ఏర్పాటు చేశారు. అందులో నీలిమ కూడా ఉన్నారు. పట్టుబడ్డ నిందితులు ప్రతిసారీ రేవ్ పార్టీకి రాహుల్ వద్ద డ్రగ్స్ కొనుగోలు చేసేవారు. ఈ కేసులో పట్టుబడ్డ డ్రగ్ ఫెడ్లర్ విక్రమ్.. మల్నాడు రెస్టారెంట్ సూర్యకు స్నేహితుడు.' అని డీసీపీ తెలిపారు.ఈ కేసులో మరో నిందితుడు మణిదీప్ డిప్యూటీ తహసిల్దార్ గా పని చేస్తున్నాడు. మణిదీప్ రాజమండ్రిలో ఉంటూ, రాజమండ్రితో పాటు గోవాలో పార్టీలు అరెంజ్ చేస్తాడు. రాజమండ్రిలో మణిదీప్‌కు సొంత ఫాంహౌస్ ఉంది. అక్కడ కూడా రేవు పార్టీలు ఏర్పాటు చేశాడు. నీలిమకు, తేజకు మణిదీప్ డ్రగ్స్ అలవాటు చేశాడు. విక్రమ్, నీలిమ ఐటీ ఉద్యోగులు.తేజకు క్లౌడ్ కిచెన్ బిజినెస్ ఉంది. బిజినెస్‌లో లాభాలు రాకపోవడంతో రేవు పార్టీ అరెంజ్ చేస్తున్నారు. బెంగళూరుకు చెందిన రాహుల్ కు నైజీరియన్ మైక్ డ్రగ్స్ సప్లయ్ చేసాడు. తేజా డబ్బులు ఇస్తే చందన్ డ్రగ్స్ తీసుకు వస్తాడు. బ్లూటో థియాన్ ఇంజెక్షన్ మాటున ఈ డ్రగ్స్ తీసుకు వచ్చారు.' అని డీసీపీ తెలిపారు.

# ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకు సుప్రీంలో ఊరట



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజుపై కానిస్టేబుల్ కేసుకు సంబంధించి సుప్రీం కోర్టులో ఊరట లభించింది. ఫరూక్ బాషా అనే సిఆర్‌పి ఎఫ్ కానిస్టేబుల్ దాఖలు చేసిన ఎఫ్ఐఆ ర్‌ను సోమవారం సుప్రీం ధర్మాసనం కొట్టివేస్తున్నట్లు తీర్పువెలువరించింది. రఘురామ, అతడి కార్యాలయ సిబ్బంది దాడి చేశారంటూ కొన్నేళ్ల కిందట కేసు వేసిన పిటిషనర్ ఫరూక్.. ఈ కేసును తాను కొనసాగించుకోదలచుకోవడం లేదంటూ అత్యున్నత న్యాయస్థానంలో అఫిడవిట్ దాఖలు చేశారు. ఈ అఫిడవిట్ పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ జెకే మహేశ్వరి ధర్మాసనం ఈ కేసును కొట్టివేస్తున్నట్లు తీర్పు ఇచ్చింది.

# ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్




**అమరావతి, ఆగస్టు25:** వినాయక చవితి సందర్భంగా కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పండుగను పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా గణేష్ ఉత్సవ మండపాలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. వినాయక చవితి ఉత్సవ విగ్రహాలు ఏర్పాటు చేసే ప్రాంతాల్లో పందిళ్లకు ఉచితంగా విద్యుత్ సౌకర్యం కల్పించాలని పలువురు నిర్వాహకులు మంత్రి నారా లోకేష్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో లోకేష్ మాట్లాడారు. ఏపీ వ్యాప్తంగా ఈ ఏడాది సుమారు 15వేల గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారు. గణేష్ ఉత్సవ పందిళ్లకు ఉచిత విద్యుత్ అందించడానికి రూ.25 కోట్లు ఖర్చు అవుతుంది. ఈ భారం మొత్తాన్ని ఏపీ ప్రభుత్వం భరించాల్సి ఉంది. రాష్ట్రంలోని కోట్లాదిమంది గణేష్ భక్తుల సౌలభ్యం దృష్ట్యా ఉచిత విద్యుత్ అందించేలా చూడాలని మంత్రి లోకేష్ వినతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. ఈ మేరకు ప్రత్యేకంగా జీఓ విడుదలకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే విజయదశమి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసే దుర్గాదేవి మండపాలకు కూడా ఉచిత విద్యుత్ ఇవ్వాలని ఏపీ ప్రభుత్వ నిర్ణయం తీసుకుంది.

# నారా లోకేష్ స్మార్ట్‌గా ఆలోచిస్తున్నారు



**విశాఖపట్నం, ఆగస్టు25 :** స్మార్ట్ నాయకుడు నారా లోకేష్ అని.. వారు ఆలోచనపరంగా స్మార్ట్‌గా ఆలోచిస్తున్నారని తెలుగుదేశం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఉద్ఘాటించారు. (సోమవారం) విశాఖపట్నం లోని కొత్త గాజువాక 66 వార్డ్ కనితి రోడ్‌లో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పల్లా శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీల్లో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ ఏపీ వ్యాప్తంగా ఈరోజు చేపట్టామని చెప్పుకొచ్చారు. గత జగన్ ప్రభుత్వంలో రేషన్ కార్డుపై ఆ నాయకుడు బొమ్మలు వేసుకున్నారని ధ్వజమెత్తారు. రేషన్ కార్డులపై, భూముల పట్టాలపై రాజముద్ర ఉండాలి.. తప్ప నాయకుడు బొమ్మలు ఉండకూడదని తెలిపారు. లబ్ధిదారులు స్మార్ట్ రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేదవాడికి ఇచ్చిన రేషన్ సరుకులు వృథా చేయకూడదని పేర్కొన్నారు. రేషన్ సరుకులు పాదదర్శకంగా ప్రజలకు అందుబాటులో ఉండాలని పల్లా శ్రీనివాసరావు సూచించారు.

# ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజుకు సుప్రీంకోర్టులో ఊరట



**అమరావతి :** ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజుకు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ఎంపీగా ఉన్న సమయంలో హైదరాబాద్‌లో ఆయనపై దాఖలైన కేసును కొట్టివేసింది. ఏపీ ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్ బాషాపై దాడి చేశారని రఘురామ కృష్ణరాజుతో పాటు ఆయన కుమారుడు భరత్, కార్యాలయ సిబ్బందిపై గతంలో ఎఫ్ఐఆర్ దాఖలైంది. అయితే ఈ కేసును కొనసాగించాలని అనుకోవడం లేదంటూ కానిస్టేబుల్ బాషా ఇటీవల సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారు. ఆ అఫిడవిట్‌ను పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ జేకే మహేశ్వరి ధర్మాసనం.. రఘురామపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది.

# యూరియా కొరత మంత్రి అచ్చెన్నాయుడు క్లారిటీ




**అమరావతి, ఆగస్టు25:** రాష్ట్రంలోని రైతులకు ఎరువుల కొరత ఉండదని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయు డు హామీ ఇచ్చారు. 2025 ఖరీఫ్ కోసం 31.15 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అంచనా వేశామని, ఇప్పటివరకు 21.34 లక్షల మెట్రిక్ టన్నులు సరఫరా చేశామని వివరించారు. యూరియా, డీఏపీ, ఎంఓపీ, ఎస్ఎస్‌పీ, కాంప్లెక్స్ కలిపి 6.22 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు మంత్రి అచ్చెన్నాయుడు. ఎరువుల కొరత రాకుండా 1.10 లక్షల మెట్రిక్ టన్నుల బఫర్ స్టాక్ సిద్ధం చేశామని వెల్లడించారు. గోదావరి వరదలతో సమస్యలు తలెత్తినా, ఏపీ ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుందని చెప్పుకొచ్చారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు 3.50 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించగా, 1.30 లక్షల మెట్రిక్ టన్నులు చేరాయని, 0.47 లక్షల మెట్రిక్ టన్నులు రాబోతున్నాయని వివరించారు. ఆగస్టులో 1.65 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించగా, అందులో 0.75 లక్షల మెట్రిక్ టన్నులు ఇప్పటికే రాష్ట్రానికి చేరాయని వెల్లడించారు మంత్రి అచ్చెన్నాయుడు.

# మాజీ ఐపీఎస్ అధికారి ప్రభాకరరావు బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా



ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ఐపీఎస్ అధికారి ప్రభాకరరావు బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో మరోసారి విచారణ జరిగింది. ప్రభాకరరావు దర్యాప్తునకు ఏమాత్రం సహకరించడం లేదని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. కేసు దర్యాప్తునకు సంబంధించిన స్టేటస్ రిపోర్ట్ దాఖలు చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా, సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. ఎలక్ట్రానిక్ పరికరాలు, సాక్ష్యాధారాలు టాంపరింగ్ చేశారని సిద్ధార్థ లూథ్రా అన్నారు. డేటా రికవరీ చేయడానికి కూడా సహకరించడం లేదని చెప్పారు. తాను స్వయంగా వచ్చి కేసు వివరాలు అన్నీ చెప్తానని ఆయన కోర్టుకు విజ్ఞప్తి చేశారు. అప్పటివరకు పాస్ ఓవర్ ఇవ్వాలని కోరారు. ప్రభాకరరావు ఇచ్చిన ఎలక్ట్రానిక్ పరికరాలు అన్ని ఫార్మాట్ చేసి ఇచ్చారని సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు ప్రభుత్వం ఇచ్చిన ల్యాప్‌ట్యాప్ కూడా అదే స్థితిలో ఉందని, దానిలో కూడా ఎలాంటి డేటా లేకుండా చేశారని తుషార్ మెహతా అన్నారు. ప్రభాకరరావు ఇచ్చిన ఎలక్ట్రానిక్ పరికరాలు అన్ని ఫార్మాట్ చేసి ఇచ్చారని సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ల్యాప్‌ట్యాప్ కూడా అదే స్థితిలో ఉందని, దానిలో కూడా ఎలాంటి డేటా లేకుండా చేశారని తుషార్ మెహతా అన్నారు. విచారణ సందర్భంగా ప్రభాకరరావు తరపు న్యాయవాది శేషాద్రి నాయుడు మాట్లాడుతూ.. అధికారులు ఎన్నిసార్లు పిలిచినా ప్రభాకరరావు దర్యాప్తునకు హాజరైనట్లు కోర్టుకు తెలిపారు. ఇరు పక్షాల వాదనలు విన్న జస్టిస్ బీవీ నాగరత్న ధర్మాసనం కేసు విచారణ నాలుగు వారాలు వాయిదా వేసింది. 'ప్రభుత్వం మారిన తర్వాత ఇవన్నీ బయటకు వచ్చాయి కదా?' అని జస్టిస్ నాగరత్న అన్నారు. ప్రభాకరరావు దర్యాప్తునకు పూర్తిగా సహకరించాలని ధర్మాసనం మరోసారి ఆదేశించింది. దర్యాప్తు పూర్తి చేయడానికి ప్రభుత్వానికి మరో నాలుగు వారాల సమయం ఇచ్చింది.

# దేశంలో మోదీ పాత్రని ఆర్ఎస్ఎస్ పోషిస్తోంది రాజా సంచలన వ్యాఖ్యలు



**ప్రకాశం, ఆగస్టు25:** మోదీ ప్రభుత్వంపై సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రత్యర్థి పార్టీలే టార్గెట్‌గా ఈడీ, ఐటీలను బీజేపీ ప్రభుత్వం వాడుతోందని విమర్శించారు. దేశంలో ఎన్నికలు ప్రజాస్వామ్య బద్ధంగా జరగాలని.. బీహార్‌లో ప్రస్తుతం అలాంటి పరిస్థితులు లేవని చెప్పుకొచ్చారు. బీహార్‌లో ఎన్నికల కమిషన్ విధుల్లో ఫెయిల్ అయ్యిందని విమర్శించారు. రాబోయే రోజుల్లో కేరళ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో ఎన్నికలు జరగాల్సి ఉందని తెలిపారు. దేశంలో ప్రధాని మోదీ పాత్రని ఆర్ఎస్ఎస్ పోషిస్తోందని ఆరోపించారు. (సోమవారం) ప్రకాశం జిల్లాలో సీపీఐ నేత రాజా పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడారు. ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ ఎందుకు రాజీనామా చేశారో ఎవరికీ తెలియదని చెప్పుకొచ్చారు. ధన్‌ఖడ్ రాజీనామా వెనుక రాజకీయ వత్తిడిలు ఉన్నాయని ఆరోపించారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో జస్టిస్ సుదర్శన్ రెడ్డికి సీపీఐ మద్దతు ప్రకటించిందని స్పష్టం చేశారు. సుదర్శన్ రెడ్డిని ఉప రాష్ట్రపతిగా ఎన్నుకోవాలని కోరారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డిపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉన్నాయని విమర్శించారు. భారత్ - పాకిస్థాన్ యుద్ధం ఆపానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెబుతున్నారని అన్నారు. యుద్ధం ఎవరూ ఆపారో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. భారత్‌పై ట్రంప్ టారిఫ్ వార్ ప్రకటించారని మండిపడ్డారు. రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు చేయొద్దని భారత్‌కి ట్రంప్ ఎలా చెబుతారని నిలదీశారు సీపీఐ నేత రాజా. సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి మరణం తీరని లోటని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై సుధాకర్ రెడ్డి జీవితాంతం పోరాటం చేశారని ఉద్ఘాటించారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగకుండా సీపీఐ పోరాటం చేస్తోందని ఉద్ఘాటించారు. నక్సలైట్ల పేరుతో గిరిజనులను అమిత్ షా చంపుతున్నారని ధ్వజమెత్తారు. అటవీ భూములను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టేందుకే గిరిజన ప్రజలను చంపుతున్నారని సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా సంచలన వ్యాఖ్యలు చేశారు.

# కృష్ణమ్మ రాకతో అమితోత్సాహం



**కుప్పం:** హంద్రీనీవా జలాలు కుప్పం చేరుకున్న హంద్రీ నీవా ద్వారా కృష్ణా జలాలు ఆనందంతో కుప్పం నియోజకవర ప్రజలకు, రైతులకు అనందం వెల కట్టలేనిదిగా మారింది. నీటి ప్రవాహం కాలువలోకి రాగానే కేరింతలు కొట్టుతూ నాయకులు, ప్రజలు కుప్పం ప్రజల చిరకాల కల నెరవేర్చిన సీఎం చంద్రబాబు నాయుడు తమ కుప్పం నియోజకవర్గానికి కృష్ణ జలాభిషేకం చేశారని ప్రజలు హార్షం వ్యక్తం చేశారు. కృష్ణా జలాలకు ఘనం స్వాగతం పలకాలనే కుప్పం ప్రజల చిరకాల కల నెరవేరింది. ఆదివారం కుప్పం నేలను కృష్ణాజలాలు ముద్దాడాయి. ఇప్పటివరకు జీవనదులు లేని ప్రాంతంలో కృష్ణా నది నీటితో కుప్పం నేలను తడపడంతో ఈ ప్రాంత ప్రజలు ఆనందంతో ఉబ్బి తబ్బిపోతున్నారు. సాగునీరు, తాగునీరు సమస్య లేకుండా శాశ్వత పరిష్కారం దొరకడంతో ఆనందానికి అవధులు లేవు. దాదాపు 550 కిలో మీటర్ల నుంచి వస్తున్న నీటిని చూసి రైతులు కళ్లలో నీళ్లు తిరిగాయి. అసాధ్యాన్ని సుసాధ్యం చేసి చూపిన రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు కు ఏమిచ్చి రుణం తీర్చుకోగలం అంటూ తమ ఆనందాన్ని కేరింతలతో పంచుకున్నారు. ఇక నేడు కుప్పం నియోజక వర్గానికి హంద్రీ నీవా కాలువ ద్వారా నీరు రావడంతో శాంతిపురం మండలం లోని కూటమి నాయకులు కృష్ణానది జలాలు రాక కోసం భారీ ఏర్పాట్లు చేశారు. నాలుగు మండల నుంచి కూటమి నాయకులు, ప్రజలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో ర్యాలీగా రావడంతో అక్కడ సందడి వాతావరణం నెలకొంది. పరవళ్లుతొక్కుతూ వస్తున్న కృష్ణా జలాలకు జల హారతి సమర్పించిన ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్అమ్మవారికి సారెను సమర్పించారు. అనంతరం కాలువలో దూకి ప్రజల్తో పాటు నీటిలో కేరింతలు కొట్టారు. అనంతరం సీఎం చంద్రబాబు చిత్ర పటానికి జలాభిషేకం చేశారు. భారీగా తరలివచ్చిన ప్రజలకు అభివాదం చేస్తూ సీఎం చిత్ర పటంతో ఊరేగింపునిర్వహించారు. భారీగా నీటి ప్రవాహంఉన్న కూడా ప్రజలతో మమేకమై చంద్రబాబు మీద తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కనీసం కుప్పం ప్రజలకు ఇలా ఒకరోజు వస్తుందని ఎవరూ కల కూడా కనలేదని ఎవరు ఊహించని విధంగా కుప్పం గురించి చంద్రబాబు ఆలోచిస్తారని అప్పట్లో శ్రీశైలం నుంచికుప్పం కి హంద్రీ నీవా కాలువ ద్వారా నీరు తీసుకొస్తా అని ప్రకటిస్తే ఎవరు నమ్మలేదని, ఇక ప్రతి పక్షాలు ఇదంతా పొలిటికల్ గేమ్ అంటూ ఎద్దేవా చేశారని అలాంటి ఎన్ని విమర్శలు వచ్చినా చంద్రబాబు మాత్రం గట్టి సంకల్పంతో ముందుకు వెళ్లారని ఆ ప్రయత్నమే ఇప్పుడు మన ముందు పరుగులు కనిపిస్తున్నాయని శ్రీకాంత్ ఎమ్మెల్సీ అన్నారు.

# అంబటి రాంబాబుకు ఆస్కార్ ఇవ్వొచ్చు మంత్రి నిమ్మల సెటైర్లు



**గోదావరి జిల్లా :** అంబటి రాంబాబు చేసిన సవాలుపై ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు మండిపడ్డారు. అంబటి రాంబాబు ఇలాంటి సవాలు విసరడం సిగ్గుచేటు అని వ్యాఖ్యానించారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో స్మార్ట్ రేషన్ కార్డులను మంత్రి నిమ్మల రామానాయుడు లబ్ధిదారులు అందజేశారు. ఈ సందర్భంగా నిమ్మల మాట్లాడుతూ.. అబద్ధాలు అతికినట్లు చెప్పడంలో అంబటి రాంబాబుకు ఆస్కార్ అవార్డు ఇవ్వొచ్చని ఎద్దేవా చేశారు. పోలవరం పూర్తి చేయకుండా ఆయన చేతులెత్తేశారని విమర్శించారు. ఇరిగేషన్ మంత్రిగా పనిచేసిన అంబటి రాంబాబుకు పోలవరం గురించి అర్థం కాలేదని అన్నారు. టీడీపీ పార్టీ దిగువ శ్రేణి నేతలకు ఉన్న అవగాహన కూడా అంబటికి లేదని విమర్శించారు. గత ప్రభుత్వం పాపం వల్లే డయాఫ్రం వాల్ కొట్టుకుపోయిందని ఆరోపించారు. తమ ఉనికిని కాపాడుకునేందుకే వైసీపీ నాయకులు అడ్డదారులు తొక్కుతున్నారని విమర్శించారు. కాగా, పోలవరం ఈ దుస్థితికి పడిపోవడానికి కారణం చంద్రబాబే అని అంబటి రాంబాబు నిన్న విమర్శించారు. పోలవరం నిర్లక్ష్యానికి, జాప్యానికి కూడా చంద్రబాబే కారణమని ఆరోపించారు. పోలవరం పూర్తవుతుందా? లేదా అన్న భావన ఏపీ ప్రజలకు కలుగుతుందని తెలిపారు. ఈ పాపానికి చంద్రబా బు అసమర్థతే కారణమని మండిపడ్డారు. ఇది వాస్తవం కాదని ఎవరైనా అంటే వారితో చర్చకు సిద్ధమని ఆయన సవాలు విసిరారు. జగన్ ప్రభుత్వం వల్ల పోలవరం డయాఫ్రం వాల్ కొట్టుకుపోయిందని చంద్రబాబు అంటున్నాడని మండిపడ్డారు. వాస్తవానికి నది డైవర్ట్ అయిన తర్వాత డయాఫ్రం వాల్ నిర్మాణం చేయాలని.. కానీ కాపర్ డ్యామ్‌లు పూర్తయి, స్పిల్‌వే పూర్తయిన తర్వాత వరద వస్తే.. ఆ వరద నీరు అంతా స్పిల్ వే ద్వారా డైవర్ట్ అయిన తర్వాత కాపర్ డ్యామ్ వేయాల్సి ఉంటుందని తెలిపారు. కానీ స్పిల్ వే, కాపర్ డ్యామ్ పూర్తి కాకుండా డయాఫ్రం వాల్ వేసి వెళ్లిపోయారని అన్నారు.

# ఫోనే కీలకం వారిలో మొదలైన అలజడి



**నెల్లూరు, ఆగస్టు 25:** జిల్లాకు చెందిన లేడీ డాన్ అరుణ నుంచి స్వాధీనం చేసుకున్న ఫోన్లు ద్వారా మరింత గట్టు రట్టయ్యే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు. ఆమె ఫోన్లలో కొంత మంది ప్రభుత్వాధికారులు, ప్రజాప్రతినిధుల ఆడియో, వీడియో రికార్డులతోపాటు వందల కొద్ది ఫొటోలు ఉండి ఉంటాయని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వైసీపీ ప్రభుత్వ హయాంలో నెల్లూరు జిల్లాలో విధులు నిర్వహించిన ఐపీఎస్ అధికారితో ఉన్న ఫొటోలు, వీడియోలు ఆ ఫోన్‌లోనే ఉన్నట్లు వారు సందేహం వ్యక్తం చేస్తున్నారు. కస్టడీకి తీసుకున్నప్పుడు ఆమెతోనే ఈ ఫోన్లను తెరిపించి.. వాటిలోని సమాచారాన్ని వెలికి తీయాలని పోలీసులు భావిస్తున్నారు. అందుకు కోర్టు అనుమతి తీసుకుని.. వాటిని ఆమె సమక్షంలోనే తెరిపించాలని పోలీసులు నిర్ణయించారు. ఈ నేపథ్యంలో ఆమెతో సన్నిహిత సంబంధాలు కొనసాగించిన వారిలో అలజడి ప్రారంభమైనట్లు తెలుస్తోంది. ఎవరి గుట్టు ఎప్పుడు బయట పడుతుందనే టెన్షన్‌లో వారంతా ఉన్నట్లు ఒక చర్చ అయితే సాగుతోంది. అదీకాక.. అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉన్నత స్థాయి వ్యక్తులతో ఫోన్లలో మాట్లాడినప్పుడు.. వారి వాయిస్ రికార్డు చేయడంతోపాటు వారితో సన్నిహితంగా ఉన్నప్పుడు ఫొటోలు, వీడియోలు తీసుకోవడం ఆమెకు అలవాటని అరుణ సన్నిహితులు చెబుతున్నారు. అయితే గతంలో ఇలా తీసిన వీడియో, ఆడియోల ద్వారా పలువురిపై ఉన్నతాధికారులకు ఆమె ఫిర్యాదు చేసినట్లు మరో చర్చ సైతం ప్రస్తుతం నెల్లూరు జిల్లాలో హాట్ టాపిక్ గా మారింది. అంతేకాకుండా.. అరుణకు వెన్నుదన్నుగా నిలిచిందెవరు? ఆమె ఎవరెవర్ని బెదిరించింది? తదితర అంశాల గుట్టు తేల్చేందుకు పోలీసులు ఇప్పటికే రంగంలోకి దిగారు. ఆ క్రమంలో గత రెండేళ్లకు సంబంధించిన ఆమె కాల్ డీటెయిల్స్ ను తెప్పించి విశ్లేషించారు. అందులో పలు సంచలన విషయాలు వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తోంది. ఆ క్రమంలో ఉమ్మడి నెల్లూరు జిల్లాకు చెందిన ఒక ప్రముఖుడితో ఆమె తరచుగా సంభాషణలు జరిపినట్లు పోలీసులు గుర్తించారు. అతడి కారణంగానే శ్రీకాంత్ జైలు నుంచి పేరోల్‌పై విడుదలైనట్లు పోలీసులు కనుగొన్నారు. మరోవైపు అరుణ అరెస్ట్ కావడంతో.. ఆమె చేసిన అరాచకాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఇప్పటికే ఆమె వల్ల బాధితులుగా మారిన వారంతా పోలీసులను ఆశ్రయిస్తున్నారు. ఆ క్రమంలో అరుణపై నెల్లూరు జిల్లాలోని కోవూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయిందిఅరుణ అరాచకాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తుండడంతో.. కారు డిక్కీలో దాక్కుని పారిపోతున్న ఆమెను అద్దంకి వద్ద పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. అనంతరం ఆమెను కోర్టులో హాజరుపరచగా.. న్యాయమూర్తి 14 రోజులపాటు రిమాండ్ విధించిన విషయం విదితమే.

## నటి వేధింపుల ఆరోపణలు కాంగ్రెస్ ఎమ్మెల్యే 6 నెలలు సస్పెండ్



**కేరళ :**రాజకీయాల్లో పెను దుమారం రేపిన యువ ఎమ్మెల్యే రాహుల్ మామ్‌కూటతిల్‌పై కాంగ్రెస్ పార్టీ కీలక నిర్ణయంతీసుకుంది. లైంగిక వేధింపుల ఆరోపణలపై ఆయనను పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుంచి 6 నెలలపాటు సస్పెండ్ చేసింది. ఓ నటి చేసిన ఆరోపణలతో వివాదం చుట్టుముట్టగా, పార్టీ తొలుత తీసుకున్న చర్యగా రాహుల్‌ను యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి నుంచి తప్పించారు. అప్పుడే రాజీనామా చేయాల్సిందిగా ఆదేశించకపోయినా, ఇప్పుడు ఈ సస్పెన్షన్‌తో రాహుల్ పార్టీ సమావేశాల్లో పాల్గొనలేరు.మరింత గందరగోళ ంరాహుల్ ఆదివారం తనని తాను సమర్థించుకోవడానికి, ఆరోపణలు చేసిన అవంతికతో వాట్సాప్ చాట్‌లు, ఫోన్ సంభాషణలను విడుదల చేశాడు. వాటిలో ఉన్న వాయిస్ రాహుల్‌దే అని చెబుతోంది. కానీ, రాహుల్ దాన్ని స్పష్టంగా ఖండించలేదు. ఫోరెన్సిక్ పరీక్ష ద్వారా తన పేరు క్లియర్ చేసుకోవడానికి కూడా ప్రయత్నించలేదు. రాష్ట్ర మహిళా కమిషన్, చైల్డ్ రైట్స్ కమిషన్ ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్నాయి. మరో ఆడియో క్లిప్ బయటకు రావడంతో విషయం మరింత గందరగోళంగా మారింది.ఎమ్మెల్యేగా మాత్రం.రాహుల్ సస్పెన్షన్ నర్ణయంతో రాహుల్ పార్లమెంటరీ పార్టీ మీటింగ్‌లు, ఇతర అధికారిక సమావేశాలకు హాజరు కాలేడు. పార్టీ నాయకులు ఈ నిర్ణయంతో కొంత సమసిపోతుందని ఆశిస్తున్నారు. కానీ రాహుల్ ఎమ్మెల్యేగా కొనసాగుతారు. ఆరోపణలపై పార్టీ దర్యాప్తు ఉండదు. మరోవైపు మాజీ ఎమ్మెల్యే షానిమోల్ ఉస్మాన్, ప్రస్తుత ఎమ్మెల్యే ఉమా థామస్ లాంటి మహిళా నాయకులు అతను రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దీంతో రాహుల్‌పై ఒత్తిడి ఎక్కువైంది.రాజీనామా డిమాండ్..యువజన కాంగ్రెస్ అధ్యక్ష పదవికి రాజీనామా చేసి తన తప్పును అంగీకరించిన రాహుల్, తన నైతికతను నిలబెట్టుకోవడం ద్వారా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని ఎల్‌డీఎఫ్ కన్వీనర్ టీపీ రామకృష్ణన్ కోరారు. నైతికతను నిలబెట్టుకోవడం ద్వారా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలన్నారు. ఇదే సమయంలో ప్రతిపక్ష నేత వీడీ సతీశన్, రమేష్ చెన్నితల సహా రాహుల్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## ఎన్నికల విశ్లేషకుడు సంజయ్ కుమార్‌కు సుప్రీంకోర్టులో ఊరట



**న్యూఢిల్లీ:** రాజకీయ విశ్లేషకుడు, సీఎస్డీఎస్ మాజీ డైరెక్టర్ సంజయ్ కుమార్‌పై నమోదు అయిన వివిధ ఎఫ్ఐఆర్‌లపై దర్యాప్తును నిలిపివేయాలని సుప్రీంకోర్టు స్టే జారీ చేసింది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో మహారాష్ట్రలోని కొన్ని నియోజకవర్గాలు ఓటింగ్‌లో అవకతవకలు జరిగినట్లు ఆయన కొన్ని రోజుల క్రితం వివాదాస్పద పోస్టు పెట్టారు. ఆగస్టు 17వ తేదీన పెట్టిన ఆ పోస్టుపై పలు పోలీసు స్టేషన్‌లో కేసు బుక్ చేశారు. ఓటర్ టర్నౌట్‌లో భారీ మార్పులు చోటుచేసుకున్నాయని, రామ్‌టెక్.. దేవ్‌లాలీ నియోజకవర్గాల్లో అనూహ్యంగా ఓటర్లు 36 నుంచి 38 శాతానికి పెరిగారని, ఇక నాసిక్ వెస్ట్‌లో 47 శాతానికి, హింగ్నాలో 43 శాతానికి ఓటర్లు పెరిగినట్లు సంజయ్ కుమార్ తన పోస్టులో ఆరోపించారు.ఆ పోస్టు ఆధారంగా ఓట్ల చోరీ జరిగినట్లు విపక్షాలు ఎన్నికల సంఘంపై ఆరోపణలు చేశాయి. అయితే రెండు రోజుల తర్వాత సంజయ్ కుమార్ తన ఎక్స్‌లో ఉన్న ఆ వివాదాస్పద పోస్టులను తొలగించారు. 2024 లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల డేటాను అంచనా వేయడంతో తమ బృందం తప్పు చేసినట్లు ఆయన అంగీకరించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా తప్పుడు సమాచారం ఇవ్వాలన్న ఉద్దేశం తనకు లేదని ఆయన ఆగస్టు 19వ తేదీన క్షమాపణలు చెబుతూ ఓ పోస్టు పెట్టారు.ఎన్నికల విశ్లేషకుడు సంజయ్ కుమార్‌పై నాసిక్, నాగపూర్‌లో ఎఫ్ఐఆర్‌లు నమోదు అయ్యాయి. ప్రభుత్వం తన అధికారాలను దుర్వినియోగం చేస్తోందని సుప్రీంకోర్టును సంజయ్ ఆశ్రయించారు. చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్, ఎన్వీ అంజారియాతో కూడిన ధర్మాసనం సంజయ్ పిటీషన్‌ను స్వీకరించింది. అన్ని ఎఫ్ఐఆర్‌ల దర్యాప్తును ఆపేయాలని ధర్మాసనం స్టే ఆర్డర్ ఇచ్చింది. ఈ కేసులోనే మహారాష్ట్ర సర్కారుకు నోటీసు ఇచ్చింది. సాధారణంగా ఇలాంటి పిటీషన్లను ప్రోత్సహించమని సీజేఐ గవాయ్ అన్నారు.

## ఢిల్లీ సీఎం హత్యకు ప్లాన్ చివరి క్షణంలో అలా



**ఢిల్లీ:** గతవారం ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తా పై ఓ దుండగుడు దాడికి పాల్పడటం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ కేసులో పోలీసులు ప్రధాన నిందితుడి నుంచి కీలక విషయాలు రాబట్టారు. వాస్తవానికి ఘటన జరిగిన రోజున నిందితుడు కత్తితో దాడి చేయాలని ప్రణాళిక రచించినట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న సకారియా రాజేశ్‌భాయ్ ఖిమ్జీభాయ్ (41)ను అరెస్ట్ చేశారు. విచారణలో అతడు సంచలన విషయాలను బయటపెట్టాడు.నిందితుడు సకారియా పోలీసుల విచారణలో సీఎంపై దాడికి గల కారణాన్ని వెల్లడించాడు. తమ ప్రదేశంలో వీధి కుక్కల సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు చాలా సార్లు ప్రయత్నించినప్పటికీ.. సరైన స్పందన లేకపోవడంతో అసహనం కలిగి దాడి చేయాలని నిశ్చయించుకున్నట్లు చెప్పాడు. ఘటన రోజు కత్తితో పొడిచి చంపాలని ప్లాన్ చేసుకుని బయల్దేరాడు. కానీ, నిందితుడు సీఎం అధికారిక నివాసానికి చేరుకోక ముందు సుప్రీంకోర్టు వద్దకు వెళ్లాడు. అక్కడ భారీ భద్రతా వ్యవస్థను గమనించి తన దాడి ప్రణాళికను విరమించుకున్నానని పోలీసులకు చెప్పినట్టు తెలుస్తోంది.మరో వ్యక్తి అరెస్ట్‌సీఎంపై దాడి కేసుకు సంబంధించి గుజరాత్‌లోని రాజ్‌కోట్‌కు చెందిన తహసీన్ సయ్యద్ అనే వ్యక్తిని రెండవ నిందితుడిగా పోలీసులు గుర్తించారు. అతడు ప్రధాన నిందితుడు సకారియాకు స్నేహితుడు. ఘటన జరిగిన రోజు తహసీన్ ప్రధాన నిందితుడితో నిరంతరం సంప్రదింపులు జరిపినట్లు పోలీసులు తెలిపారు. అంతేకాదు.. ఆర్థికంగా సహాయం చేసినట్లు సమాచారం. తహసీన్ మొబైల్ ఫోన్ నంబర్ కాల్ వివరాలు, ఐపీడీఆ, యూపీఐ ద్వారా జరిగే లావాదేవీల ఆధారంగా పోలీసులు నిందితుడి పాత్రను కనుగొన్నారు.ఆగస్టు 20న సివిల్ లైన్స్‌లోని సీఎం కార్యాలయం వద్ద సీఎం రేఖా గుప్తా 'జన్ సున్వాయ్" నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముసుగులో వచ్చిన ఓ దుండగుడు హఠాత్తుగా సీఎంపై దాడికి యత్నించాడు. ఫిర్యాదుదారుడిలా పత్రాలను చేతికందిస్తూ.. కేకలు వేస్తూ ముఖ్యమంత్రిని చెంపదెబ్బ కట్టాడు. రెప్పపాటులోనే ఆమెను వెనక్కు తోసి జుట్టు గట్టిగా పట్టుకుని లాగాడు. వెంటనే భద్రతా సిబ్బంది అతడ్ని అడ్డుకుని అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడిలో సీఎం తల, చెయ్యి, భుజానికి స్వల్ప గాయాల య్యాయికాగా, దాడి నేపథ్యంలో ముఖ్యమంత్రి రేఖా గుప్తాకు ఇటీవలే జడ్ కేటగిరీ భద్రత సిబ్బంది సహా) కల్పించింది కేంద్ర ప్రభుత్వం. అయితే, తాజాగా ఆ భద్రతను ఉపసంహరించింది. మునుపటి తరహాలో ఢిల్లీ పోలీసులే సీఎం భద్రతా వ్యవహారాలు పర్యవేక్షిస్తారని అధికారిక వర్గాలు వెల్లడించాయి.

## 'ప్రజాస్వామ్యాన్ని బీజేపీ అపహాస్యం చేసింది' ఎస్-ఎస్సీ అభ్యర్థులపై లాఠీ-ఛార్జ్‌ను ఖండించిన కేజ్రీవాల్



**న్యూఢిల్లీ:** ప్రజాస్వామ్యాన్ని బీజేపీ అపహాస్యం చేసిందని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ మండిపడ్డారు. ఢిల్లీలోని రాంలీలా మైదానంలో నిరసన చేస్తున్న స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్ఎస్సీ) అభ్యర్థులపై లాఠీఛార్జ్ చేయడాన్ని సోమవారం ఆయన ఖండించారు. ఢిల్లీ సీఎం రేఖ గుప్తా నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. ఎస్-ఎస్సీ పరీక్షలో అక్రమాలకు వ్యతిరేకంగా విద్యార్థుల నిరసనలు అణగదొక్కేందుకు వారి గొంతులు నొక్కేందుకు బీజేపీ ప్రభుత్వం బలప్రయోగం చేస్తున్నదని ఆరోపించారు. నెలల తరబడి న్యాయం కోసం పోరాడుతున్న విద్యార్థులపై శనివారం రాత్రి వేళ చీకటిలో లాఠీఛార్జ్ చేశారని దుయ్యబట్టారు.కాగా, ప్రజాస్వామ్యాన్ని మాత్రమే కాకుండా మొత్తం వ్యవస్థను బీజేపీ అపహాస్యం చేసిందని అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. 'బీజేపీ నియంతృత్వం, దుండగులు పాలన చూడండి. దేశంలో బహిరంగ దుండగులు రాజ్యమేలుతున్నారు. బీజేపీని ప్రశ్నించే వారిపై లాఠీఛార్జ్ ద్వారా నోరు మూయి స్తున్నారు. ఎవరినైనా అరెస్టు చేసి జైలులో పెట్టవచ్చు. ఏ చట్టాన్నైనా వారు కోరుకున ్నప్పుడల్లా మార్చవచ్చు. బీజేపీకి ఓటు వారి ఓటు తొలగించవచ్చు' అని ఎక్స్ పోస్ట్‌లో విమర్శించారు.

## ఈడీ దాడుల్లో పారిపోయేందుకు ప్రయత్నించిన ఎమ్మెల్యే అరెస్టు



**కోల్‌కతా:** పశ్చిమబెంగాల్ స్కూల్ రిక్రూట్‌మెంట్ స్కామ్ కు సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో తృణమూల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే జిబాన్ కృష్ణ సాహా ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సోమవారంనాడు అరెస్టు చేసింది. ఈడీ దాడుల సమయంలో ముర్షిదాబాద్‌లోని తన నివాసంలో జిబాన్ సాహా ఉన్నారు. ఈడీ ప్రశ్నిస్తుండగా ఆయన గోడ దూకి పారిపోయేందుకు ప్రయత్నించారు. దీంతో సీఆర్‌పీఎఫ్ సిబ్బంది ఆయనను పట్టుకుంది. ఐదుగురు ఈడీ అధికారులు ఆయనపై వరుస ప్రశ్నలు గుప్పించారు. ఒకదానికొకటి పొంతనలేని సమాధానాలు ఇవ్వడంతో పోలీసులు ఆయనను అరెస్టు చేశారు.డ్రైనేజీ నుంచి మొబైల్ స్వాధీనంఇంటరాగేషన్ నుంచి తప్పించుకునే సమయంలో జిబాన్ సహా తన మొబైల్‌ను మురుగు కాలువలోకి విసిరేయడంతో దానిని ఈడీ టీమ్ స్వాధీనం చేసుకుంది. ఎస్-ఎస్‌సీ రిక్రూట్‌మెంట్ స్కామ్‌కు సంబంధించి తాజాగా ఈడీ రాష్ట్రవ్యాప్తంగా గాలింపు చర్యలు చేపట్టింది. కోల్‌కతా సహా పలు జిల్లాలో ఉదయం నుంచి గాలింపు చర్యలు కొనసాగిస్తోంది. ముర్షిదాబాద్, బీర్భూమ్ జిల్లాలకు టీమ్‌లను పంపింది. జిబాన్ సన్నిహితుల ఇళ్లపై కూడా దాడులు జరిపింది. సాహా, ఆయన సన్నిహితుల వద్ద కీలకమైన సాక్ష్యాలు, లావాదేవీలకు సంబంధించిన డాక్యుమెంట్లు ఉండొచ్చని ఈడీ అనుమానిస్తోంది. ఇంతకుముందు కూడా అరెస్టయిన సాహాటీచర్ రిక్రూట్‌మెంట్ అవినీతి కేసులు బుర్వాన్ ఎమ్మెల్యే సాహా గతంలో అరెస్టయ్యారు. 2023 ఏప్రిల్ 17న ఆయన అరెస్టు కాగా, 2024లో బెయిలుపై విడుదలయ్యారు. ప్రస్తుతం సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఆయన బెయిలుపై బయట ఉన్నారు. టీచర్ రిక్రూట్‌మెంట్ స్కామ్‌లో సీబీఐ కూడా ఆయనను గతంలో అరెస్టు చేసింది. ఆ తర్వాత సుప్రీంకోర్టు నుంచి బెయిలు పొందారు. ఈసారి ఈడీ ఆయనను అరెస్టు చేసింది.

## రాష్ట్రపతి నిజంగా ప్రధానితో రాజీనామా చేయించగలరా: అసదుద్దీన్ ఒవైసీ



**న్యూఢిల్లీ:** రాష్ట్రపతి నిజంగా ప్రధానమంత్రితో రాజీనామా చేయించగలరా? అని ఏఐఎంఐఎం చీఫ్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ప్రశ్నించారు. ప్రధాని, ముఖ్యమంత్రి, మంత్రుల తొలగింపు బిల్లులను ఆయన తప్పుపట్టారు. మంత్రి మండలి సలహాల ద్వారా మాత్రమే రాష్ట్రపతి మార్గనిర్దేశం చేస్తారని రాజ్యాంగం చెబుతున్నదని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రధానిని తొలగించడానికి ప్రతిపాదిత చట్టం రాష్ట్రపతికి ఆ అధికారం ఇస్తుందా? అని పీటీఐతో అన్నారు. 'ఏ రాష్ట్రపతి అయినా ప్రధానమంత్రిని రాజీనామా చేయిస్తారా?' అని నిలదీశారు.కాగా, రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలపై కూడా అసదుద్దీన్ ఒవైసీ ఆందోళన వ్యక్తం చేశారు. నలుగురు లేదా ఐదుగురు రాష్ట్ర మంత్రులను అరెస్ట్ చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించుకుంటే, ఆ రాష్ట్ర ప్రభుత్వం స్వయంగా పడిపోతుందని అన్నారు. 'రాష్ట్రాలకు స్వాతంత్ర్యం ఎక్కడ ఉంటుంది? వారిని నియంత్రించేది మీరే అవుతారు. నలుగురు లేదా ఐదుగురు మంత్రులను అరెస్టు చేస్తే ప్రభుత్వం పడిపోతుంది' అని కేంద్రంపై మండిపడ్డారు.మరోవైపు రాజ్యాంగంలో పేర్కొన్న అధికారాల విభజన సూత్రాన్ని ఈ బిల్లులు ఉల్లంఘిస్తాయని, ప్రభుత్వాన్ని ఎన్నుకునే ప్రజల హక్కును దెబ్బతీస్తాయని ఒవైసీ ఆందోళన వ్యక్తం చేశారు. 'ఈ ప్రభుత్వం పోలీసు రాజ్యాన్ని సృష్టించాలని నిశ్చయించుకున్నది. ఎన్నికైన ప్రభుత్వానికి చరమగీతం పాడుతుంది' అని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ఆయన దుయ్యబట్టారు. ఆ పార్టీ నిజంగా నైతికత గురించి మాట్లాడుతుంటే అరెస్టైన నేత కేంద్ర ప్రభుత్వ పక్షంలో చేరకూడదన్న చట్టం కూడా చేయాలని డిమాండ్ చేశారు.

## ట్రంప్ టారిఫ్‌లపై పీఎంఓ కీలక సమావేశం



**న్యూఢిల్లీ:** రష్యా నుంచి చమురు కొనుగులో చేస్తోందనే కారణంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై విధించిన 50 శాతం టారిఫ్‌లు ఈనెల 27 నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ నేపథ్యంలో టారిఫ్‌ల వల్ల భారత్ ఎగుమతులపై ఎలాంటి ప్రభావం పడనుందో చర్చించేందుకు ప్రధానమంత్రి కార్యాలయం లో మంగళవారంనాడు అత్యున్నత స్థాయి సమావేశం జరుగనుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోది ప్రధాన కార్యదర్శి ఈ సమావేశానికి నేతృత్వం వహించనున్నారు. భారత్‌పై ప్రస్తుతం 25 శాతం టారిఫ్‌లు అమలవుతుండగా, బుధవారం నుంచి అదనంగా విధించిన 25 శాతం సుంకాలు అమల్లోకి రానున్నాయి. ఈ క్రమంలో మంగళవారంనాడు జరుగనున్న అత్యున్నత స్థాయి సమావేశానికి ప్రాధాన్యత ఏర్పడింది.ప్రధానమంత్రి నరేంద్ర మోది ఇప్పటికే భారత్ ఎగుమతులపై టారిఫ్‌ల ప్రభావం ఏ మేరకు ఉండనుందనే దానిపై ఎగుమతిదారులు, ఎగుమతుల ప్రోత్సహక మండళ్లతో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ చర్చలు జరుపుతోంది.టారిఫ్‌ల ప్రభావం తీవ్రంగా ఉండే కొన్ని రంగాలకు ప్రోత్సహకాలు ఇచ్చేలా విధానపరమైన నిర్ణయాలు తీసుకోవాలనే ఆలోచనలో కేంద్రం ఉంది. అయితే ఎమెర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారెంటీ స్కీమ్ (ఈసీఎల్‌జీఎస్)ను అందుబాటులోకి తేవాలని ఎగుమతిదారులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.కాగా, కొలేటరల్ సపోర్ట్‌తో కూడిన సెక్టార్-స్పెసిఫిక్ క్రెడిట్ లైన్స్ వల్ల మైక్రో సంస్థలకు ఉపయుక్తంగా ఉంటుందని ఒక అధికారి పేర్కొన్నారు. లిక్విడిటీ ఒత్తిళ్లను సరళతరం చేసేందుకు క్లస్టర్ బేస్డ్ వర్కింగ్ క్యాపిటల్ ఫండ్స్ విషయాన్ని కూడా కేంద్రం పరిశీలిస్తోందని చెప్పారు. ఎగుమతి ఆధారిత యూనిట్లు, చిన్న, మధ్యతరహా సంస్థలు (ఎస్ఎంఈ) ప్రభుత్వ వ్యూహరచనలో ఇప్పటికీ కీలకంగానే ఉన్నాయి.

## పాకిస్థాన్‌కు వరద వార్నింగ్ ఇచ్చిన ఇండియా



**న్యూఢిల్లీ:** తావీ నదిలో వరదలు వచ్చే ప్రమాదం ఉన్నట్లు పాకిస్థాన్‌కు ఇండియా వార్నింగ్ ఇచ్చింది. ప్రస్తుతం పెహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో ఇండో, పాక్ మధ్య సింధూ నదీ జలాల ఒప్పందం నిలిపివేతలో ఉన్న విషయం తెలిసిందే. తావీ నది పరివాహక ప్రాంతంలో వరదలు వచ్చే అవకాశం ఉన్నట్లు పాకిస్థాన్‌కు సమాచారం చేరవేసినట్లు ఓ కథనం ద్వారా తెలిసింది. అయితే ఈ పరిణామానికి చెందిన అధికారిక సమాచారం లేదు. సాధారణంగా వరదలకు చెందిన వార్నింగ్.. సింధూ జలాల కమీషనర్ చూసుకుంటారు. మే నెలలో రెండు దేశాల మధ్య ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితుల తర్వాత తొలిసారి ఇండియా, పాక్ కాంటాక్ట్ అయినట్లు తెలుస్తోంది. ఇస్లామాబాద్‌లో ఉన్న భారతీయ హై కమీషన్‌కు అలర్ట్ అంశాన్ని చేరవేశారు. భారత్ ఇచ్చిన సమాచారం ఆధారంగా పాకిస్థాన్ అధికారులు స్థానికులకు వరద వార్నింగ్ ఇచ్చారు.

## సరిహద్దుల్లో పాక్ డ్రోన్లు బలగాలు అప్రమత్తం



**శ్రీనగర్:** జమ్మూకశ్మీర్ లోని పూంచ్ జిల్లాలో నియంత్రణ రేఖ వెంబడి పాక్ డ్రోన్లు కలకలం సృష్టించాయి. ఆదివారం రాత్రి సరిహద్దు ఆవల 6 డ్లోను ఎగురుతూ కనిపించడంతో భద్రతా దళాలు అప్రమత్తమయ్యాయి. రాత్రి 9.15 గంటలకు డ్రోన్ల కదలికలు మెంథార్ సెక్టార్‌లో కనిపించాయని, డ్రోన్లు వెంటనే అడ్డుకునేందుకు వీల్లేనంత ఎత్తులో ఎగురుతూ, కొద్ది నిమిషాలకే పాక్ భూభాగంలోకి వెళ్లిపోయాయని అధికారులు తెలిపారు.నిఘా కోసం ఈ డ్రోన్లను ప్రయోగించి ఉండవచ్చని అనుమానిస్తున్న భద్రతా దళాలు సోమవారం సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి. డ్రోన్లతో ఆయుధాలు, మాదకద్రవ్యాలను జారవిడిచి ఉండచ్చనే కోణంలోనూ దర్యాప్తు చేస్తున్నాయి.ఇటీవల కాలంలో పాకిస్థాన్ అక్రమ కార్యకలాపాలకు డ్రోన్ల వాడకం పెరిగింది. స్మగ్లింగ్ కార్యకలాపాలు కొనసాగిస్తూ, ఆయుధాలు, పేలుడు పదార్థాలు, నార్కోటిక్స్‌ను భారత భూభాగంలోకి జారవిడుస్తోంది. సరిహద్దు చొరబాట్లు, ఉగ్రవాదాన్ని ఎదుర్కొంటున్న భద్రతా బలగాలకు దాయాది దేశం చర్యలు కీలక సవాళ్లుగా మారుతున్నాయి. గత మూడు రోజుల్లో పాక్ డ్రోన్లు కనిపించడం ఇది రెండోసారి. దీనికి ముందు జమ్మూలోని గజాన్సూ ఏరియాలో ఒక డ్రోన్‌ను స్థానికులు గుర్తించారు. అయితే ఎలాంటి సామగ్రిని జారవిడచకుండా కాలంలో పాకిస్థాన్ అక్రమ కార్యకలాపాలకు డ్రోన్ల డ్రోన్ వెనక్కి వెళ్లిపోయిందని చెబుతున్నారు.ప్రోత్సాహకాలుడ్రోన్ల స్మగ్లింగ్ ముప్పును ఎదుర్కోవడంలో ప్రజలను భాగస్వాములను చేస్తూ జమ్మూకశ్మీర్ పోలీసులు రూ.3 లక్షల రివార్డును కూడా ప్రకటించారు. డ్రోన్లు కనిపించినట్టు విశ్వసనీయమైన సమాచారం ఇచ్చిన వారికి ఈ రివార్డు ఇస్తారు. గత ఏడాది ఫిబ్రవరిలో తొలిసారి ఈ ప్రోత్సహకాలను ప్రకటించారు.

# ఆర్థిక దివాళా పై ఎన్నాళ్లీ మౌనం !

ఉద్యోగలుకు ఒకటో తారీఖున జీతాలు ఇవ్వడమే ప్రభుత్వ సక్సెస్‌గా భావిస్తున్నారు. పెన్షన్లు ఇవ్వడం, ఇంటింటికీ తిరి రేషన్ కార్డులు, రేషన్ ఇవ్వడం కూడా ఘనతగా భావిస్తున్నారు. గ్రామాల్లో స్థానిక సంస్థలు, అధికారులు, సర్పంచ్, వార్డుమెంటర్లు చేయాల్సిన పనులను మంత్రులు, ముఖ్యమంత్రులు చేపట్టడం సిగ్గుచేటు. అడ్డోగోలుగా కిలో కూపాయికి సన్నబియ్యం, పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు, తల్లికి వందనం, ఆరోగ్యశ్రీలు వంటివన్నీ పెట్టి సమాజాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు. ప్రజలను చేతగాని వాళ్లుగా తయారుచేసి, కేవలం ఓట్లు వేసే యంత్రాలుగా మారుస్తున్నారు. దీంతో ఆస్పత్రాలు, స్కూళ్ల అభివృద్ధి లేకుండా పోయింది. రోడ్లు వేయడం లేదు. అభివృద్ధి పనులకు ఖర్చు చేయాల్సిన ప్రజల డబ్బును పాలకులు దుబారాచేసేస్తున్నారు. మోడీ మొదలుకుని చంద్రబాబు,రేవంత్ వరకు ఇదే చేస్తున్నారు. ఇలా ఉచిత పథకాలు రాష్ట్రాల ఆర్థిక పరిస్థితిని దివాళా తీస్తున్నా..ఎవరు కూడా ప్రశ్నించడం లేదు. ఎందుకిలా అని నిలదీయడం లేదు. లబ్ది పొందుతున్న వారు ఎలాగూ ప్రశ్నించరు. ఉచిత పథకాల అమలును ఎంతవరకు విచారించ వచ్చన్న చర్చ జరగాలి. అభివృద్ధి పనులు, మౌలిక వసతులను పక్కనపెట్టి కేవలం ఉచిత పథకాల కోసం డబ్బు ఖర్చుపెట్టడాన్ని మెజార్టీ ప్రజలు తప్పుపడుతున్నారు. ఏది ఉచితం ఏది ప్రజల అభ్యున్నతి కోసం అమలుచేస్తున్న పథకం అని చెప్పడం నిజంగానే కష్టం. వృత్తిచేసుకునే వారికి అవసరమైతే వారు వ్యాపారాలు చేసుకోవడానికి, పనులు చేసుకోవడానికి బ్యాంకుల ద్వారా ఆర్థిక చేయూతను అందించాలి. గ్రామీణ ప్రాంతాల్లో పేదరికంలో మగ్గేవారి జీవనోపాధులు ఆ చిన్న పరికరాలపైనే ఆధారపడి ఉంటాయి. అలాంటివి ఇవ్వడంవల్ల వారి జీవితంలో పెద్ద మార్పు కనిపిస్తుంది. అయితే ఆర్థిక పరిస్థితులను తెలుసుకోకుండా అమలు చేసే వాగ్దానాలను అనుమతించకూడదని రాజకీయ పార్టీలు గుర్తించాలి. అలాగే ఉచిత పథకాలు అన్నవి పూర్తిగా ప్రభుత్వాల విచక్షణాధికార పరిధిలోని అంశమని చెప్పడానికి వీల్లేదు. ఏ రాష్ట్రమైనా ఉచిత పథకం అమలు చేస్తుంటే ప్రజలు కూడా వద్దని అనలేరు. ఉచిత పథకాలు అమలు చేయకూడదని కేంద్రం చట్టం చేస్తే..అది చట్టబద్దత కు లోబడి ఉండాల్సి వస్తుంది కనుక జాతీయస్థాయిలో దీనిపై చర్చించాలి. అధికారంలోకి వచ్చిన పార్టీ అమలుచేసే ఉచిత పథకాల గురించి ఆర్థిక సమర్థత కూడా ముఖ్యం. అదేపనిగా అప్పులు చేస్తూ పథకాలు అమలు సమంజ సమా కాదా అన్నదే ముఖ్యం. అప్పుడే అభివృద్ధి అన్నది ముందుకు సాగుతుంది. రేపటి తరం భవిష్యత్ కూడా ముఖ్యమన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకుని పథకాలను సమీక్షించాలి. చర్చించాలి. అప్పుడే అభివృద్ధికి నిధుల కనుక ఆ దిశగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసే సంకల్పంతో ముందుకు సాగాలి. విపక్షాలకు కూడా ఓట్లు కావాలి గనక ప్రశ్నించడం లేదు. ఇక పన్నులు కట్టేవారు కూడా ప్రశ్నించడం లేదు. మేధావులు కూడా నిలదీయడం లేదు. ఇలా అయితే రాజకీయ పార్టీలు ఓట్ల వేటలో చేస్తున్న పథకాలు, పందేరాలతో రాష్ట్రాలు అప్పులో ఊబిలో కూరుకుపోతున్నాయి. వడ్డీలకే వేలకోట్లు తగలేస్తున్నారు. ఇప్పటికే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు దివాళా అంచున ఉన్నాయి. రాజకీయ పార్టీల ఉచిత పథకాల హామీలపై సుప్రీంకోర్టు గతంలోనే కీలక వ్యాఖ్యలు చేసింది. అయినా రాజకీయ పార్టీలు దేశ ఆర్థిక వ్యవస్థను, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగడం లేదు. సరికదా ఇబ్బడిముబ్బడిగా అప్పులు చేసి పథకాలను అమలు చేస్తున్నారు. పందేరం పథకాలు అన్నీ కూడా ఆర్థిక దివాళాకు హేతువు కాగలదు. ఎపిలో అయితే దానకర్ణుడిలా గత సిఎం జగన్ పథకాలను ప్రకటిండం, నగదు



బదిలీలు చేపట్టడం నిత్యకృత్యంగా మార్చుకున్నారు. దీంతో ఎపి అప్పులకప్పగా మారింది. ఇలాంటి పథకాలకు ఎక్కడో ఒకచోట చెక్ పడాల్సింది. డబ్బులు పంచే పథకాల బదులు అభివృద్ధి పథకాలపై దృష్టి సారించాలి. ఇబ్బడి ముబ్బడిగా డబ్బులను నేరు గా ఓటర్లకు బదిలీ చేసే ప్రక్రియను ఆపకుంటే దేశం ఆర్థికంగా దివాళా తీస్తుంది. అభివృద్ధి కుంటుపడుతుందని గుర్తించాలి. డబ్బులు పంచడమే అభివృద్ధి అంటూ చేస్తున్న ప్రకటనలకు ఇకనైనా చెల్లు చీటీ చెప్పాలి. ఉచిత పథకాలు, నగదు బదిలీలు, పేదలపేరుతో చేసే పందేరాల విషయంలో సమతుల్యం పాటించాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు గతంలోనే అభిప్రాయపడింది. మనమంతా అత్యున్నత న్యాయస్థానానికి గౌరవం ఇవ్వాలి. ప్రజాస్వామ్య దేశంలో ఒక అంశంపై చర్చించి చివరకు నిర్ణయం తీసుకోవాల్సింది పార్లమెంటేనని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఆనాటి చీఫ్ జస్టిస్ ఎన్.వి. రమణ పునరుద్ఘాటించిన నేపథ్యంలో దీనిపై పార్లమెంట్ విస్తృతంగా చర్చించాలి. ఏది ఉచితమో ఏది అనుచితమో చర్చించేందుకు విస్తృత ప్రజాభిప్రాయం సేకరించాలి. గ్రామస్థాయి వరకు వివిధ రాజకీయ పార్టీలు చేస్తున్న పందేరాలపై చర్చ చేయాలి. ప్రజలు కూడా నిర్భయంగా చర్చించాలి. రాజకీయ పార్టీలు, మేధావులు, ప్రజలు, ఆర్థిక నిపుణలు ఎవరికి వారు తమ స్థాయిలో చర్చించి ఏది ఉచితమో..ఏది అనుచితమో..ఏది అవసరమో అన్నది చర్చచేయాలి. విపక్షాలు కూడా ఉచితాలను ప్రకటించి ఓట్లు పొందాలన్న కక్కుర్తిలో పడి ఏదిపడితే అదే అన్నట్లుగా హామీలు గుప్పిస్తున్నారు. ఉచితాలు ఎంతవకు అవసరమో అన్నది ప్రజలే సరైన నిర్ణయం తీసుకోవాలి. ఉచితంగా డబ్బులు అందుతున్నాయి గదా అనుకుంటే..పన్నుల రూపంలో మన జేబులు దోచేస్తున్న తీరును గుర్తించడం లేదు. తాము కష్టపడి పన్నుల రూపంలో కడుతున్న డబ్బులను ఉచితం పేరుతో ఇష్టానుసారంగా పంచిపెడుతూ రాజకీయ లబ్ది పొందుతున్న పార్టీలను దూరం పెడితే అసలు సమస్యే రాదు. ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకోకుండా రాజకీయ పార్టీలు అమలు చేసే ఉచిత పథకాలను నియంత్రించేలా కేంద్ర ఎన్నికల సంఘం కూడా ఏదో నిర్ణయం తీసుకోవాలి. చట్టబద్దంగా ఇలాంటి ఉచిత పథకాలపై నియంత్రణకు దిగాలి. లేకుంటే పాలన అంటే పంచడం అన్నదే పనిగా పెట్టుకో గలరు. పార్లమెంటులో చర్చ చేసి ఉచిత పంపకాలపై ఆంక్షలు విధించాలి. దేశ ఆర్థిక పరిస్థితులు, ప్రజల సంక్షేమం గురించి ఆసక్తి ఉన్నవారు వీటిని దృష్టిలో ఉంచుకొని సూచనలు చేయాల్సిన సమయం ఆసన్న మైంది. ఉచిత పథకాలపై దేశవ్యాప్తంగా చర్చ మొదలు పెట్టాల్సి ఉంది. ఈ విషయాల గురించి ప్రస్తావించడం ద్వారా దేశంలో ఓ అవసరమైన చర్చకు ఇప్పుడు నాంది పలకాలి. అయితే చర్చలకు దూరంగా ఉంటున్న మోడీ ప్రభుత్వం ఈ విషయంలోనూ చర్చకు ముందుకు వస్తుందన్న అవకాశం లేదు. కానీ ఇప్పటికీ నిజాయితీగా ఉన్న నేతలు దీనిపై చర్చ చేస్తే మంచిది. పార్లామెంట్ అని చూడకుండా చట్టసభల్లో రాష్ట్రాలు చర్చించాలి. ప్రజల్లో నేతలు చర్చించాలి.

# బిజెపిలో కొత్తతరానికి ప్రాధాన్యం

## రాంమాధవ్‌కు అవకాశ దక్కేనా

**న్యూఢిల్లీ,ఆగస్ట్25:** భారతీయ జనతాపార్టీ ఇప్పుడు కొత్త రూపు సంతరించుకుంటోంది. నవతరం ముందుకు రావడంతో సిద్దాంతపరమైన నిబద్దతలకు అవకాశం లేని కొత్త తరం దూసుకు వస్తోంది. అధికారమే పరమావధిగా ఇందులోని నేతలు ఆరాటపడుతున్నారు. అధికారం చేపట్టిన గత పదకొండేళ్లుగా మోడీ ద్వయం ఇక పార్టీలో తమకు తిరుగులేని విధంగా చేసుకున్నారు. విధాన నిర్ణయాలన్నీ ఇప్పుడు కేవలం మోడీ ద్వంయం కనుసన్నల్లోనే సాగుతున్నాయి. ఈ క్రమంలో ఉపరాష్ట్రపతి పదవికి అనూహ్యంగా రాధాకృష్ణన్ ఎంపిక చేశారు. ఇదో రకంగా ఆర్‌ఎస్‌ఎస్ కనుసన్నల్లో జరిగిన వ్యవహారంగా చూడాలి. అలాగే ఇప్పుడు బిజెపి అధ్యక్ష బాధ్యతలు ఎవరికి కట్టబెడతార్నది చూడాలి. మోడీ అనుయాయులకా లేక, పార్టీని నమ్ముకున్న వారికా అన్నది తెలియాలి. ఇష్టపికే అధ్యక్ష పదవిని పూర్తి చేసుకున్న నడ్డా స్థానంలో ఎవరన్నది తేలడం లేదు. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల కారణంగా నడ్డాను కొనసాగించారు. రాధాకృష్ణన్ లాగా ఇప్పుడు కొత్త తరం ఎవరైనా వస్తారా అన్న చర్చ సాగుతోంది. తెరవెనక్కి పోయిన రాంమాధవ్ లాంటి వారిని మళ్లీ ముందుకు తీసుకుని వస్తారా అన్న చర్చ కూడా సాగుతోంది. ఆయన సమకాలీన వ్యవస్థలపై బాగా పట్టు ఉండడంతో పాటు, ఆర్‌ఎస్‌ఎస్ మనిషి. అయితే ఏదైనా మోడీ ద్వయంను కాదని ఏ ఒక్క నిర్ణయం కూడా జరగడం లేదు. అంతేగాకుండా పాతతరం నేతలకు మెల్లగా ఉద్వాసన పలికారు. ఈ క్రమంలో ఇప్పటికే అద్వానీ ఇంటికే పరిమితం అయ్యారు. ఆయనకు కనీసం రాష్ట్రపతి పదవి కూడా కట్టబెట్టకుండా కక్ష తీర్చుకున్నారు. అలాగే మురళీమనోహర్ జోషి, సుమిత్రా మహాజన్ లాంటి వారు దూరంగా ఉన్నారు. సుష్మాస్వరాజ్, అరుణ్ జైట్లీ లాంటి వారు గతించారు. ఉపరాష్ట్రపతిగా పదవీ




విరమణ చేయడంతో వెంకయ్య నాయుడు ఇక పార్టీ కార్యకలాపాల్లో పాల్గొన లేకుండా అయ్యారు. ఇక మిగిలిందల్లా..రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీలు మాత్రమే. ఇప్పటికే శతృఘ్ను సిన్హా, యశ్వంత్ సిన్హాలు బయటకు పోయారు. అరుణ్ శౌరి లాంటి వారు అడ్రస్ లేదు. మధ్యప్రదేశ్ సిఎం శివరాజ్ సింగ్ చౌహాన్‌కు కూడా కేంద్ర పార్టీలో ప్రమేయం లేకుండా పోయింది. ఈ క్రమంలో రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీలు ఈ దఫా వరకు మంత్రులుగా కొనసాగుతారు. తరవాత వీరు కూడా పార్టీకి దూరం కావడం ఖాయమని గుర్తించాలి. ఇప్పటికే పార్టీలో వీరికి పెద్దగా ప్రాధాన్యం లేదు. ఈ క్రమంలో పార్టీ పునర్వ్యవస్తీకరణ తీరు చూస్తే మనకు వారి వ్యూహం అర్థం కాగలదు. దేవేంద్ర ఫడ్నవీస్‌కు స్థానం కల్పించడం మహారాష్ట్ర ప్రాధాన్యత తెలియచెబుతోంది. రాష్ట్రస్థాయిని దాటి వేగంగా జాతీయ స్థాయికి ఎదిగిపోతున్న యోగి ఆదిత్యనాథ్‌కు అడ్డుకట్టవేయాలంటే మరో ఠాకూర్ నాయకుడు ఉండాల్సిందే కదా అని కొందరు అంటున్నారు. పార్టీలోని మిగతావారంతా మోదీ, అమిత్ షా తరువాతేనని ఈ మార్పు చేర్పులతో స్పష్టం చేయదల్చుకున్నారు. ఆయా రాష్ట్రాల్లో పార్టీ రాజకీయ ప్రయోజనాలను నిలబెట్టు కుంటూనే పార్టీలో తమ పట్టును మోడీ, అమిత్ షాలు నిలుపుకున్నారు. కర్ణాటక నుంచి యడియూరప్పను కేంద్ర కమిటీలోకి తీసుకున్నారు. అలాగే, మధ్యప్రదేశ్ చౌహాన్‌ను తప్పించే క్రమంలో కేంద్రమంత్రి మంత్రి మండలిలోకి తీసుకున్నారు. పార్టీకి కొత్తరక్తం అవసరం కంటే, పాతతరాన్ని వదిలించుకొనే లక్ష్యం కనిపిస్తోంది. యూపిలో యోగి ఆదిత్యనాథ్ విజయంతో, రేపు మోదీ వారసుడుఉ అంటూ ప్రచారం సాగింది. ఈశాన్యం నుంచి శర్బానంద్ సోనోవాల్ ఎంపిక వెనుక కూడా రాజకీయాలు ఉన్నాయి. సోనోవాల్‌కు స్థానం కల్పించడమంటే అసోం సిఎం శర్మను హద్దుల్లో ఉంచడం కోసమే అని అర్థం చేసుకోవాలి. ప్రతీ ఎన్నికనూ ఓ మహాయుద్ధంగా భావించే మోడీ ద్వయం ఇప్పుడు బిజెపి అధ్యక్షుడిని ఎన్నుకోవడంలో ఎవరిని తెరపైకి తెస్తారన్నది చూడాలి.

# ఓటరుతో ఆధార్ నమోదు చేయాలి

## ● బోగస్ ఓట్ల ఏరివేత పక్కాగా సాగాలి




**న్యూఢిల్లీ,ఆగస్ట్25:** ఓటర్‌ను ఆధార్‌తో నమోదు చేయించే ప్రక్రియ జరక్కపోవడం, దానిని తప్పనిసరి చేయక పోవడంతో ఓటర్ల జాబితా ఎప్పుడూ గందరగోళానికి, విమర్శలకు గురవుతోంది. బీహార్ వ్యవహారంలో ఇది విమర్శలకు దారితీసింది. ఓట్ల నమోదు, తొలగింపు ప్రక్రియ అభిసు పాలయ్యింది. చివరకు సుప్రీం జోక్యం చేసుకునే పరిస్తితి వచ్చింది. విపక్షాలు ఆందోళనతో పార్లమెంట్‌ను స్తంభించ చేశాయి. ఈ క్రమంలో పక్కా ఓటరు నమోదు ప్రక్రియ అన్నది సవాల్‌గా తీసుకోవాలి. గతంలో ప్రతి ఒక్కరి ఫోన్‌లకు ఆధార్ నమోదు కోసం మెసేజ్‌లు వచ్చాయి. దీంతో ఓటరు కార్డుతో ఆధార్ నమోదు ద్వారా బోగస్ ఓట్లను అరికట్టాలని అధికారులు నిర్ణయించారు. ఒక వ్యక్తి ఒకే ఓటు హక్కు ఉండాలనేది ఎన్నికల కమిషన్ నిబంధన మేరకు ఆధార్ నమోదుకు చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించినా అది ముందుకు సాగలేదు. ఓటరు జాబితాను పక్కాగా రూపొందించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపినా, బీహారల్‌లో విమర్శల పాలయ్యింది. ఫొటో సిమిలర్ ఎంట్రీస్ సాఫ్ట్‌వేర్ ద్వారా డబుల్ ఓట్లు కలిగిన వారిని గుర్తించి జాబితాను రూపొందించవచ్చు. జాబితా సిద్ధం కాగానే జిల్లా కలెక్టర్‌కు సమాచారం ఇచ్చి వాటిని తొలగించేయాలి. ఇలా ప్రతి జిల్లాలో చర్యలు చేపట్టడం ముఖ్యం. దేశం యావత్తూ ఓట్ల నమోదు,ఆధార్ అనుసంధాన ప్రక్రియ కొనసాగితే పంచాయితీ ఉండదు. చాలామంది నివాసాలు మారడంతో రెండు, అంతకుమించి చోట్ల ఓటుహక్కు ఉంటోంది. కొంతమంది పిల్లల చదువు, ఉద్యోగరిత్యా పట్టణాల్లో నివాసం ఉంటున్నారు. సొంత గ్రామాల్లో ఓటు హక్కుతో పాటు నివాసం ఉంటున్నచోట సైతం వీరు ఓటు హక్కు వినియోగంచు కుంటున్నారు. దీంతో గ్రామ పంచాయతీ ఎన్నికలతో పాటు మున్సిపాల్టీ ఎన్నికల్లో సైతం ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు. ఇలాంటి వాటిని నివారించడానికి ఎన్నికల సంఘం శ్రీకారం చుట్టాలి. ఫొటో సిమిలర్ ఎంట్రీస్ సాఫ్ట్‌వేర్‌తో ఇటువంటి వాటికి చెక్ పెట్టే అవశం ఉంది. రెండు చోట్ల ఒకే ముఖ కవలికలు ఉంటే కొత్తగా వచ్చిన సాంకేతిక పరిజ్ఞానంతో అధికారులు వీరిని గుర్తించవచ్చన్నారు. ఇలా రెండుచోట్ల ఓటుహక్కు ఉన్న వారందరినీ గ్రామాలు, వార్డుల వారీగా గుర్తించవచ్చు. ఇలా రెండేసి ఓటరు జాబితాలో ఉన్న వారిని ఒక చోట ఓటు హక్కు తొలగించేందుకు ఏర్పాట్లు చేయాలి. అలాగే ఇతరరాష్టాల్లోక్రూడా ఓటుహక్కు వినియోగించుకునేందుకు ఎలాంటి అవకాశం లేకుండా అధికారులు పక్కాగా చర్యలు తీసుకోవాలి. ఓటరుకార్డు ఉన్న వారు ఫారం-6లో పూర్తి వివరాలు నింపి సంబంధిత బీఎల్‌వోలకు అందజేస్తే వాటిని క్రోడీకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. నమోదు చేసిన వెంటనే ఓటరు ఫోన్‌కు మెసేజ్ వస్తుంది.

# భారత్ అమెరికా రాయబారిగా సెర్గియో గోర్

## భారత్‌తో గిల్లి కజ్జాలు కోరుకుంటున్న ట్రంప్

**న్యూఢిల్లీ,ఆగస్ట్25:** భారత్‌తో గిల్లి కజ్జాలనే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కోరుకుంటున్నారు. సుంకాల పెంపు, వీసాలపై కఠిన నిబంధలను ఇలా ఒక్కో చర్య ట్రంప్ భారత వ్యతిరేకతను చాటాయి. తాజాగా మరో దుందుడుకు చర్యకు పూనుకున్నారు. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయాలు భారత్-అమెరికా సంబంధాలను తీవ్రస్థాయిలో దెబ్బతీస్తున్నాయి. తాజాగా అత్యంత వివాదాస్పదమైన వ్యక్తుల్లో ఒకరైన సెర్గియో గోర్‌ను భారత్ అమెరికా రాయబారిగా, దక్షిణ, మధ్య ఆసియాలో పర్యవేక్షకుడిగా నియమించడం దౌత్యవర్గాలను షాక్‌కు గురిచేసింది. ఒకప్పుడు భారత్ తీవ్రంగా వ్యతిరేకించిన పనినే ట్రంప్ బలవంతంగా చేశారు. 38 ఏళ్ల గోర్‌పై ట్రంప్‌నకు విపరీతమైన నమ్మకం ఉంది. ఇతడు చెప్పిన మీదటే నాసా చీఫ్ నియామకాన్ని చివరి నిమిషంలో మార్చేశారు. 2009లో బరాక్ ఒబామా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో కూడా భారత-పాక్-అఫ్గానిస్థాన్‌ను ఒకే పాలసీ కిందకు తెచ్చేందుకు యత్నించారు. నాడు రిచర్డ్ హోల్‌బ్రూక్‌ను ఈ ప్రాంతం మొత్తానికి ప్రత్యేక రాయబారిగా నియమించారు. అయితే.. నాటి భారత విదేశాంగ మంత్రి ప్రణబ్ ముఖర్జీ దీనిపై అమెరికా రాయబారి డేవిడ్ మల్‌ఫోర్డుకు తమ అభ్యంతరం వ్యక్తంచేశారు. ఈ చర్య భారత్‌కు ఆమోదయోగ్యం కాదన్నారు. దీంతో నాడు బ్రూక్‌ను పాక్-అఫ్గానిస్థాన్‌కు మాత్రమే పరిమితం చేసినట్లు- వికీలీక్స్‌లో బహిర్గతమైన పత్రాల్లో తేలింది. ఇప్పుడు ట్రంప్ భారత్‌కు నచ్చని అటువంటి చర్యే తీసుకొన్నారు. శ్వేతసౌధంలో ట్రంప్ వ్యక్తిగత కార్యదర్శి హోదాలో అమెరికా ప్రభుత్వంలో ఏకంగా 4,000 నియామకాలు చేశారంటే.. గోర్ పరపతిని అర్థం చేసుకోవచ్చు. మస్క్ దోస్త్ జరేడ్ ఇస్సాక్‌మన్ నాసా చీఫ్‌గా తొలుత ప్రకటించారు. ఆయన నామినేషన్ ఆమోదం కోసం సెనేట్‌కు పంపే సమయంలో మస్క్-ట్రంప్ మధ్య విభేదాలు తీవ్రస్థాయిలో ఉన్నాయి. అదే సమయంలో ఇస్సాక్‌మన్ డెమోక్రాట్లకు ఎన్నికల్లో నిధులు సమకూర్చినట్లు- గోర్ నుంచి అధ్యక్షుడికి సమాచారం వెళ్లింది. దీంతో డోజ్ అధిపతిగా మస్క్ చివరి రోజున.. నాసా చీఫ్ పదవి నుంచి ఇస్సాక్‌మన్ పేరును ట్రంప్ తొలగించారు. ఈ నేపథ్యంలో గోర్‌ను 'పాము'గా అభివర్ణిస్తూ మస్క్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఇక సెనెట్‌లో ఆమోదముద్ర




పడితే గోర్ భారత్‌కు రావడం ఖాయమవుతుంది. ఇది కూడా అంత ఈజీ ఏమీ కాదు. బైడెన్ ప్రభుత్వం నియమించిన ఎరిక్ గార్సెట్టీకి సెనెట్ ఆమోద ముద్ర వేయడంలో తీవ్ర జాప్యం చేసింది. దీంతో ఆయన చివరి రెండేళ్లు మాత్రమే భారత్‌లో పనిచేశారు. గోర్‌నియామకంపై భారత్‌లో మిశ్రమ స్పందన వస్తోంది. విదేశీ వ్యవహారాల నిపుణుడు, మాజీ దౌత్యవేత్త కన్వల్ సిబల్ స్పందిస్తూ భారత్‌లో నియమించిన దౌత్యవేత్తను దక్షిణ, మధ్య ఆసియాకు ప్రత్యేక దూతగా నియమించడం ఇదే తొలిసారి అన్నారు. పాకిస్థాన్ సహా పొరుగుదేశాలతో భారత్‌కు ఉన్న సంబంధాలను అతడు గమనిస్తాడన్నది వాస్తవమని పేర్కొన్నారు.

# నిర్మల్ పోలీస్... మీ పోలీస్

**బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం**
**జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపిఎస్**

**నిర్మల్ :** సోమవారం నిర్మల్ జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి నిర్మల్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి వెంటనే పిర్యాదు దారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ జానకి షర్మిల, ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ జానకి షర్మిల,



మాట్లాడుతూ...ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో అని ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగు తుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా వారి సమస్యలను మా దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు. గ్రీవెన్స్ డేలో వచ్చిన ప్రతి ఫిర్యాదు పైన సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేసి, ఫాలోఅప్ చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా పర్యవేక్షణ చేస్తామని హామీ ఇచ్చారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పారదర్శక విధానంలో చర్యలు తీసుకోవడమే మా ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు.

# మరిపెడ మున్సిపాలిటీ సమస్యలపై ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేసిన జనతపార్టీ మరిపెడ మండల నాయకులు

**మరిపెడ :** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలంలోని గ్రామాలలో స్థానిక సమస్యల మీద మరిపెడ మండల ఎమ్మార్వోకి వినతి పత్రం ఇచ్చిన మరిపెడ మండల భారతీయ జనతాపార్టీ మండల అధ్యక్షులు కట్టోజు గంగాధర్ ఆధ్వర్యంలో. డ్రైనేజీ సమస్యలతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న గ్రామ కాలనీ వాసులు. పారిశుధ్య లోపం వల్ల పట్టణ గ్రామీణ వాసులు కనీసం ఇంట్లో నుండి బయటికి రాలేని పరిస్థితి ఉంది. గ్రామాలలో నీటి సమస్య సరియైన సమయంలో నీళ్ళు రాక నీళ్ళు వచ్చినా నల్లా నీరుతో వర్షపు నీరు కలుషితమై ప్రజలు విషజ్వరాలతో ఇబ్బంది పడకుండా అధికారులు వైద్యులు ప్రతి గ్రామంలో పర్యటించి వైద్య సేవలు అందించాలి గ్రామాలలో వీధి లైట్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు కొత్తగా కొన్ని గ్రామాల్లో వీధి లైట్లు ఏర్పాటు చేయాలి. గ్రామాలలో సీసీ రోడ్లు లేక ప్రజల



అవసరాలకు అనుగుణంగా కొత్త సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలి

మండల మొత్తం గ్రామాలలో గల చెరువులు అన్యాక్రాంతం అవుతున్నందున చెరువులకు రక్షణ కల్పించి చెరువుల్లో నీరు నిల్వ ఉంచి రైతులకు పంట నీరు అందించాలి ఈ సమావేశంలో రాష్ట్రనాయకులు గాదె రాంబాబు. ఇన్చార్జి గుగులోతు దేవిక. జిల్లా కార్యదర్శి పాల్వాయి మమత. టౌన్ అధ్యక్షురాలు భూక్యా మంగమ్మ. జిల్లా నాయకులు. పాల్వాయి భాస్కర్. జిల్లా కౌన్సిల్ మెంబర్. భూక్యా సుధాకర్. గుగలోతు శంకర్ నాయక్. మండల నాయకులు తప్పట్ల రామన్న. జరుపుల సురేష్ .గంధసిరి వెంకన్న ఆబోతు రమేష్. బానోతు సాయికుమార్. వోర రాజేష్ నందారపు రమేష్. గుగులలోతు శ్రీనివాస్. జక్కుల నాగరాజు. బొమ్మనపల్లి నాగరాజు లూనావతు హుస్సేన్ భూక్యా అనీల్ తదితరులు పాల్గొన్నారు.

# జిఎంఆర్ సంస్థ సేవా తత్పరత కొనియాడదగినది

**రషీద్ గూడా చామ చెరువులోకి నీళ్లు వదిలిన జి ఎం ఆర్ సంస్థ**
**గ్రామానికి అన్ని విధాలుగా సహకరిస్తున్న జిఎంఆర్ సంస్థ అభినందనీయం**
**గ్రామ సర్పంచ్ రాణి రవి**

**రాజేంద్రనగర్, ఆగస్ట్ 25.** జిఎంఆర్ సంస్థ అందించే సేవా తత్పరత సహాయ సహకారాలు మరువలేనివని రషీద్ గూడా గ్రామ మాజీ సర్పంచ్ రాణి రవి అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పురపాలక పరిధిలోని రషీద్ గూడా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రాణి రవి మాట్లాడుతూ శంషాబాద్ ఎయిర్పోర్ట్ కు చెందిన జిఎంఆర్ సంస్థ వారు ప్రత్యేక చొరవ తీసుకొని రసీదుగూడ గ్రామంలోని చామచెరువులోకి సాగు తాగునీరు వదలడం చాలా సంతోషకరమని వారన్నారు. శంషాబాద్ ఎయిర్పోర్టులోని చెరువు





నుంచి చామచెరువులోకి ప్రత్యేకంగా పంటల కోసం తాగునీరు కోసం జిఎంఆర్ సంస్థ అందిస్తున్న సహాయం మరువలేనిది అన్నారు. గత కొన్నేళ్లుగా జిఎంఆర్ సంస్థ చెరువులోకి నీళ్లు వదిలి తమ ఉదారతను చాటుకుంటున్నారని ఇది ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని వారు అన్నారు. రాబోయే రోజుల్లో కూడా గ్రామానికి చెరువుకి అన్ని విధాలుగా సహకరిస్తారని గ్రామస్తులు అందరం ఆశిస్తున్నామని అన్నారు.

# కూటమి ప్రభుత్వం పారదర్శకత , జవాబుదారితనానికి నిదర్శమే స్మార్ట్ కార్డులు: రాష్ట్ర మంత్రి నిమ్మల

**అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేస్తూ సూపర్ సిక్స్ పథకాల అమలు**
**కూటమిపాలనపై ప్రజలు సంతోషం సంతృప్తి**

**పోడూరు, ఆగస్టు 25:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పారదర్శకత జవాబుతారీతనానికి నిదర్శనమే క్యూఆర్ కోట్లతో కూడిన స్మార్ట్ రేషన్ కార్డులు పప్పిడి చేయడమని రాష్ట్ర జలవనుర్ల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు తహసిల్దార్ కార్యాలయంలో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన స్మార్ట్ రైస్ కార్డులు పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తో కలిసి స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. మంత్రి రామానాయుడు మాట్లాడుతూ అధికారం ఇస్తే అభివృద్ధి వైపు నడపాలని, విధ్వంసం వైపు కాదని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం ప్రజలందరూ చూస్తూనే ఉన్నారని సంతోషంతో సంతృప్తితో ఉన్నారన్నారు. గత ప్రభుత్వంలో చేసిన సుమారు 15 లక్షల కోట్ల అప్పులను తీర్చే లక్ష్యంగా కృషి చేస్తూనే, అప్పులకు వడ్డీలను కూడా కడుతూ ఉండటంతో ఆర్థిక పరిస్థితి సహకరించకపోయిన, మంచి పరిపాలన దక్షత కలిగిన మన ముఖ్యమంత్రి చంద్రబాబు అన్ని పరిస్థితులను చక్కదిద్దుతూ సంక్షేమం, అభివృద్ధిని కొనసాగించడం ఎంతో గొప్ప విషయం అన్నారు. సామాజిక పింఛన్లు రూ.4 వేలు, దివ్యాంగుల పెన్షన్ రూ.6 వేలు పెంచి అందించడంతోపాటు, మంచానికే పరిమితమైన వారికి రూ.10 వేలు, రూ.15 వేలు పెన్షన్లను అందించడం మన ప్రభుత్వంలోనే సాధ్యమైందన్నారు. ఏ రాష్ట్రంలోనూ ఇంత పెద్ద మొత్తంలో పెన్షన్లను అందించడం లేదన్నారు. ప్రతి తల్లిదండ్రులు పిల్లలు బాగా చదువుకుని ఉద్యోగం రావాలని కోరుకుంటారని, మెగా డీఎస్సీ పేరిట 16,350 టీచర్ల పోస్టులను భర్తీ చేసుకోవడం జరిగిందన్నారు. అన్న క్యాంటీన్లలో తక్కువ రేటుకే అల్పాహారం, భోజనం అందజేయడం ద్వారా ప్రతిరోజు సుమారు 2.50 లక్షల పేదవారికి ప్రయోజనం కలుగుచున్నదన్నరు. రైతాంగానికిగానికి





సంవత్సరానికి రూ.20 వేలు పెట్టుబడి సాయం అందజేస్తామన్న హామీ అమల్లో భాగంగా తొలి విడతగా కేంద్ర, రాష్ట్ర సాయంగా రూ.7 వేలు అందజేయడం జరిగిందన్నారు. పిల్లలు బాగా చదువుకుంటేనే కుటుంబం ఆర్థికంగా ఉన్నతంగా ఉంటుందనే ఆలోచన చేసిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి, ముఖ్యమంత్రి కుటుంబంలో ఎంత పంది పిల్లలు ఉంటే అంతమందికి ఒక్కొక్కరికి రూ.13 వేలు తల్లికి వందనం పేరిట జమ చేయడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం ఆగస్టు 15న స్త్రీ శక్తి పేరిట మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించకోవడం జరిగిందన్నారు. మత్స్యకారులకు రూ.20 వేలు అందజేశామని, అలాగే చేనేత కార్మికులకు జీఎస్టీ తగ్గించడం, పవర్ సబ్సిడీ, మగ్గం ఉన్నవారికి రూ.25 వేలు అందజేయడానికి క్యాబినెట్లో ఆమోదించడం జరిగిందన్నారు. సంక్షేమం, అభివృద్ధి ముందుకు తీసుకెళుతూనే, మన ఉప ముఖ్యమంత్రి పల్లె పండగ పేరిట ప్రతి గ్రామంలోనూ వాడవాడల సిమెంట్ రోడ్ల నిర్మాణాలకు చర్యలు తీసుకున్నారన్నారు. అలాగే రాష్ట్రంలో గుంటలు లేని రహదారుల నిర్మాణాలను పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణాలను వేగవంతం చేయడంతో పాటు, విశాఖ ఉక్కు కర్మాగారాన్ని, రైల్వే జోన్ ను సాధించుకున్నామన్నారు. నేడు స్మార్ట్ రేషన్ కార్డ పంపిణీ ద్వారా ఏ సమయంలోనైనా, ఎక్కడ నుండైనా రేషన్ పొందేం దుకు రాష్ట్ర ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందన్నారు. వృద్ధులకు, దివ్యాంగులకు, శివారు గ్రామాలకు ఇంటి వద్దకే రేషన్ పంపిణీకి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రేషన్ డీలర్లకు మంచి గౌరవం కల్పించామని, వారు కూడా లబ్ధి దారులకు గౌరవ, మర్యాదలతో రేషన్ సక్రమంగా అందించాల న్నారు. జిల్లా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ ప్రభుత్వం రేషన్ పంపిణీని మరింత పారదర్శకంగా, జవాబుదారీతనంతో నిర్వహించే లక్ష్యంగా పాత కార్డులు స్థానంలో క్యూఆర్ కోడ్ కలిగిన కొత్త రైస్ కార్డులను అందుబాటులో తీసుకొచ్చిందన్నారు. జిల్లాలోని కార్డుదారులందరికీ స్మార్ట్ రైస్ కార్డులను ఇంటింటికి వెళ్లి అందజేయడానికి నాలుగు దశల్లో చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఆగష్టు 25 నుండి 31 వరకు గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా అందజేయడం జరుగుతుందని, సచివాలయ సిబ్బంది పంపిణీ చేయగా మిగిలిన కార్డులను సెప్టెంబర్ 1 నుండి 15 వరకు రేషన్ షాప్ డీలర్ ద్వారా రేషన్ షాప్ వద్దకు వచ్చిన కార్డుదారులకు %వూశీ% డివైస్ ద్వారా డీలర్ అందజేస్తారన్నారు. సెప్టెంబర్ 16 నుండి 20 వరకు ఇంకా మిగిలిన కార్డులను మళ్ళీ గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది కార్డుదారుల ఇంటి వద్దనే అందజేయడం జరుగుతుందన్నారు. అప్పటికీ కార్డులు తీసుకోకపోతే వాటిని సెప్టెంబర్ 21 తేదీన తగిన కారణాలతో తహ సీల్దార్ కార్యాలయంలో అందజేస్తారని, కార్డుదారులు అక్కడ నుండి పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, నరసాపురం ఆర్డీవో దాసిరాజు, డి.ఎస్.ఓ ఎన్.సరోజ, తహసిల్దార్ వై.దుర్గా కిషోర్, ఎ ఎస్ ఓ రవి శంకర్, స్థానిక నాయకులు రోజా రమణి, బోనం చిన్న బాబు, శ్రావణ కుమార్, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో

**డాక్టర్ రాజకుమార్ శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. గిరిజన సంఘం నాయకులు**

**మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లాలోని బయ్యారం, ముల్కనూర్, గార్ల, గంగారం, గంధంపల్లి, కొత్తగూడ, గూడూరు, అయోధ్య పురం, కోమట్ల గూడెం, తీగల వేణి ఆస్పత్రుల పరిధిలో జరుగుతున్న జాతీయ మిషన్, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కార్యక్రమాల అమలు కొరకు మరియు వర్షభావ పరిస్థితులలో విష జ్వరాలు సీజనల్ వ్యాధులు ప్రబలకొండ పరిశీలన తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక నోడల్ అధికారిగా నియమించబడ్డ డాక్టర్ రాజకుమార్ జాదవ్ కి తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో సంబంధిత జిల్లా ఆఫీసులో శాలువాతో సన్మానం చేసి



శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో ఈ గిరిజన మండలాల్లోని ఏజెన్సీ ప్రాంతంలో ప్రజలకు మీ యొక్క సేవలు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బానోత్ వెంకన్న నాయక్, భూక్య హరినాయక్ గిరిజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధి లో గుర్తు తెలియని మృతదేహం



**రాజేంద్రనగర్, ఆగస్ట్ 25,** శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధి లోని గుర్తుతెలియని మృతదేహం కలకలం సృష్టించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పురపాలక పరిధిలో హుడా కాలనీ నుండి రాజీవ్ గృహకల్ప వెళ్లే రోడ్ లో ఉన్న ఫిరంగినాలలో సుమారు 35-40 సంవత్సరాల మధ్య వయస్సు గల ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి చనిపోయి బాగా కుళ్ళిపోయిన స్థితిలో ఉండగా పోలీసులు గమనించడం జరిగిందని ఉస్మానియా హాస్పిటల్ కు తరలించడం జరిగిందని పోలీసులు తెలిపారు. మృతిని వంటిపై మెరూన్ అండ్ బ్లాక్ కలర్ లైన్ టీ షర్ట్, డార్క్ బ్లూ కలర్ పాయింట్ ధరించి ఉన్నాడని, ఇట్టి మృతదేహాన్ని ఎవరైనా గుర్తిస్తే ఆర్ జి ఐఏ పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని మరిన్ని వివరాలకై 8712511862 నెంబర్ ను సంప్రదించాలని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ లోకి చేరికలు

**కొడంగల్ :** సోమవారం హైదరాబాద్ లోని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి నివాసంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బొంరాస్ పెట్ మండలం మెట్లకుంట,బురి తండ, మైసమ్మ గడ్డ తండా, భోజన గడ్డ తండా కు చెందిన నాయకులు 70 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు బీఆర్ఎస్



పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా పట్నం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో కష్టపడే వారికి గుర్తింపు ఉంటుందని అన్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా పనిచేయాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు బిఆర్ఎస్ కార్యకర్తలు ప్రతి గ్రామంలో కాంగ్రెస్ నాయకులను నిలదీయాలన్నారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎంపీటీసీ నరసింహ నాయక్, అంజలయ్య,మాజీ సర్పంచ్ రవి నాయక్, సలీం, హరి లాల్ నాయక్, శివరామకృష్ణ,దౌల్తాబాద్ మాజీ జెడ్పిటిసి కోట్ల మహిపాల్ ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు నెహ్రూ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# చలో వర్ధన్నపేట - జనహిత పాదయాత్ర"లో డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్



**వర్ధన్నపేట :** వర్ధన్నపేటలో జరుగు తున్న. జనహిత పాద యాత్రలో మరిపెడ మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, వాటి పరిష్కారం కోసం పోరాడే సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ పాదయాత్ర విజయవంతంగా కొనసాగు తోంది. తెలంగాణ ముఖ్య మంత్రి సలహాదారులు శ్రీ వేం నరేందర్ రెడ్డి, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ బెల్లం నాయక్ డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీర్ రెడ్డి మండల సీనియర్ నాయకుడు పెండ్లి శ్రీనివాస రెడ్డి మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ ఎయిర్పోర్ట్ నుంచి ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీశైలానికి బస్సు సౌకర్యం

**ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలి**

**రాజేంద్రనగర్, ఆగస్టు 25.** శంషాబాద్ విమానాశ్రయం నుంచి ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీశైలం వెళ్లే భక్తులకు బస్సు సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు తెలంగాణ స్టేట్ రోడ్ ట్రాన్స్పోర్ట్ కార్పొరేషన్ వారు తెలిపారు. సోమవారం ఆర్టీసీ అధికారులు మాట్లాడుతూ శంషాబాద్ విమానాశ్రయం నుంచి ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీశైలం వెళ్లే భక్తులకు విమానాశ్రయానికి సమీపంలో ఉన్న ఆర్ జి ఐ ఏ క్రాస్ రోడ్ వద్ద కొత్తగా బోర్డింగ్ పాయింట్ ని తెలంగాణ స్టేట్ రోడ్ ట్రాన్స్పోర్ట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిందని తెలిపారు. ఎయిర్పోర్ట్ నుంచి పుష్పక్ బస్సుల్లో సమీపంలో ఉన్న ఆర్ జి ఐ ఏ బోర్డింగ్ పాయింట్ కి భక్తులు




ప్రయాణించి అక్కడి నుంచి ఆర్టీసీ బస్సులో శ్రీశైలం వెళ్లడానికి అవకాశం కల్పించడం జరిగింది అని తెలిపారు. ఈ బోర్డింగ్ పాయింట్ నుంచి ప్రతి 20 నిమిషాలకు ఓ బస్సు శ్రీశైలంకి అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఎయిర్పోర్ట్ నుంచి శ్రీశైలం వెళ్లే భక్తులు %న్జూ్/స్రంతీఎబం.ఱఅ% వెబ్ సైట్ లోను ముందస్తు రిజర్వేషన్ చేసుకోవచ్చని తెలిపారు. రిజర్వేషన్ సమయంలో ఆర్జిఐఏ క్రాస్ రోడ్డు బోర్డింగ్ పాయింట్ ను ఎంచుకోవాలని శ్రీశైలం వెళ్లే భక్తులు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని ఆర్టీసీ కార్పొరేషన్ తెల్పింది.

## గోవిందరావుపేట మండలంలోని పసర గ్రామ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీవాసులు కలెక్టర్ కార్యాలయంలో ధర్నా నిర్వహించి వినతిపత్రం ఇవ్వడం జరిగింది



**ములుగు తేదీ, సోమవారం:**25. 8. 2025 రోజున గోవిందరావుపేట మండలంలోని పసర గ్రామ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీవాసులు కలెక్టర్ కార్యాలయంలో ధర్నా నిర్వహించి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా సెక్రటేరియట్ సభ్యుడు పొదిల్ల చిట్టిబాబు మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి పూర్తి అయి 8 సంవత్సరాల అవుతుందని ఈరోజు వరకు కాలనీవాసులకు కరెంటు స్తంభాలు లేక తీగలు లేక కరెంటు లేక నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు గతంలో అనేకమార్లు ఎమ్మెల్యే గారిని మినిస్టర్ గారిని కలెక్టర్లను అనేక మందిని కలిసినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందని కాళివాసుల బాధలు ఎవరు వినిపించుకోవడంలేదని వారి సమస్యలను పరిష్కరించకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేసి వాళ్లకు కరెంటు వచ్చేంతవరకు వాళ్లకు అండగా ఉంటామని చిట్టిబాబు చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో వేంపల్లి శీను ముక్క వరలక్ష్మి నీలవేణి భైరబోయిన నరేష్ బండ సారమ్మ ఫాతిమా దుర్గమ్మ భైరమైన శీను చెరుకుల సరూప తదితరులు పాల్గొన్నారు

## ఉద్యోగుల ఒత్తిడి నియంత్రణకు క్రీడలు అవసరం

**జిల్లా కలెక్టర్**





**నిర్మల్ :** పట్టణంలోనే కలెక్టరేట్‌లో సోమవారం టేబుల్ టెన్నిస్ కోర్టును జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రారంభించారు. యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ రెండవ అంతస్తులో ఏర్పాటు చేసిన కోర్టును కలెక్టర్ రిబ్బన్ కత్తిరించి ప్రారంభించిన అనంతరం అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌తో కలిసి కాసేపు టేబుల్ టెన్నిస్ ఆడారు. ఈ సందర్భంగా కలెక్టర్ అభిలాష్ అభినవ్, మాట్లాడుతూ, ఉద్యోగుల శారీరక, మానసిక ఆరోగ్య పరిరక్షణకు క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని పేర్కొన్నారు. కార్యాలయ పనిఒత్తిడి నుంచి ఉపశమనం పొందేందుకు ఉద్యోగులు, సిబ్బంది విధులు ముగిసిన తర్వాత కోర్టును వినియోగించుకోవాలని సూచించారు. టేబుల్ టెన్నిస్ ఆడటం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. అలాగే సాధారణ ప్రజల కోసం పట్టణంలో మరిన్ని టేబుల్ టెన్నిస్ కోర్టులను అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, సిపిఓ జీవరత్నం, ఇతర అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


## గణేష్ ఉత్సవాలకు ఉచిత విద్యుత్ జి ఓ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి గారికి మరియు మంత్రి సీతక్క గారికి ప్రత్యేక ధన్యవాదాలు

**కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చర్ప వీరమోహన్ రావు**



**నిర్మల్ :**గణేష్ ఉత్సవాలకు ఉచిత కరెంట్ ఇవ్వడం కోసం జి ఓ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కు సీఎం రేవంత్ రెడ్డి గారి కి మంత్రి సీతక్క గారి కి ధన్యవాదములు అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చర్ప వీరమోహన్ రావు అన్నారు కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని, వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసే వినాయక మండపాల వద్ద నవరాత్రి ఉత్సవాలు నిర్వహించే వినాయక చవితి కమిటీలు తగు జాగ్రత్తలు పాటించాలని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వినాయక చవితి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. విద్యుత్ తీగల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. వినాయక కమిటీలు గొడవలకు తావివ్వకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రజా ప్రభుత్వం వినాయక మండపాలకు ఇచ్చిన ఉచిత విద్యుత్ సరఫరాను వినియోగించుకోవాలని కోరారు. ప్రజలకు ఉపయోగపడే అనేక కార్యక్రమం లు చేస్తున్నావ్ ప్రజా ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమం లు చేస్తుంటే ప్రతిపక్ష నాయకులు ఓర్చుకోవడం లేదని ప్రజలందరు గమనించగలరు అని అలాగే మండపాలకు ఉచిత విద్యుత్ అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మరియు మంత్రి సీతక్క గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## సాక్షాత్తు దేవుడే దిగి వచ్చాడు...నిర్మల్ జిల్లా రమేష్ రెడ్డి, విజయ రెడ్డి మేడం గారి మానవత్వం...!




**నిర్మల్ :**గత కొన్ని రోజుల నుండి నిర్మల్ పట్టణంలోని ఈద్గాము కి చెందిన, నిరుపేద కుటుం బానికి చెందిన మేఘన కి ఊపిరితిత్తులలో నీళ్లు చేరి శ్వాస వ్యాధితో బాధ పడుతున్న ఆమెనుకాపాడేందుకు,అన్నలుగా, తమ్ముళ్ళుగా మారి బ్రతికించడానికి..మా ఆడబిడ్డకు అండగా మేమంతా లేమా? అనుకొని. ..ఆర్థిక పరంగా సహాయం అందిస్తూ,తను బ్రతకాలి అని దేవుళ్లను వేడుకు న్నారు...ఇప్పుడు రమేష్ రెడ్డి, స్వయంగా దేవుడి రూపంలో వచ్చినారు. మొత్తం ఎంత ఖర్చు అయినా వైద్యం ఉచితంగా చేస్తాను.. మందులు,అంబులెన్స్,ఆహారం నుంచి అన్ని నేను చూసుకుంటా అని వాగ్దానం చేయడం జరిగింది...మనందరి నిర్మలమైన మంచితనం దేవుడిని చేరింది... దేవుడే ఇప్పుడు రమేష్ రెడ్డి సార్ రూపంలో వచ్చాడు... ఇందులో ధనవంతుగా పాల్గొన్న ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు.. తెలిపారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు









**నిర్మల్ :** సోమవారం నిర్మల్ పట్టణంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అభిలాష్ అభినవ్, మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పరిశీలించి తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు.ప్రజావాణి కార్యక్రమం అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు.నాటిన మొక్కలకు సంబంధించిన వివరాలను వెంటవెంటనే ఆన్ లైన్ లో పొందుపరచాలని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఎప్పటికప్పుడు వేగవంతంగా పూర్తి చేస్తూ ఉండాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల కుటుంబ సభ్యుల వివరాల నమోదు ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు వారి వారి మండలాలను సందర్శిస్తూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ బడులు తనిఖీ చేయాలన్నారు. అనంతరం మట్టి గణపతులను పూజించే విధంగా అవగాహన కలిగించేలా అదనపు కలెక్టర్లతో కలిసి గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల పర్యావరణానికి ఎంతో హాని కలుగుతుందని అన్నారు. ప్రజలందరూ మట్టి గణపతులను పూజించాలని చెప్పారు. దీని ద్వారా పర్యావరణాన్ని కాపాడిన వారిమి అవుతామని తెలిపారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ పోలీస్... మీ పోలీస్

**వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలి**

**హిందూ ఉత్సవ శాంతి కమిటీ సభ్యులతో సమావేశమైన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్**









**నిర్మల్ :** నిర్మల్ పట్టణంలో జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, మాట్లాడుతూ రానున్న గణపతి నవరాత్రి ఉత్సవాలు శాంతి,సహోదర వాతావరణంలో నిర్వహించబడేలా ముందస్తు చర్యల్లో భాగంగా ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్, నిర్మల్ పట్టణ హిందూ ఉత్సవ శాంతి కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా హిందూ ఉత్సవ శాంతి కమిటీ సభ్యులు వారి కున్న అభ్యర్థనలను,సమస్యలను శోభాయాత్ర రోజు తీసుకోవలసిన ఏర్పాట్ల గురించి ఎస్పీకి విన్నవించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జానకి షర్మిల, మాట్లాడుతూ– గణేష్ పండగ మొదలుకొని,వినాయక విగ్రహాల నిమజ్జనం వరకు చాలా క్రమబద్ధంగా, శాస్రోత్తకంగా జరిగేలా ప్రత్యేక మార్గదర్శకాలు పాటించాలని, పోలీసులు మరియు నిర్వాహకులు పరస్పర సహకారంతో పని చేయాలని తెలియజేశారు ప్రతీ ఒక్కరు సహకరించి ఉత్సవాలను ఆనందభరితంగా, శాంతి భద్రతలతో నిర్వహించాలి. ప్రజల సహకారంతోనే పోలీసు విభాగం అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా చేపడుతుంది అని తెలిపారు ఉత్సవాల సందర్భంగా ఎటువంటి మత పరమైన విభేదాలు లేకుండా సహోదర వాతావరణాన్ని కాపాడాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్, నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన ఐపీఎస్, పట్టణ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, హిందూ ఉత్సవ శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జనహిత పాదయాత్ర కు బయలుదేరిన మరిపెడ కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మరిపెడ :**డిప్యూటీ స్పీకర్ ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ పిలుపు.మేరకు వర్ధన్నపేట లో జరిగే జనహిత పాదయాత్ర కు మరిపెడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ తాజుద్దిన్ ఆధ్వర్యంలో దండుగా బయలుదేరిన పట్టణ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు.జిల్లా మైనార్టీ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి. ఎండీ ఆఫ్సర్,మున్సిపల్ మాజీ వార్డ్ కౌన్సిలర్ వీసారపు శ్రీపాల్ రెడ్డి, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రవికాంత్, మాజీ సర్పంచ్ పానుగోత్ రాంలాల్, మాజీ ఎంపీటీసి గంధసిరి అంబరీష,మాజీ వార్డ్ మెంబెర్ గుండగాని వెంకన్న,కారంపూడి ఉపేందర్,బోర గంగయ్య, దస్రు నాయక్, గంధసిరి సోమన్న,దేవరశెట్టి లక్ష్మీనారాయణ,బోడ రవి, బోడ రమేష్ నాయక్,జాటోత్ సురేష్ నాయక్ మండల యూత్ ఉపాధ్యక్షులు, గంధసిరి బిక్షపతి, గుండ గాని వెంకన్న,అలువాల ఉపేందర్, చెన్నూరు మహేష్, జాటోత్ లక్ష్మన్,షేక్ అక్బర్ అనంతగిరి రవి,సయ్యద్ సర్వర్ పాషా, షేక్ యాకుబ్ పాషా,అక్కినపల్లి వెంకట సాయి, బానోత్ చిన్నా,బాషిపంగు సైదులు, భాష్పంగు ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు

## ఎన్నికల హామీలన్నీ నెరవేర్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదే : ఎమ్మెల్యే పితాని

**పెనుగొండ గ్రామ సర్పంచ్ నక్క శ్యామల సోని అధ్యక్షతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ**

**క్యూ ఆర్ కోడ్ లతో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ విధానంపై మంత్రి నాదెండ్ల మనోహర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు**





**పెనుగొండ, ఆగస్టు 25 :**రాష్ట్ర ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నామని సంతోషిస్తూ ఈ ఘనత కూటమి ప్రభుత్వాన్నిదేనని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు, శాసనసభ హక్కుల పరిరక్షణ కమిటీ చైర్మన్, మాజీ మంత్రి, ఆచంట శాసనసభ్యుడు పితాని సత్యనారాయణ అన్నారు. పెనుగొండ సచివాలయం వద్ద గ్రామ సర్పంచి నక్క శ్యామల సోనీ అధ్యక్షతన నిర్వహించిన నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై లబ్ధిదారులకు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మాట్లాడుతూ క్యూఆర్ కోడ్లతో కూడిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ విధానాన్ని అమలు చేయడంపై రాష్ట్ర పౌరుసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ను ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. రేషన్ సరుకుల పంపిణీ అక్రమాలకు తావు లేకుండా ప్రజలు మన్ననలు పొందేలా రేషన్ డీలర్లు పనిచేసేలా అధికారుల పర్యవేక్షణ ఉండాలన్నారు. సచివాలయ సిబ్బంది సకాలంలో స్మార్ట్ రేషన్ కార్డులు లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పంపిణీ చేయాలని అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తుందని అన్నారు. ప్రభుత్వం రేషన్ పంపిణీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహిస్తుందని రేషన్ పంపిణీలో అక్రమాలకు పాల్పడితే వారిపై చర్యలు తప్పవని ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు, సామాజిక పింఛన్లు పెంపు, తల్లికి వందనం, మహిళలకు స్త్రీ శక్తి పథకం అన్నదాత సుఖీభవ పథకాలు దిగ్విజయంగా అమలు చేశామని సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్టు అని ఆయన అన్నారు. క్యూ ఆర్ కోడ్ తో రేషన్ కార్డులు పంపిణీ చేయడం పట్ల పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కొన్ని సచివాలయాల్లో సిబ్బంది కొరత ఉందని త్వరలోనే కొరతను భర్తీ చేస్తామని అన్నారు. ప్రభుత్వం డీఎస్సీ నిర్వహించి నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇచ్చి ఆయా కుటుంబాలలో వెలుగులు నింపిందని అన్నారు. నియోజకవర్గం లో కొన్ని టెక్నికల్ సమస్యల వల్ల కొంతమందికి కార్డులు రాలేదని త్వరలోనే వారికి కూడా కార్డులు పంపిణీ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ గ్రామ సర్పంచ్ నక్కా శ్యామల సోని, పెనుగొండ సొసైటీ అధ్యక్షుడు నక్కా వేదవేశ శాస్త్రి, మండల తెదేపా అధ్యక్షుడు గుత్తుల లోకేశ్వరరావు, తాహసిల్దార్ జి అనిత కుమారి , ఎంపీడీవో. టి సూర్యనారాయణమూర్తి, వ్యవసాయ అధికారిని పి. స్పందన, మార్కెట్ యార్డ్ కమిటీ సభ్యులు, పంచాయతీ నెంబర్లు, కూటమి నాయకులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

మంగళవారం, ఆగస్టు 26, 2025 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ళ నరసింహను పరామర్శించిన

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబాయ్య**





**షాద్ నగర్ ఆగస్ట్25:**షాద్ నగర్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నరసింహ తండ్రి పెంటనోళ్ల బాలకిష్టయ్య ఈరోజు తెల్లవారుజామున మృతి చెందారు. వారి ఆత్మకు శాంతి కలగాలని హ భగవంతుని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో.ప్రశాంత్ ముదిరాజ్ బండ రమేష్. మాణిక్యం శ్రీనివాస్ శ్రీకాంత్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీకి సురావరం సుధాకర్ రెడ్డి మృతి తీరని లోటు

**సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ**




**మరిపెడ :**మహబూ బాబాద్ జిల్లా మరిపెడ మున్సి పాలిటీలో పరిధిలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ దగ్గర సిపిఐ పార్టీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ పార్లమెంట్ సభ్యుడు సుధాకర్ రెడ్డి మృతి తీరని లోటు అని సుధాకర్ రెడ్డి మృతికి సిపిఐ మరిపెడ మండలం సహాయ కార్య దర్శి ఎండి అబ్దుల్ రషీద్ అధ్యక్షత సిపిఐ మరిపెడ మండల సమితి తరపున సుధాకర్ రెడ్డి మృతికి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది సురవరం సుధాకర్ రెడ్డి విద్యార్థి దశ నుండి ఏఐఎస్ఎఫ్ ఏ వై ఎస్ ఎఫ్ నుండి అంచలంచెలుగా జాతీయ ప్రధాన కార్యదర్శి స్థాయికి ఎదిగి పేదల పక్షాన నిరంతరం ప్రజా ఉద్యమాలపై గల మెచ్చిన నేత మృతి ఈ లోకానికి వామపక్ష కమ్యూనిస్టు పార్టీలకు సిపిఐ పార్టీకి తీరనిలోటని సురావరం సుధాకర్ రెడ్డి ఆశయాలను ఆయన యొక్క లక్ష్యాలను సిపిఐ పార్టీ ముందుకు తీసుకెళ్తుందని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ టి యు ఏఐటీయూసీ నాయకులు నారాయణ అంజి కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు తాజుద్దీన్ కాంగ్రెస్ నాయకులు బోర గంగయ్య సురావరం సుధాకర్ రెడ్డి మృతికి సంతాపం ప్రకటించారు

# కలెక్టరేట్ లో మట్టి గణపతుల పంపిణీ



**నారాయణపేట్ జిల్లా / :** నారాయణపేట జిల్లా కలెక్టరేట్ లో వినాయక చవితి వేడుకను పురస్కరించుకునిసోమవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ప్రజలకు, అధికారులకు, ఉద్యోగులకు మట్టి గణపతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ కోసం మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలను కాలుష్య నియంత్రణ మండలి ఉచితంగా పంపిణీ చేస్తుందని తెలిపారు. పర్యావరణ సమతుల్యత కోసం మట్టి విగ్రహాలను ప్రతిష్టించాలన్నారు. . ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, ఇతర రసాయనిక రంగులతో రూపొందించిన విగ్రహాల కారణంగా జల వనరులు కలుషితం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రజలందరూ మట్టి గణపతులను ప్రతిష్టించి, పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవిన్యూ ఎస్. శ్రీను, పి. భాస్కర్ రెడ్డి అసిస్టెంట్ ఎన్విరాన్మెంటల్ సైన్టిస్ట్ బోర్డు ఆఫీస్ హైదరాబాద్ వారు మరియు వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి: జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐ పి యస్.

**- బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం.**





**నారాయణపేట్ జిల్లా /** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 10 పిర్యాదులు రావడం జరిగింది అవి: 1-scst, 1-పోక్సో కేసు సంబంచినది, 1- డబ్బులకు సంబంధించినది పిర్యాదు, 1-హెరాస్మెంట్,4-భూతగాదాలకు సంబంధించిన ఫిర్యాదులు,2-ఫ్యామిలీ గొడవలకు సంబంధించిన అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై మొదటగా ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలని అనంతరం క్షేత్ర స్థాయిలో బాధితుల గ్రామాలకు వెళ్లి విచారించి తదుపరి చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఎస్పి గారు తెలిపారు. భూతగాధలకు సంబంధించిన ఫిర్యాదులను రెవెన్యూ అధికారులతో కలిసి సమన్వయంతో పనిచేసి త్వరితగతిన కేసులను పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. ఎస్పీ ఆఫీస్ కి, పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదు దారులు మధ్యవర్తులని తీసుకురావద్దని బాధితులు మాత్రమే వచ్చి ప్రత్యక్షంగా కలిసి ఫిర్యాదుకు సంబంధించిన విషయాలు తెలపాలని ఎస్పి తెలిపారు.

# బెస్ట్ మాస్టర్ అవార్డు కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్

**రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో దుబ్బాక పట్టణ విద్యార్థి ఘనవిజయం**

**దుబ్బాక :**హైదరాబాద్‌లోని బోడుప్పల్‌లో ఉన్న బొమ్మక్ శంకరయ్య కన్వెన్షన్ హాల్‌లో ఆదివారం రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో సుమారు 1500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో సిద్దిపేట జిల్లా, దుబ్బాక పట్టణానికి చెందిన యువ స్పోర్ట్స్ కరాటే అకాడమీ తెలంగాణ విద్యార్థి వేముల హర్షవర్ధన్ గోల్డ్ మెడల్ సాధించి అద్భుత విజయాన్ని అందుకున్నాడు.గోల్డ్ మెడల్ సాధించిన వేముల హర్షవర్ధన్‌తో పాటు, అతని మాస్టర్ బురాని శ్రీకాంత్‌ను రేంజుకి షోటోకన్ స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఇండియా వారు అభినందించారు. మాస్టర్ బురాని శ్రీకాంత్‌కు బెస్ట్ కోచ్ అవార్డుతో పాటు మాస్టర్ మమెంటోను కూడా అందజేశారు. ఈ అపూర్వ విజయాన్ని సాధించిన హర్షవర్ధన్, మరియు యువ స్పోర్ట్స్ కరాటే అకాడమీ తెలంగాణ ఫౌండర్, స్టైల్ చీఫ్ మాస్టర్ బురాని శ్రీకాంత్‌ను అనేక మంది ప్రముఖులు అభినందించారు. వారిలో నిహాన్ షోటోకన్ స్పోర్ట్స్ కరాటే ఆర్గనైజేషన్ ఇండియా వ్యవస్థాపకులు రవీందర్,రేంజుకి షోటోకన్ స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఇండియా వ్యవస్థాపకులు మాస్టర్ నగేష్, ప్రెసిడెంట్ అశోక్,జనరల్ సెక్రటరీ నవీన్ కుమార్, సుబ్బు షోటోకన్ కరాటే అకాడమీ వ్యవస్థాపకులు మాస్టర్ సురేందర్, సిద్ధార్థ్ ఉన్నారు.



# ప్రధాని మోడీ నాయకత్వంలో దేశం సాధిస్తున్న ప్రగతి మరింత వేగవంతం

**విద్యుత్ వాహనాల ఎగుమతుల విప్లవంతో భారత్ సరికొత్త ప్రగతి**
**100 దేశాలకు విద్యుత్ వాహనాలు ఎగుమతి చేయడానికి భారత్ సన్నద్ధం**

**షాద్ నగర్ ఆగస్ట్ 25:**భారత దేశంలో పర్యావరణ పరిరక్షణకు, ఆర్థిక అభివృద్ధికి, మరియు గ్లోబల్ రీడర్‌షిప్‌కు పునాది వేస్తుందని, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం మరింత ప్రగతి సాధించే దిశగా ముందుకు వెళుతుందని, విద్యుత్ వాహనాల ఎగుమతుల విప్లవంతో భారతదేశం మరింత ప్రగతి సాధించబోతుందని పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు హరి భూషణ్ పటేల్ వెల్లడించారు. ఈ సందర్భంగా భారత ప్రభుత్వం విద్యుత్ వాహనాల ఎగుమతుల విప్లవంతో సరికొత్త ప్రగతిని సృష్టిస్తోంది. ప్రస్తుత మోడీ ప్రభుత్వ పాలనలో, భారత్ విద్యుత్ వాహనాలను 100 దేశాలకు ఎగుమతి చేయడానికి సన్నద్ధమవుతూ, దేశీయ ఉత్పత్తిని గ్లోబల్ మార్కెట్లో స్థిరంగా నిలబెట్టడానికి గొప్పదైన ప్రయత్నాలు జరుపుతోంది. ఈ కీలక నిర్ణయం, పర్యావరణ హిత వాహనాల గ్లోబల్ డిమాండ్‌ను దృఢంగా పట్టుకుని భారత నిర్ణయకర్తలు తీర్మానించడమే కాక, భారతీయ తయారీదారులు మరియు పరిశ్రమల ప్రగతిని బలపరుస్తుంది. విద్యుత్ వాహనాల రంగంలో భారత దేశం తీసుకున్న ఆవిష్కరణలు, నూతన సాంకేతికతలు, సరసమైన ధరలు, మరియు గ్లోబల్ ప్రమాణాల నిబద్ధత ఈ విజయానికి ముఖ్య కారణాలు. ఈ చర్య ద్వారా దేశీయ వాహన పరిశ్రమకు భారీ పురోగతి కలుగుతుంది, దేశంలో శుభ్రమైన, పర్యావరణ హిత వాహనాల అభివృద్ధి ప్రోత్సాహం పొందుతుంది. తద్వారా, ఉద్యోగ అవకాశాలు పెరిగి భారత ఆర్థికాభివృద్ధికి సహకరించే అవకాశాలు మరింత విస్తరించనున్నాయి. భారత ప్రజలకు తెలియజేయడం కోసం భారతీయ జనతా పార్టీ షాద్ నగర్ మునిసిపల్ అధ్యక్షుడు కోరమోని హరిభూషణ్ పటేల్ ఈ విజయం గురించి గర్వంగా, సంతోషంగా మాట్లాడుతూ ప్రధాని మోడీ నాయకత్వంలో దేశం సాధిస్తున్న ప్రగతి మరింత వేగవంతమవుతుందని, విద్యుత్ వాహనాల మార్పిడిలో భారత్ సూపర్ పవర్‌గా తలదాచుకుంటుందని తెలియజేశారు. భారత ప్రభుత్వం విద్యుత్ వాహనాల విప్లవంలో దేశాన్ని శ్రేణి దేశాల జాబితాలోకి చేర్చడానికి అన్ని వనరులనూ సమర్థంగా ఉన్నాయి.



# షాద్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అగ్ని ప్రమాదాలు నివారణ చర్యలు

**షాద్ నగర్ ఆగస్ట్25:**షాద్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో, షాద్ నగర్ అగ్ని మాపక సిబ్బంది సహకారంతో "అగ్ని ప్రమాదం జరుగకుండా తీసుకొనే జాగ్రత్తలు -ప్రమాదం జరిగినప్పుడు తీసుకొనే చర్యలు" పై వర్క్ షాప్ జరిగింది. ఈ సందర్భంగా షాద్ నగర్ అగ్ని మాపక సిబ్బంది విద్యార్థులకు అగ్ని మండడానికి, 1)మండే స్వభావం కలిగి ఉన్న వస్తువు, 2) ఉష్ణం 3) ఆక్సిజన్ అనే మూడు కారకాలు దోహదం చేస్తాయని, కాబట్టి వస్తువు మండకుండా ఉండాలంటే,ఈ మూడింటిని వేరు చేయాలని తెలిపారు.కూలింగ్, స్టార్వేషన్, స్మొథరింగ్ అనే మూడు పద్ధతుల్లో అగ్ని ప్రమాదం నుండి ఎలా రక్షించుకోవాలో ప్రయోగాత్మకంగా చూపారు. అగ్ని ప్రమాదం




జరిగినప్పుడు 101 లేదా 112కు వెంటనే డయల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎల్.కమల రోజూ ఇంట్లో వాడే ఎల్.పి.జి. సిలిండర్లలో మీథేన్ ద్రవరూపంలో ఉంటుందని, అది వాతావరణంలోకి విడుదలైన పుడు ఆక్సిజన్ తో కలిసి వాయు రూపంలోకి మారుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ -ప్రిన్సిపాల్ పి.శ్రీనివిసులు, ఎన్.ఎస్.ఎస్. ప్రొగ్రాం ఆఫీసర్ డా.ఎస్.రవి ప్రసాద్, అధ్యాపకులు జి.విజయ జ్యోతి, డా.కె.జయ, డా.అనురాధ, యాదగిరి, సుష్మ, అరుణ, కె.కృష్ణవేణి, చామంతి,నాగలింగం, ఫిజికల్ డైరెక్టర్ డా.ఎస్.నదేరా బేగంలతో పాటు ఎన్.ఎస్.ఎస్.వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత

**జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.**

**నారాయణపేట్ జిల్లా /**బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ - జిల్లా మహిళా సాధికారత కేంద్రం (డి ఎచ్ ఈ డబ్ల్యూ ) ఆధ్వర్యంలో జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో బాల్య వివాహాలకు సంబంధించిన గోడ పత్రికను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) సంచిత్ గంగ్వార్ , జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీను , ట్రైనింగ్ కలెక్టర్ ప్రణయ్ కుమార్ విడుదల చేశారు.బాలికలను రక్షిద్దాం-బాలికలను చదివిద్దాం అనే నినాదంతో బాలికా విద్యపై ప్రత్యేక శ్రద్ధ, లింగ సమానత్వం , బాల్య వివాహాల నిర్మూలనకు బాధ్యతాయుతంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో



జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) సంచిత్ గంగ్వార్ , జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీను , ట్రైనింగ్ కలెక్టర్ ప్రణయ్ కుమార్ , మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ




అధికారులు శ్రీలత, కరిష్మ, సాయి, నర్సింహులు, అనిత, నరసింహ, లక్ష్మీకాంత్ మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరూ రక్తదానం చేయాలి: రాజ్ కుమార్ రెడ్డి

**-బ్రహ్మ కుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం నారాయణపేట శాఖ ఆధ్వర్యంలో రక్తదానం**
**-రక్తదానం చేసిన ఫౌండేషన్ సభ్యులు**

**నారాయణపేట జిల్లా /** ప్రతిఒక్కరూ రక్తదానం చేసి ప్రాణ దాతలుగా మారాలని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి సూచించారు. బ్రహ్మ కుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం నారాయణపేట శాఖ ఆధ్వర్యంలో సోమవారం నారాయణపేట శాఖ కార్యాలయ ఆవరణలో మహా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ బ్రహ్మ కుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం నారాయణపేట శాఖ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని కొనియాడారు. బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో మహా రక్తదానాన్ని చేపట్టడం అభినందనీయమని అన్నారు. సంస్థ చేస్తున్న సేవలకు తమ సంపూర్ణ సహకారం ఉంటుందని తెలిపారు. అంతకుముందు జరిగిన పూజలో పాల్గొన్నారు. అనంతరం రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లను రాజ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా బ్రహ్మ కుమారిస్ రాజ్ కుమార్ రెడ్డికి మిఠాయిలు తినిపించి జ్ఞాపికను బహూకరించారు. ఈ కార్యక్రమంలో బీకే.జయ, బీకే.అనసూయ, ఆత్మీయులు బీకే.నరేందర్, బీకే.వెంకటేష్, రాఘునాథ్, ప్రభులింగం,సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ

**నారాయణపేట జిల్లా /**దామరగిద్ద మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. హైరిస్క్, నాన్ ప్రైమీ, ప్రైమి, ప్రసవాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఈ డీ డీ క్యాలెండర్ లో పూర్తి వివరాలు వాటి సంఖ్యలతో సహా నమోదు చేయాలన్నారు. ఆస్పత్రి లో జరిగే ప్రసవాల వివరాలను తెలుసుకున్నారు. ఆస్పత్రి లో రోజువారి ఓ పీ వివరాలను అడిగి ఎక్కువగా ఎలాంటి రుగ్మతలతో వస్తున్నారని డాక్టర్ ను ప్రశ్నించగా రోజూ 100 నుంచి 120 మంది వివిధ రకాల రుగ్మతలతో వస్తారని కలెక్టర్ కు తెలిపారు. ప్రస్తుతం ప్రబలే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమతంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ఆస్పత్రికి వైద్య పరీక్షల నిమిత్తం వచ్చిన వారితో మాట్లాడి వైద్య సేవల గురించి ఆరా తీశారు. ఆస్పత్రి లో వైద్య



పరీక్షలు చేసుకుని ఆసుపత్రి బయట బస్సు కోసం ఎదురు చూస్తున్న ఓ వృద్ధురాలిని గమనించిన కలెక్టర్ ఆ వృద్ధురాలికి ఎలాంటి వైద్య పరీక్షలు చేశారని లోపల ఉన్న వైద్యురాలిని బయటికి పిలిచి మరీ వాకబు చేశారు. వృద్ధురాలికి మెరుగైన వైద్యం కోసం జిల్లా ఆస్పత్రికి తరలించే ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ తిరుపతయ్య, ఎంపీడీఓ సాయి లక్ష్మి, డాక్టర్ ఐశ్వర్య తదితరులు ఉన్నారు.

# దాదా కొత్త ఇన్నింగ్స్ ప్రిటోరియా క్యాపిటల్స్ హెడ్‌కోచ్‌గా గంగూలీ

ఢిల్లీ: భారత క్రికెట్ జట్టు మాజీ సారథి సౌరవ్ గంగూలీ తన కెరీర్‌లో కొత్త ఇన్నింగ్స్ మొదలపెట్టనున్నాడు. దక్షిణాఫ్రికాలో జరిగే 'ఎస్ఏ20' లీగ్‌లో ప్రిటోరియా క్యాపిటల్స్ జట్టుకు దాదా హెడ్‌కోచ్‌గా వ్యవహరించనున్నా డు. ఈ మేరకు ప్రిటోరియా క్యాపిటల్స్ ఆదివారం తమ సోషల్ మీడియా ఖాతాల వేదికగా ఈ విషయాన్ని వెల్లడించింది. 2026 సీజన్ నుంచి గంగూలీ తన బాధ్యతలను చేపట్టనున్నాడు. ప్రిటోరియా జట్టును ఢిల్లీ క్యాపిటల్స్ (జేఎస్‌డబ్ల్యూ స్పోర్ట్స్) నిర్వహిస్తున్న విషయం విదితమే. క్యాపిటల్స్‌తో దాదాకు చాలాఏండ్లుగా మంచి అనుబంధముంది. బీసీసీఐ అధ్యక్షుడిగా బాధ్యతలను చేపట్టకముందు ఐపీఎల్‌లో ఢిల్లీ జట్టుకు అతడు 2018-19 సీజన్లకు టీమ్ డైరెక్టర్‌గా వ్యవహరించాడు. గతేడాది జేఎస్‌డబ్ల్యూ డైరెక్టర్ ఆఫ్ క్రికెట్‌గానూ బాధ్యతలు చేపట్టాడు. ఒక జట్టుకు పూర్తిస్థాయిలో హెడ్‌కోచ్‌గా పనిచేయనుండటం దాదాకు



ఇదే మొదటిసారి. మరి బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ (క్యాబ్), బీసీసీఐని సమర్థవంతంగా నడిపించిన దాదా.. హెడ్‌కోచ్‌గా ఎలాంటి ముద్ర వేస్తాడో చూడాలి.

# లాస్ట్ ఓవర్, చివరి బంతికి 6 పరుగులు అవసరం సంజు సామ్సన్ జట్టుకు ట్విస్ట్

కేరళ క్రికెట్ లీగ్ 2025లో ఆదివారం తిరువనంతపురంలో జరిగిన మ్యాచ్ చాలా ఉత్కంఠగా కొనసాగింది. కొచ్చి బ్లూ టైగర్స్ తో ఆరీస్ కొల్లం సైలర్స్‌తలపడ్డాయి. ఆ క్రమంలో చివరి బంతి వరకు నరాలు తెగే ఉత్కంఠతో సాగిన ఈ మ్యాచ్‌లో సంజు సామ్సన్ టీమ్‌కి మహమ్మద్ ఆషిక్ ట్విస్ట్ ఇచ్చి జట్టను గెలిపించాడు. మొదట బ్యాటింగ్ చేసిన కొల్లం సైలర్స్ 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 236 పరుగుల భారీ స్కోర్ సాధించింది. విష్ణు వినోద్ (94), కెప్టెన్ సచిన్ బేబీ (91) విజృంభించారు. ఈ స్కోర్‌ని చూస్తే, కొచ్చి టైగర్స్‌కి టార్గెట్ చాలా కష్టమనిపించింది. కానీ, సంజు సామ్సన్ కేవలం 51 బంతుల్లో 121 పరుగులు చేసి అదరగొట్టాడు. అతడి బ్యాటింగ్ సమయంలో స్టేడియం అంతా హోరెత్తిపోయింది. కానీ, అసలు ఉంత్కంఠ చివరి ఓవర్‌లో స్టార్ట్ అయింది. కొచ్చి టైగర్స్‌కి 6 బంతుల్లో 17 పరుగులు కావాలి. మహమ్మద్ ఆషిక్ క్రీజ్‌లో ఉన్నాడు. మొదటి రెండు బంతుల్లోనే బౌండరీ, సిక్సర్‌తో ఆషిక్ అదరగొట్టాడు. మూడో బంతికి సింగిల్ తీసి ఆల్ఫీ ఫ్రాన్సిస్ జాన్‌ని స్ట్రైక్‌లోకి తెచ్చాడు. కానీ, నాలుగో బంతికి జాన్ (7) ఔట్ అయ్యాడు. అయినా, రనౌట్ అయ్యే సమయంలో ఆషిక్‌ని మళ్లీ స్ట్రైక్‌లోకి వచ్చాడు. ఐదో బంతికి పరుగు రాలేదు. దీంతో చివరి బంతికి 6 పరుగులు కావాలి. స్టేడియం మొత్తం



సైలెంట్ అయింది. ఆ క్రమంలో ఆషిక్ బంతిని బలంగా కొట్టాడు..అది సిక్సర్. చివరకి కొచ్చి టైగర్స్ 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఆ సిక్సర్‌తో గ్రౌండ్‌లోకి వచ్చిన సంజు సామ్సన్ మొహంలో ఆనందం కనిపించింది. 121 పరుగులతో సంజు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ గెలుచుకున్నాడు. ఈ విజయంతో కొచ్చి టైగర్స్ తమ మూడు మ్యాచ్‌లలో 3 విజయాలతో మంచి జోరుతో ఉంది. సంజు సామ్సన్ టీ20 ఇంటర్నేషనల్ కెరీర్ గురించి చెప్పాలంటే, 42 మ్యాచ్‌లలో 38 ఇన్నింగ్స్‌లో 861 పరుగులు చేశాడు. తన యావరేజ్ 25.38, మూడు సెంచరీలు, రెండు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. గత ఏడాది నుంచి ఓపెనర్‌గా సంజు కొత్త జోష్‌లో కనిపిస్తున్నాడు. బంగ్లాదేశ్, సౌత్ ఆఫ్రికా సిరీస్‌లలో 5 ఇన్నింగ్స్‌లలో మూడు సెంచరీలు బాదాడు. సెప్టెంబర్ 9 నుంచి యూఏఈలో జరిగే ఆసియా కప్‌కి కూడా సంజు భారత జట్టులో స్థానం దక్కించుకున్నాడు.

# టీమ్ ఇండియాకు కొత్త స్పాన్సర్ షిప్ పోటీలో టయోటా, ఫిన్‌టెక్ స్టార్టప్

టీమ్ ఇండియా క్రికెట్‌కు సంబంధించి ఒక హాట్ హాట్ న్యూస్ వచ్చేసింది. మన ఇండియన్ క్రికెట్ టీమ్‌కి టైటిల్ స్పాన్సర్‌గా ఉన్న డ్రీమ్11 తాజాగా షాకింగ్ నిర్ణయం తీసుకుంది. ఇకపై టీమ్ ఇండియాకు స్పాన్సర్ చేయమని చెప్పింది. దీంతో కొత్త స్పాన్సర్ కోసం వేట మొదలెట్టింది. ఈ క్రమంలోనే సెప్టెంబర్ 9 నుంచి యూఏఈలో జరగబోయే ఆసియా కప్‌కి ముందు ఈ స్పాన్సర్‌షిప్ హడావిడి మొదలైంది. డ్రీమ్11 ఎందుకు వెనక్కి తగ్గిందంటే, ఇటీవల పార్లమెంట్‌లో ఆన్‌లైన్ గేమింగ్ రెగ్యులేషన్ బిల్ ఆమోదం పొందింది. ఈ బిల్ కారణంగా డ్రీమ్11 కి తమ నిర్ణయాన్ని తెలియజేసింది. పోటీలో రెండుఈ క్రమంలో రెండు పెద్ద సంస్థలు టీమ్ ఇండియాకు స్పాన్సర్ కోసం ముందుకొచ్చాయని నివేదికలు చెబుతున్నాయి. వాటిలో ఒకటి టయోటా మోటార్ కార్పొరేషన్, రెండోది ఒక ఫిన్‌టెక్ స్టార్టప్. టయోటా లాంటి గ్లోబల్ బ్రాండ్, ఇంకోవైపు కొత్తగా ఊపందుకుంటున్న ఫిన్‌టెక్ స్టార్టప్ ఈ రెండూ రేసులో ఉన్నాయి. కానీ ఇంకా అధికారిక టెండర్ ప్రాసెస్ మొదలు కాలేదు. జెర్సీలు మాత్రం..ఇక ఆసియా కప్ జెర్సీల విషయానికొస్తే, డ్రీమ్11 లోగోతో జెర్సీలు ఇప్పటికే ప్రింట్ అయిపోయాయట. కానీ, ఈ



కొత్త అప్?డేట్ కారణంగా ఆ జెర్సీలు ఆసియా కప్‌లో ఉపయోగించరు. ఇప్పుడు కొత్త స్పాన్సర్ లోగోతో జెర్సీలు తయారు చేయాల్సి ఉంటుంది. సెక్రటరీ దేవజిత్ సైకియా ఈ విషయంపై స్పందిస్తూ మేం దేశంలోని చట్టాలను పాటిస్తాం. ఒకవేళ ఏదైనా అనుమతించబడకపోతే, మేం దాన్ని చేయమని అన్నారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ప్రతి విధానాన్ని అనుసరిస్తుందన్నారు. ఆసియా కప్ సెప్టెంబర్ 9న దుబాయ్, అబుదాబిలలో మొదలై, సెప్టెంబర్ 28న ఫైనల్‌తో ముగుస్తుంది. దీంతో ఇప్పుడు కొత్త స్పాన్సర్ ఎవరవుతారన్న దానిపైనే ఆసక్తి నెలకొంది. టయోటా లాంటి జెయింట్ గెలుస్తుందా? లేక ఫిన్‌టెక్ స్టార్టప్ సర్‌ప్రైజ్ ఇస్తుందా అనేది చూడాలి మరి.

# వరల్డ్ ఆర్చరీ యూత్ చాంపియన్‌షిప్స్‌లో స్వర్ణం


అంతర్జాతీయ క్రీడా యవనికపై తెలంగాణ కీర్తి పతాకం మరోసారి రెపరెపలాడింది. కెనడా వేదికగా జరుగుతున్న ప్రతిష్టాత్మక వరల్డ్ ఆర్చరీ యూత్ చాంపియన్‌షిప్స్‌లో తెలంగాణ అమ్మాయి, పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం సుల్తానపూర్ గ్రామానికి చెందిన తానిపర్తి చికిత స్వర్ణంతో కొత్త చరిత్రను సృష్టించింది. జూనియర్ వరల్డ్ చాంపియన్‌గా పరిగణించే ఈ పోటీల్లో చికిత.. మహిళల కాంపౌండ్ వ్యక్తిగత విభాగంలో పసిడి నెగ్గింది. భారత కాలమానం ప్రకారం శనివారం అర్ధరాత్రి జరిగిన ఫైనల్‌లో చికిత.. 142-136తో కొరియా షూటర్



యెరిన్ పార్క్‌ను చిత్తు చేసి గోల్డ్‌మెడల్‌ను ముద్దాడింది. యూత్ వరల్డ్ చాంపియన్‌షిప్స్ లోని ఈ విభాగంలో భారత్ స్వర్ణం గెలవడం ఇదే ప్రథమం కావడం విశేషం. ఆరంభ రౌండ్ నుంచి అద్భుత ప్రదర్శనతో రాణించిన ఈ పెద్దపల్లి అమ్మాయి.. క్వార్టర్స్‌లో భారత్‌కే చెందిన పరిణీత్ కౌర్‌ను ఓడించగా సెమీస్‌లో స్పెయిన్ షూటర్ పౌలా డియాజ్ మొరిల్లాస్‌ను మట్టికరిపించింది. గత మేలో చైనా వేదికగా జరిగిన వరల్డ్ కప్ స్టేజ్-2లో జ్యోతి సురేఖ, మధురతో కలిసి టీం సిల్వర్ మెడల్‌ను సాధించిన చికిత.. తాజాగా వరల్డ్ ఆర్చరీ యూత్ చాంపియన్ షిప్ పోటీల్లో గోల్డ్ మెడల్ సొంతం చేసుకోవడంతో ఆమె దాదాపుగా 20వ ర్యాంకుకు ఎగబాకనుంది. చికిత గోల్డ్ మెడల్ సాధించడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# మార్కెట్‌లో ఎక్కడ బెస్ట్ డీల్‌కు దొరికితే అక్కడే చమురు కొంటాం


: యూఎస్ టారిఫ్‌లపై భారత్రష్యా చమురు కొనుగోలును కారణంగా చూపి భారత్ పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అదనపు టారిఫ్‌లు విధించిన విషయం తెలిసిందే. అమెరికా తీరుపై రష్యాలోని భారత రాయబారి తాజాగా ఘాటుగా స్పందించారు. ఈ మేరకు అమెరికా నిర్ణయాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. యూఎస్ టారిఫ్ ఆంక్షలపై మాస్కోలోని భారత రాయబారి వినయ్ కుమార్ మాట్లాడుతూ.. ఎక్కడ బెస్ట్ డీల్ ఉంటే అక్కడి నుంచే భారత్ చమురు కొనుగోలు చేస్తుందని కుండబద్దలు కొట్టారు. 'టారిఫ్‌ల విషయంలో అమెరికా నిర్ణయం అన్యాయమైనది, అసమంజసం. ఇది ఫెయిర్ ట్రేడ్ రూల్స్‌ను అణచివేయడమే. దేశంలోని 140 కోట్ల మంది ప్రజలకు ఇంధన భద్రత కల్పించడమే మా మొదటి ప్రాధాన్యం. దేశ ప్రజల ప్రయోజనాల దృష్ట్యా మార్కెట్‌లో బెస్ట్ డీల్‌తో ఎక్కడ చవకగా దొరికితే అక్కడ నుంచే భారత్ చమురు కొనుగోలు చేస్తుంది.



ప్రస్తుతం అదే జరుగుతోంది. రష్యాతో భారత సహకారం కారణంగానే అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు స్థిరంగా ఉన్నాయి' అని భారత రాయబారి స్పష్టం చేశారు.

# లాభమా. నష్టమా. పండుగ సీజన్‌లో నో-కాస్ట్ ఈఎంఐల వెనుక అసలు కథేంటి

పండుగ సీజన్ వస్తోంది. వినాయక చవితి మొదలు దాదాపు రెండు నెలలపాటు వరుసగా పండుగలు రాబోతున్నాయి. దేశవ్యాప్తంగా ఓనమ్, నవరాత్రి, దసరా, దీపావళి ఇలా ఆగస్టు ఆఖరు నుంచి అక్టోబర్ వరకు కొద్ది రోజుల తేడాతో పండుగ వాతావరణమే ఉంటుందంతా. దీనికి తగ్గట్టుగానే మార్కెట్‌లో కూడా సందడి నెలకొంటుంది. ఇక ఆన్‌లైన్ మారెట్‌లో ఆఫర్లు సరేసరి. ముఖ్యంగా నో-కాస్ట్ ఈఎంఐలు కస్టమర్లను ముంచెత్తుతూ ఉంటాయి. అయితే మనకు ఇవి లాభమా నష్టమా!ఇదీ సంగతి..అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, మీషో, మింత్రా ఇలా అనేక ఆన్‌లైన్ షాపింగ్ వేదికల్లో పండుగ సీజన్ వచ్చిందంటే చాలు ఎక్కడలేని ఆఫర్లు కనిపిస్తాయి. కస్టమర్లను టెంప్ట్ చేసేలా ఉంటాయవి. వీటిలో పలు ఈఎంఐ ఆఫర్లు, ప్రధానంగా నో-కాస్ట్ ఈఎంఐ ఆఫర్లు దర్శనమిస్తుంటాయి. ఎస్బీఐ, యాక్సిస్, ఐసీఐసీఐ, కొటక్ మహీంద్రా, ఫెడరల్, హెచ్‌డీఎఫ్‌సీ తదితర బ్యాంకులతోపాటు బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి నాన్ బ్యాంకింగ్ సంస్థలూ వీటిని అందిస్తాయి. అయితే మీరు చేసే లావాదేవీకి సంబంధించి ఉన్న డాక్యుమెంట్లను పూర్తిగా చదివితే ఉత్తమం. ఉదాహరణకు మ్యూచువల్ ఫండ్ ప్రకటనల్ని చూస్తే.. 'మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు మార్కెట్ రిస్క్‌లకు లోబడి ఉంటాయి. స్కీంకు సంబంధించిన అన్ని పత్రాలను జాగ్రత్తగా చదవండి' అని ఉంటుంది.దీన్నిబట్టి అర్థం చేసుకోవచ్చు డాక్యుమెంట్లలో ఏముందనేది తెలుసుకోవడం ఎంత ముఖ్యమోనని. కనుక మనకు తెలియని కొన్ని చార్జీలు కూడా




ఈ నో-కాస్ట్ ఈఎంఐలకు జత కలిసి ఉండొచ్చు. అన్నిసార్లూ ఇలాగే ఉంటుందనేది కాదు. కానీ ముందే పరిశీలించడం తెలివైన పని. మీరు కొనే వస్తువు ధరను మీరు ఎంచుకున్న నెలలతో భాగించండి. ఆ వచ్చేదే ఈఎంఐగా ఉంటే సమస్య లేదు. అంతకన్నా ఎక్కువగా ఉంటే ఏవేవో చార్జీలు పడ్డాయన్నమాటే. ఆయా బ్యాంకులనుబట్టి ఇవి రూ.199 నుంచి రూ.299దాకా ఉంటాయి. అలాగే ప్రాసెసింగ్ ఫీజులుంటాయి. వీటిపై జీఎస్టీ సైతం పడుతుంది. ఇక ఒక్క ఈఎంఐ చెల్లించకపోయినా.. ఆలస్య రుసుములు, జరిమానాలు, వడ్డీలు విధిస్తారు. పైగా క్రెడిట్ స్కోర్ దెబ్బతింటుంది. సంప్రదాయ మార్కెట్‌లో. ఈఎంఐల్లో కాకుండా ఒకేసారి నగదు చెల్లించి కొనే వీలుంటే.. ఒక వస్తువుపై ఆన్‌లైన్‌లో కనిపించే ధరకన్నా మన దగ్గర్లోని దుకాణాలు లేదా ఆయా స్టోర్లలోనే దాని రేటు తక్కువగా ఉంటుంది. అందుకే ఏదైనా వస్తువును ఆన్‌లైన్‌లో షాపింగ్ చేయాలనుకుంటే మార్కెట్‌లో రేట్లు ఎలా ఉన్నాయి? అన్నది చూసుకోవాలి. దుకాణదారులతో బేరమాడితే ఇంకా తక్కువకు వచ్చే వీలున్నది. పైగా ప్రాసెసింగ్ ఫీజులు, ఇతర అనవసరపు చెల్లింపులకు తావులేకుండా డీల్ చేసుకోవచ్చు. కాబట్టి ఈ పండుగ సీజన్ షాపింగ్‌ను పక్కాగా ప్లాన్ చేసుకోండి. బయట మార్కెట్‌లో, ఆన్‌లైన్‌లో ఏయే ధరలున్నాయి అన్నది చూసుకోండి. బ్యాంక్ క్రెడిట్, డెబిట్ కార్డులపై లభించే ఆఫర్లనూ గమనించి ముందుకెళ్తే మరింత లాభదాయకం.

# లాభాల స్వీకరణకు అవకాశం

మార్కెట్ పల్స్ దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాల్లో కదలాడుతున్నాయి. మునుపటి వారం ముగింపుతో చూస్తే గత వారం సెన్సెక్స్ 709.19 పాయింట్లు ఎగిసి 81,306.85 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 238.80 పాయింట్లు ఎగబాకి 24,870.10 వద్ద నిలిచింది. అంతకుముందు వారం కూడా సూచీలు లాభాల్లోనే స్థిరపడ్డాయి. ఈ నేపథ్యంలో వరుస లాభాల నడుమ మదుపరులు లాభాల స్వీకరణకు పెద్దపీట వేయవచ్చన్న అంచనాలైతే ఉన్నాయి. పైగా ఈ వారం ఎఫ్అండ్‌వో ఎక్స్‌పైరీ తేదీలు ఉండటం కూడా మదుపరుల ట్రేడింగ్‌ను ప్రభావితం చేయనున్నాయి. ఇక డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ, విదేశీ మదుపరుల పెట్టుబడులు ముఖ్యం. కొత్తగా రాబోయే ట్రంప్ టారిఫ్‌లూ కీలకమే. అమ్మకాల ఒత్తిడి కనిపిస్తే నిఫ్టీకి 24,500 పాయింట్ల స్థాయి కీలకం. దీనికి దిగువన ముగిస్తే 24,300 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. అయితే అమెరికా ఫెడ్ రిజర్వ్ వడ్డీరేట్లను తగ్గిస్తామన్న సంకేతాలను ఇస్తున్నది. దీంతో సూచీలు పరుగందుకుంటే ఈ వారం



నిఫ్టీ 25,200-25,400 స్థాయికి వెళ్లవచ్చు. గమనిక. స్టాక్ మార్కెట్ పెట్టుబడులు రిస్క్‌తో కూడుకున్నవి. చేయనున్నాయి. ఇక డాలర్‌తో పోల్చితే వివిధ దేశ, విదేశీ పరిణామాలు ట్రేడింగ్‌ను ఎక్కువగా ప్రభావితం చేస్తుంటాయి. కాబట్టి ఇక్కడ ఒడిదొడుకులు చాలా సహజం. పెట్టుబడులు పెట్టే ముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవడం, ఆయా సాధనాల డాక్యుమెంట్లను క్షుణ్ణంగా చదువుకోవడం ఉత్తమం. అలాగే పైన పేర్కొన్న సూచనలు విశ్లేషకుల అభిప్రాయం మాత్రమే. దీనికి మా పత్రిక ఎటువంటి బాధ్యత వహించదు. ఎవరి పెట్టుబడులకు వారిదే బాధ్యత. అవగాహన కోసమే ఈ మార్కెట్ పల్స్.

# మొరాయించిన ఎయిర్‌టెల్ సేవలు కంపెనీపై యూజర్ల ఆగ్రహం

భారతీ ఎయిర్‌టెల్ నెట్‌వర్క్ మరోసారి మొరాయించింది. ఈ సారి బెంగళూరు, చెన్నై, కోల్‌కతా, హైదరాబాద్ సహా పలు కీలక నగరాల్లో ప్రభావం కనిపించింది. ఈ నెల 8న ఢిల్లీ ఎన్‌సీఆర్ పరిధిలో ఎయిర్‌టెల్, జియో నెట్‌వర్క్ నిలిచిపోయిన విషయం తెలిసిందే. దాంతో కాల్స్, ఎస్ఎంఎస్, ఇంటర్‌నెట్ సేవలు స్తంభించాయి. డౌన్‌డెటెక్టర్ నుంచి వచ్చిన డేటా ప్రకారం.. మధ్యాహ్నం 12:15 గంటల ప్రాంతంలో ఫిర్యాదులు వచ్చాయి. 7,100 మందికి పైగా వినియోగదారులు ఎయిర్‌టెల్ నెట్‌వర్క్ పనిచేయడం లేదని పేర్కొన్నారు. ఎయిర్‌టెల్ కస్టమర్ సపోర్ట్ హ్యాండిల్ ఎయిర్‌టెల్ కేర్స్ 'ఎక్స్' వేదికగా ఒక ప్రకటన విడుదల చేసింది. 'తాత్కాలిక కనెక్టివిటీ సమస్య'గా పేర్కొంది. సమస్యను గంటలోగా పరిష్కారమవుతుందని పేర్కొంది. యూజర్లు తమ మొబైల్స్‌ను రీ స్టార్ట్ చేయాలని కంపెనీ సూచించింది. ఎయిర్ ట్వీట్‌లో 'ఈ అసౌకర్యానికి మమ్మల్ని క్షమించండి. ఈ సమస్య తాత్కాలిక కనెక్టివిటీ అంతరాయం కారణంగా జరుగుతుంది. దాదాపు ఒక గంటలో పరిష్కారమవుతుంది. మీ మొబైల్‌ను ఒకసారి రీస్టార్ట్ చేయండి' అని పేర్కొంది. నెట్‌వర్క్‌లో అంతరాయంపై సోషల్ మీడియా వేదికగా యూజర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఈ రోజు బెంగళూరులో ఎయిర్‌టెల్ ఇంటర్‌నెట్ నిలిచిపోయింది. కంపెనీ వినియోగదారులకు ముందుగానే తెలియజేయకూడదా?' అంటూ ఓ యూజర్ ప్రశ్నించాడు. మరొక యూజర్ 'గత 6 గంటలుగా ఎయిర్‌టెల్ పోస్ట్‌పెయిడ్ సేవలు నిలిచిపోయాయి. కాల్స్ రావడం లేదు. ఇంటర్నెట్ కూడా స్తంభించింది. కస్టమర్ కేర్ నుంచి కూడా స్పందన లేదు. చర్య తీసుకోవాలి' అంటూ డిమాండ్ చేశాడు.

# ఈ వయస్సులోను నాగార్జున ఇంత బిజీనా ఒకవైపు షోస్, మరోవైపు సినిమాలు


కెరీర్‌ని ఎప్పుడు ఎలా మలచుకోవాలో నాగార్జునకి తెలిసినంతగా ఎవరికి తెలియక పోవచ్చు. ఆయన ఫ్లాపులు వచ్చిన అధైర్య పడరు. ఈ వయస్సులోను కూడా ఉత్సాహంగా సినిమాలు, టీవీ షోస్, యాడ్స్‌తో బిజీ బిజీగా గడిపేస్తున్నారు. ఈ ఏడాది మల్టీ-స్టారర్ ప్రాజెక్టులు, పవర్‌ఫుల్ పాత్రలతో తెరపై ఆకట్టుకుంటూ, వెర్సటైల్ యాక్టింగ్‌తో సత్తా చాటుతున్నారు నాగ్. హీరోగా కాకుండా సపోర్టింగ్ పాత్రలు చేసిన కూడా అవి ప్రేక్షకులని ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ఈ ఏడాది నాగార్జున కుబేర, కూలీ చిత్రాలతో ప్రేక్షకులని పలకరించగా, కుబేరలో పాజిటివ్ షేడ్స్ ఉన్న దీపక్ పాత్రలో నటించారు. కూలీలో మాత్రం పవర్ ఫుల్ నెగటివ్ రోల్ సైమన్‌గా కనిపించారు.స్టార్డమ్‌ను పక్కన పెట్టి, ఇతర హీరోల సినిమాల్లో ముఖ్యమైన పాత్రలు చేయడమంటే చిన్న విషయం కాదు. కానీ నాగార్జున ఆ ఛాలెంజ్ స్వీకరించి సత్తా చాటుతున్నారు. ఈ రెండు పాత్రల ద్వారా ఆయనకు టాలీవుడ్‌తో పాటు ఇతర ఇండస్ట్రీల్లోనూ మార్కెట్ పెరిగింది. ఇప్పుడు నాగార్జున తన కెరీర్‌లో ఓ మైలురాయిగా నిలవబోయే 100వ సినిమా కోసం సిద్ధమవుతున్నారు. ఈ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల ఓ టాక్ షోలో మాట్లాడిన నాగార్జున, తన 100వ సినిమాకు తమిళ డైరెక్టర్ కార్తీక్ ను ఎంపిక చేసినట్టు తెలిపారు.ఈ సినిమా త్వరలోనే పూజా కార్యక్రమాలతో ప్రారంభం కానుంది. ప్రస్తుత సమాచారం ప్రకారం, ఇది యాక్షన్-ప్యాక్డ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా తెరకెక్కబోతోంది. "కింగ్ 100" అనే టైటిల్ పరిశీలిస్తున్నట్టు ప్రచారం జరుగుతుంది. మరోవైపు నాగార్జున బిజీ షెడ్యూల్ ఇక్కడితోనే ఆగలేదు. బిగ్ బాస్ సీజన్ 9 కు కూడా హోస్ట్‌గా కూడా వ్యవహరించనున్నారు. సెప్టెంబర్‌లో ఇది మొదలు కానుంది. ఒకవైపు రియాలిటీ షో షెడ్యూల్, మరోవైపు సినిమా షూటింగ్.. రెండింటినీ సమాంతరంగా నిర్వహించేందుకు నాగార్జున ప్లాన్ చేసుకున్నట్టు తెలుస్తుంది.



మొత్తానికి 2025లో నాగ్ బిజీయెస్ట్ స్టార్‌గా మారారు. నాగార్జున తన 100వ సినిమాలో చాలా డైనమిక్ పాత్రలో కనిపించనున్నారట. ఎమోషన్స్, యాక్షన్, ఫ్యామిలీ డ్రామా అన్నీ కలగలిసిన ఈ చిత్రం ఆయన కెరీర్‌కు మైల్ స్టోన్‌గా మారాలని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.

# బాలకృష్ణకి ప్రత్యేక అభినందనలు తెలిపిన పవన్ కళ్యాణ్ కారణం ఏంటంటే.

గాడ్ ఆఫ్ మాసెస్' నందమూరి బాలకృష్ణ భారతీయ సినిమా చరిత్రలో హీరోగా 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయనని లోని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గోల్డ్ ఎడిషన్ గుర్తింపుతో సత్కరించింది. భారతీయ చలనచిత్ర చరిత్రలో ఇలాంటి గౌరవం పొందిన మొట్ట మొదటి నటుడిగా బాలకృష్ణ రికార్డులకెక్కాడు. ఇక ఈ అసాధారణమైన విజయాన్ని పురస్కరించుకుని ఆగస్టు 30న హైదరాబాద్‌లో ఒక భారీ సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఐదు దశాబ్దాల పాటు సినీ పరిశ్రమలో బాలకృష్ణ సాధించిన విజయాలను ఈ సందర్భంగా వేడుకగా జరుపుకోనున్నారు. బాలకృష్ణ అభిమానులు, చిత్ర పరిశ్రమలోని ప్రముఖులు ఈ అరుదైన ఘనతపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. బాలయ్య 50 ఏళ్ల సినీ ప్రయాణం భారతీయ చలనచిత్ర చరిత్రలో ఒక సువర్ణాధ్యాయమని చంద్రబాబు ప్రశంసలు కురిపించారు. తరతరాలుగా ప్రజలచేత ఆరాధించబడిన నటుడు, సినిమా పట్ల చూపించిన అంకితభావం ఆయనని 50 సంవత్సరాల పాటు లీడ్ హీరోగా ఉండేఆ చేసింది. ఈ ప్రయాణం ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఒక గోల్డెన్ చాప్టర్ గా నిలుస్తుంది అని అన్నారు. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గుర్తింపు పొందడం ఆయన అసాధారణ ప్రయాణానికి నిదర్శనం అంటూ చంద్రబాబు ప్రశంసలు కురిపించారు. ఈ చరిత్రాత్మక మైలు రాయిని సొంతం చేసుకున్న మన బాలయ్యకు అభినందనలు అని సోషల్ మీడియాలో రాసుకొచ్చారు చంద్రబాబు.ఇక కొద్ది సేపటి క్రితం ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. బాలనటుడిగా తెలుగు చలన చిత్ర రంగంలోకి స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి నట వారసుడిగా అడుగుపెట్టి జానపదాలు, కుటుంబ కథా చిత్రాలు, యాక్షన్ చిత్రాలతో ప్రేక్షకులను మెప్పిస్తూ, నట జీవితంలో 50 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణం పూర్తి చేసుకున్న తరుణంలో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ( లండన్) లో చోటు సాధించిన ప్రముఖ నటులు, హిందూపురం %మీూా%, పద్మ భూషణ్ శ్రీ నందమూరి బాలకృష్ణ గారికి మన స్ఫూర్తిగా అభినందనలు తెలియజే స్తున్నాను. ఆయన మరిన్ని సంవత్సరాలు తన నటనతో ప్రేక్షకులను అలరిస్తూ, ప్రజాసేవలో ఆకాంక్షిస్తు న్నాను అని తన ఎక్స్‌లో రాసుకొచ్చారు.



# కుమార్తె దువా ఫోటో లీక్‌పై దీపిక పదుకోన్ ఆగ్రహం

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకోన్ ఇటీవల ముంబై ఎయిర్‌పోర్టులో తన కుమార్తె దువాతో కనిపించారు. అయితే ఈ సందర్భంగా ఒక అభిమాని ప్రైవసీని ఉల్లంఘిస్తూ దువా ఫోటోలు తీశాడు. దీన్ని గమనించిన దీపిక, వెంటనే అతడిని మందలించి, ఫోటోలు-వీడియోలు డిలీట్ చేయాలని కోరారు. అయినప్పటికీ ఆ వ్యక్తి వినకుండా వాటిని నెట్టింట షేర్ చేయడంతో, దీపిక తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. దీపికా-రణవీర్ సింగ్ జంట 2018లో పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. వీరికి 2024 సెప్టెంబరు 8న కుమార్తె జన్మించింది. ఆమెకు "దువా" అనే పేరు పెట్టారు.పుట్టినప్పటి నుంచి దువా ముఖాన్ని బయటపెట్టకుండా, ప్రైవసీని కాపాడేందుకు ఈ దంపతులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మీడియా వారికి కూడా ఇదే విజ్ఞప్తి చేశారు. అయితే తాజాగా ఒక వ్యక్తి సీక్రెట్‌గా దువా ఫోటోలు తీసి ఆన్‌లైన్‌లో షేర్ చేయడంతో దీపిక చాలా ఆవేదన చెందింది. ఫ్యాన్స్ కూడా దీపికకు మద్దతుగా నిలుస్తున్నారు. "పేరెంట్స్ అనుమతి లేకుండా చిన్నారి ఫోటో షేర్ చేయడం తప్పు" అంటూ సోషల్ మీడియాలో వ్యతిరేకంగా కామెంట్స్ చేస్తున్నారు. ఇలాంటి సంఘటనలు బాలీవుడ్‌లో కొత్తేమి కావు. ఇటీవలే హీరోయిన్ ఆలియా భట్ కూడా తమ ఇంటి ఆవరణలోకి వచ్చిన ఫోటోగ్రాఫర్లపై అసహనం వ్యక్తం చేశారు. "ఇది మీ ఇల్లు కాదు దయచేసి వెళ్లండి" అంటూ గట్టిగా స్పందించింది. అందుకు సంబంధించిన వీడియో కూడా వైరల్ అయింది.సినిమాల విషయానికి వస్తే ప్రస్తుతం దీపికా పదుకోన్ పలు భారీ సినిమాల్లో నటిసున్నారు. ప్రత్యేకంగా, అల్లు అర్జున్-అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న పాన్ వరల్డ్ మూవీకి ఆమె ఎంపికైంది. ఈ చిత్రంలో ఆమె వారియర్ ప్రిన్సెస్ పాత్రలో కనిపించనున్నారు. ఇది ఆమె కెరీర్‌లో మరో ప్రధాన మైలురాయిగా మారనుందని టాక్. మరోవైపు ప్రభాస్ నటించనున్న కల్కి 2 చిత్రంలో కూడా దీపికా నటించనుంది.



# బండ్ల గణేష్ ఇంట్లో స్టార్ స్టడెడ్ గెట్ టూ గెదర్ 30 ఏళ్ల ఇండస్ట్రీ స్నేహ బంధం

టాలీవుడ్‌లో ఒకప్పుడు హిట్లు అందించిన నటుడు, నిర్మాత బండ్ల గణేష్ ఇప్పుడు సినిమాలకు కొంత దూరంగా ఉన్నప్పటికీ, అప్పుడప్పుడూ తన సినీ మిత్రులతో కలిసి సందడి చేస్తుంటారు. తాజాగా ఆయన ఇంట్లో జరిగిన ప్రత్యేక పార్టీకి టాలీవుడ్‌కు చెందిన పలు ప్రముఖులు హాజరై సందడి చేశారు. ఈ కార్యక్రమానికి ఆలీ, శ్రీకాంత్, బ్రహ్మాజీ, శివాజీ రాజా, కృష్ణవంశీ, కె. రాఘవేంద్రరావు, బీవీఎస్ రవి, రాజా రవీంద్ర, శివాజీ వంటి పేరొందిన సినీ ప్రముఖులు హాజరయ్యారు. ఈ వేడుకకు సంబంధించిన ఫొటోలను నటుడు బ్రహ్మాజీ తన సోషల్ మీడియా అకౌంట్‌లో షేర్ చేస్తూ, "30 ఇయర్స్ ఇండస్ట్రీ. పార్టీకి థ్యాంక్యూ బండ్ల గణేష్ బ్రో. యంగ్ అండ్ డైనమిక్ డైరెక్టర్స్‌తో సీనియర్ సిటిజన్స్ కాదు కాదు, సీనియర్ యాక్టర్స్ " అని ఫన్నీ క్యాప్షన్ ఇచ్చారు.ఇప్పుడు ఈ ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో విపరీతంగా వైరలవుతున్నాయి. నెటిజన్ల నుంచి భిన్నమైన కామెంట్లు, మీమ్స్ కూడా వచ్చేస్తున్నాయి.ఇటీవల కాలంలో పాత తరం హీరోలు, దర్శకులు తరచూ రీ యూనియన్ పేరుతో కలుస్తూ అభిమానులని తెగ అలరిస్తున్నారు. తాజాగా బండ్ల గణేష్ ఇంట్లో జరిగిన ఈ గెట్ టుగెదర్ కూడా అలాంటి వాతావరణాన్నే తలపించింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు అందరూ ఎన్నో ఏళ్లుగా ఇండస్ట్రీలో తదైన ముద్ర వేసినవారే.ఇదే తరహాలో ఇటీవల గోవాలో గ్లామరస్ రీ యూనియన్ పార్టీ జరిగింది. ఈ వేడుకలో మహేశ్వరి, సంఘవి, కావ్య రమేష్, సంగీత, సిమ్రన్, శ్వేత కొన్నూర్ మీనన్, ఊహ, శివ రంజని, డైరెక్టర్స్ కేఎస్ రవికుమార్, శంకర్, లింగుసామి, మోహన్ రాజా, ప్రభుదేవా, శ్రీకాంత్, జగపతి బాబు తదితరులు పాల్గొన్నారు.అందుకు సంబంధించిన ఫొటోలు కూడా నెట్టింట వైరల్ అయ్యాయి. మరోవైపు 90లలో అదరగొట్టిన హీరో, హీరోయిన్స్ కూడా అప్పుడప్పుడు ఇలా రీయూనియన్ పార్టీలు జరుపుకుంటూ సందడి చేస్తుంటారు. ఈ రీ యూనియన్‌లు టాలీవుడ్‌లో స్నేహబంధాలకు ప్రతీకలుగా మారుతున్నాయి.





# రజనీతో నాగ్ అశ్విన్ సినిమా





టాలీవుడ్‌లో మరో ఆసక్తికరమైన కాంబినేషన్‌కు తెర లేచింది. ఇప్పుడీ వార్త సోషల్ మీడియాలో దుమ్ము రేపుతుండగా సినీ లవర్స్ లో అంతకుమించి క్యూరియాసిటీని నింపుతోంది. వావరాల్లోకి వెళితే.. గత సంవత్సరం కల్కి సినిమాతో వరల్డ్ బాక్సాఫీస్‌ను షేక్ చేసిన మహానటి ఫేం నాగ్ అశ్విన్ ఇప్పుడు సూపర్ స్టార్ రజనీకాంత్ కాంబోలో త్వరలో ఓ సినిమా పట్టాలెక్కబోతున్నట్లు తమిళ, తెలుగు మీడియాల్లో టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే సరిపోదా శనివారం ఫేం దర్శకుడు వివేక్ ఆత్రేయ సైతం రజనీ కాంత్‌తో ఓ సినిమా చర్చ జరుగుతుందని చాలా రోజులుగా చర్చ నడుస్తున్న సమయంలో సడన్‌గా ఇప్పుడు ఈ వార్త మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. భారీ బడ్జెట్‌తో, అద్భుతమైన టెక్నికల్ వాల్యూస్‌తో రూపొందనున్న ఈ సినిమాను తన హోం బ్యానర్, తెలుగు చిత్ర పరిశ్రమలో అత్యంత ప్రతిష్టాత్మక బ్యానర్ అశ్వినీదత్ ఆధ్వర్యంలోని వైజయంతి మూవీస్ నిర్మించనున్నట్లు సమాచారం. ఇప్పటికే నాగ్ అశ్విన్ రజనీ కాంత్‌ను కలిసి స్టోరీ డిస్కస్ చేసినట్లు రజనీ సైతం గ్రీన్ సిగ్నల్ ఇచ్చి, డెవలప్ చేయమని చెప్పినట్లు వార్తలు వస్తున్నాయి. సోషల్ మీడియాలో ఇప్పటికే హ్యాష్‌ట్యాగ్‌లు ట్రెండ్ అవుతున్నాయి.అయితే.. ప్రస్తుతం నాగ్ అశ్విన్ కల్కి పార్ట్ 2 తీసేందుకు ఉపక్రమిస్తున్న సమయంలో ఇప్పుడీ వార్త సౌత్ ఇండియాను ఊపేస్తుంది. ఒకవేళ ఈ కాంబో పట్టాలెక్కితే కల్కి 2 వాయిదా పడుతుంది అనే ఊహాగానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇదిలాఉంటే.. వైజయంతి మూవీస్ అశ్వినీ దత్‌కు రజనీకాంత్‌తో మంచి స్నేహ సంబంధాలు ఉన్నాయి. రజనీకాంత్ చివరిగా తెలుగులో నటించిన సినిమా కథానాయకుడు ఈ బ్యానర్ నుంచే రావడం గమనార్హం. అంతేగాక చాలాకాలం తర్వాత కమల్ హాసన్ ఈ బ్యానర్ తోనే తెలుగులో కల్కి సినిమాలో నటించగా ఇప్పుడు రజనీ కాంత్ సైతం ఈ బ్యానర్ ద్వారానే తెలుగులో సినిమా చేయనుండడం విశేషం. అనుకున్న ప్రకారం

# బ్యాక్ చూపించి అల్లాడిస్తున్న తెలుగమ్మాయి



అచ్చ తెలుగందం అనన్య నాగళ్ళ గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. మల్లేశం సినిమాతో తెలుగుతెరకు పరిచయమైన ఈ భామ మొదటి సినిమాతోనే తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానాన్ని అందుకుంది. ఆ తరువాత వకీల్ సాబ్ సినిమాతో ఇండస్ట్రీలో గుర్తింపు తెచ్చుకుంది. వకీల్ సాబ్ ఇచ్చిన గుర్తింపుతో హీరోయిన్ గా ఎదగడానికి కష్టపడుతుంది. వచ్చిన ఏ అవకాశాన్నీ వదలకుండా ఒడిసిపట్టుకుంటుంది. హీరోయిన్, విలన్, సపోర్టింగ్ రోల్ అంటూ ఏది వస్తే దాన్ని చేజిక్కించుకుంటుంది.ఇక సినిమాల విషయం పక్కన పెడితే అనన్య అందాల ఆరబోతకు ఇండస్ట్రీలోనే కాదు సోషల్ మీడియాలో కూడా సపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. ముఖ్యంగా అనన్య నడుముకు అయితే కుర్రకారు ఫిదా అవుతున్నారు. అప్పట్లో ఇలియానా నడుముకు ఎంత ఫ్యన్ బేస్ ఉండేదో ఇప్పుడు అనన్య నడుముకు అంతమంది ఫ్యాన్స్ ఉన్నారు. ఎత్తు పల్లాలను ఎరగా వేసి.. మధ్యలో నడుము చూపిస్తూ అనన్య చేసే ఫోటోషూట్స్ నెక్స్ట్ లెవెల్ అని చెప్పొచ్చు.ఈ మధ్యకాలంలో బ్యాక్ ఎక్కువ ఉన్న హీరోయిన్స్ కు అభిమానులు గుడులు కట్టేస్తున్నారు. బాలీవుడ్ బ్యూటీ మృణాల్ ఠాకూర్ బ్యాక్ కు సపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. ఒక్కో హీరోయిన్ కు ఒక్కో స్పెషల్ అస్సెట్ ఉంటుంది. అలా మృణాల్ కు బ్యాక్ అని నెటిజన్స్ చెప్పుకొచ్చారు. అయితే అనన్య బ్యాక్ చూసాక.. ఎవర్రా మృణాల్ అని అనేస్తున్నారు. తాజాగా అనన్య లైట్ బ్లూ జీన్స్.. బ్లాక్ టాప్‌లో బ్యాక్ అందాలతో కవ్వించింది. కవ్వించే ఫోజులతో సోషల్ మీడియాను హీటెక్కించింది. ప్రస్తుతం ఈ ఫోటోలు నెట్టింట వైరల్ గా మారాయి. అయితే ఇంతగా చూపిస్తున్నా కూడా అమ్మడికి మంచి అవకాశాలు మాత్రం దక్కడం లేదు. ముందు ముందు అనన్య ఏమైనా మంచి అందిపుచ్చుకుంటుందేమో చూడాలి.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com